పండితాభిప్రాయములు.

సాహిత్యరత్న విశారదాంకితులు శ్రీయుతులు దివ్వెల పిచ్చయ్య గుప్తగారు రచించిన "వాసవీకన్యక" అను నాటకమును చదివి సంతసించితిని.

సినిమా పరికరము పోటీవలన నామరూపములు లేక నశించుచున్న నాటకరంగమునకీ నాటికి ఉత్తమ చారిత్ర్యాంశయుక్తములు, ఉదార పాత్రోపేతములు, ప్రేక్షక సానుభూతి పాత్రములునగు నాటకము లెంతేని యవసరము.

ప్రస్తుత నాటకము ఈనాటి స్టేజీల కెంతేనియు దగియున్నది. కరుణరస ప్రధానముగ నున్నను దీనియందన్ని రసములు లాయా యెడల స్థానమునంది ప్రేక్షకుల చిత్తముల నాకట్ట గల్గుచున్నవి.

కన్యకా పురాణములోని కథననుసరించి ఆధునిక సంస్కార భావ సమ్మేళనముతో నిర్మింపబడిన యీ నాటకమందొనరింపబడిన మార్పులు సహృదయ హృదయంగమములై యున్నవి.

హరిజన దేవాలయ ప్రవేశము మొదలుకొని, రాజకీయ బాధితుల సమస్య వరకుగల ఆధునిక సమస్యలన్నియు ఈ నాటకమున స్థానము నార్జించుకొన్నవి. కాళిదాస రచనలమీది విమర్శ కమనీయముగా ఉన్నది. వేదాంత చర్చలతో, సున్నితమైన, హాస్య పూరితమైన ఎత్తిపొడుపులతో వివిధ మనస్తత్వాలకు చెందిన పాత్రలతో ఈ నాటకమొక విశిష్టతను సంపాదించుకొన్నది.

ఇట్టి విశేష విషయములతో నాటకమును రచించిన కవిగారు ఇకను మున్ముందు రచనలలో లోకాతిశయమైన ప్రతిభా విశేషమును ప్రకటింతురుగాక యని యాశించుచున్నాను.

— విద్వాన్ వనమా వేంకటరమణగుప్త,
సత్తెనపల్లి.

వాసవీ కన్యక

(నాటకము)

★



రచయిత:

దివ్వెల పిచ్చయ్యగుప్త
"సాహిత్య రత్న"

1952

—o—

 వెల : 1—0—0

గుడివాడ :: కృష్ణాజిల్లా.

పీఠిక

"కావ్యేషు నాటకం రమ్యం" అన్న ఆర్యోక్తి నాటక తత్వాన్ని వ్యక్తం చేస్తుంది. కేవలం కావ్యానికంటె నాటకరచన పండిత పామర జనానుకూలమైనందున కవి ప్రతిపాదిత విషయం రూపొందటం జరుగుతుంది. ఇతివృత్తానికి సంబంధించిన నాయికయైన స్త్రీ వనిత అనే కుల తత్వ భావనతో గాక అనేక శతాబ్దములుగా నలుగుపడియున్న అపూర్వ ఆంధ్రనారీ మహత్తర త్యాగశక్తిని ఆంధ్రోపాసక శ్రేయులముందు రూపొందించటమే నా యాశయం. నాటక రచనలో కేవలచారిత్రక ఇతివృత్తమేగాక దానికి తోడుగ కల్పిత పాత్రలుకూడ కొన్ని ప్రస్తుత సాంఘిక దురాచారాలు ప్రస్ఫుటించటానికి కల్పిత దృశ్యాలు రచింపబడినవి. నారయ్య, వ్యాసశాస్త్రులు, మహాసేనగుప్త, బ్రహ్మానందగుప్త మున్నగునవి. సర్వజనులకు అందుబాటులో నుండుటకు గ్రాంథిక భాషా వ్యాకరణ సిద్ధాంతాలకు స్వస్తిచెప్పి శుద్ధగ్రామ్య భాషలో నా రచన సాగించితిని ఇది నాసాహసమై నా గ్రంథరచనలోగల నా మహదాశయం నెరవేరగలదనే సంతృప్తి నాకు లేకపోలేదు. విష్ణువర్ధన, వాసవి పాత్రలద్వారా భౌతిక ఆధ్యాత్మిక శక్తిద్వయానికి జరిగే నిరంతర సంఘర్షస్థితిని ప్రదర్శిస్తూ నాటకాన్ని విషాదాంతంగా మార్చి ఆదర్శవాదానికి స్వస్తిచెప్పి కేవల యథార్థవాద ప్రతిపాదనచేసి స్వాభావికతకు భంగంరాని విధంగా రచించితిని. పద్యాలు వ్యావహారిక శైలిలోగాక గ్రాంథిక విధానంలోనే నడిపాను. దీనికి ఒక కారణం పద్యములల్లుటలో నా శక్తిపరిమితమవటం. రెండు గ్రాంథిక భాషాభిమానం. సామాన్య చదువరులుకూడ గ్రంథస్థ విషయం మననం చేసికోగలగటం వ్యావహారిక భాషా ప్రయోగాశయమని మనవి.

నేను భాషావిదుణ్ణికాను. నాలో అనుభవజ్ఞత మృగ్యం, కేవలం నేను మననంచేసుకుని నమ్మిన సిద్ధాంతాలు జగద్వ్యాప్తి కావ

లని తోయంగాని తెదస్యాంకాము. గనుక విశిష్టులైన పండితులు, అనుభవజ్ఞులైన కవులు ఈ గ్రంథస్థమైన దోషాలను హంసక్షీరన్యాయంగా గ్రహించి దోషాలను దయతో తెలిపిన పునర్ముద్రణలో సవరించు కొందునని మనవి.

అయిదు సంవత్సరములుగా తమ నిరంతర శ్రద్ధతో హిందీ, సంస్కృత తెలుగు భాషలు నాకు చక్కగా బోధించి, అవ్యాజకరుణతో ఆధ్యాత్మిక తత్వ బోధచేత నన్ను సంతృప్తుని గా జేసిన ఉత్తమ గురువులు శ్రీ రాళ్ళబండి మర్గానాగేశ్వరరావు గారికి సాహిత్యవిశారద్ (తెలుగు పండిట్, మునిసిపల్ బోయస్ మిడిల్ స్కూలు, గుడివాడ) మనుఃపజాలను. వారికి నా హృదయపూర్వక వందన సహస్రాలర్పిస్తున్నాను. ఈ గ్రంథ రచనలో నాకు బహువిధాల తోడుపడి వాసవీ కన్యక ఇతివృత్తానికి సంబంధించిన సంస్కృతాంధ్రభాషలలోని కథల పుస్తకాలు నాటకాలు నాకుచేకూర్చిపెట్టి ఎఖడిక సహాకారంచేసి ఉచిత సలహాలిచ్చి నాపరిశ్రమకుచేయూతనిచ్చిన బ్రహ్మశ్రీ విద్వాన్ రాళ్ళభండి సుబ్బయ్యగారికి (తెలుగు పండితులు, మునిసిపల్ హైస్కూలు. గుడివాడ) నాహృదయ పూర్వక అభివందనాలర్పించుచున్నాను. శ్రమయనుకొనక ఓరిమితో నా గ్రంథసమగ్రపఠనంచేసి తమ అమూల్యాభిప్రాయముల నందజేసిన పండితులకు సంఘసేవకులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు. శక్త్యానుసారం ధనసహాయం చేసిన వైశ్య సోదరులందరకు నా హృదయ పూర్వక ధన్యవాదాలు. ముందుగా ప్రతిఫలం గ్రహింపకయే ఉదార హృదయులై గ్రంథ ముద్రణ అచిరకాలంలో చేసి నాకందజేసిన శ్రీ జై భారత్ ప్రెస్, గుడివాడవారికి నా హృదయపూర్వక ధన్యవాదా లర్పిస్తున్నాను.

దివ్వెల పిచ్చయ్యగుప్త.

"రచయిత"

పురుష పాత్రలు

కుసుమ గుప్త - విష్ణువర్ధన మహారాజుయొక్క సామంతరాజు.
(వాసవీ కన్యకకు తండ్రి)

విష్ణువర్ధనుడు - రాజమహేంద్ర పురపాలకుడు.

భాస్కరాచార్యుడు - కుసుమగుప్తుకు పురోహితుడు.

నారయ్యశెట్టి - ఒక సామంతరాజు.

మహేశగుప్త - గుడి ధర్మకర్త

పర్వతం శాస్త్రులు - మహేశగుప్తుని పురోహితుడు.

విరూపాక్షుడు - కుసుమగుప్తుని కుమారుడు.

విజయుడు
పుండరీకాక్షుడు } బాల నగరులు.

బ్రహ్మానందగుప్త - ఒక దరిద్ర వైశ్య గృహస్థు.

స్త్రీ పాత్రలు

వాసవి - కుసుమగుప్తుని కూతురు.

శీలవతి - బ్రహ్మానందగుప్తుని కూతురు.

(మాంత్రికుడు, విదూషకుడు, రాజ భటులు, రోగులు, గ్రామస్థులు మొదలగువారు.)

వాసవీ కన్యక



ఒకటవ రంగము.

—౦—

(స్థలం: కుసుమశ్రేష్ఠి గృహము)

(కుసుమశ్రేష్ఠి, భాస్కరాచార్యులు, ఆసీనులైయుంటారు)

కుసు :- ఆచార్యా! వాసవి బాగా చదువుకుంటూందా?

భాస్క :- చదువుకోవడమేమిటి? ఎదురు చదువు నేర్పుతోంది ప్రభూ.

కుసు :- అంటే మీ యభిప్రాయం... సరిగా చదవటం లేదనా?

భాస్క :- ప్రభూ! నా ఉద్దేశం... వాసవికి.. సరిగా నేర్పవలసింద టూ లేదేమో అని.

కుసు :- అంటే?

భాస్క :- సర్వజ్ఞురాలని భావం.

కుసు :- అలా అంటే?

భాస్క :- ఎలాగో ఇక్కడికే పిలువండి. నేనుంటే సిగ్గుపడుతుంది. పోయివస్తా. (పోతాడు)

కుసు :- అమ్మా, వాసవీ, వాసవీ.

వాసవి :- నాన్నా! ఇదే వచ్చా (ప్రవేశించి) నాన్నా ఎందుకు పిలిచారు?

కుసు :- నీవు పాఠాలు బాగా చదవవనీ, ఎంత చెప్పినా తెలిసికోవని గురువులు చెబుతారు. అది మంచిదనా. తల్లీ (తలనవరించును)

వాసవి :- చదువులో ఉండే మర్మం తెలిసిన తర్వాత చదువెందుకు నాన్నా! దక్షిణ పవనాలు సాగమారితే విసనకర్రలెందుకండి?

కుసు :- అదేమిటి అలా అంటావు. నేర్చుకోవలసిందెంతో ఉంటే నాన్న నేర్పలేకపోయిందంటావు? ఇదేమి వింత ప్రసంగమమ్మా! సంగీతోపాధ్యాయులు, సంస్కృతోపాధ్యాయులు, ఆంధ్రోపాధ్యాయులు. అంతా ఒకచోటే గోలకదా!! ఎదురు చెబుతోంది, ఎదురు చెప్తోంది అని. నీకేమిటి లోపం? రాజ్యాధికారం, సిరిసంపదలు, అష్టైశ్వర్యాలు కలిగిన పితృగృహం ఈ ఈడులో ఎన్ని విద్యలు నేర్వవచ్చు? నిజంగా సంస్కృత భాషలో ఎందరు మహాకవులున్నారు.! ఊఁ ఎంత రమ్యమైన సాహిత్యం. కాళిదాసువంటి మహాకవి ప్రపంచంలో మరే భాషలోనైనా తగులుతాడా? మనసుకైనా ఒక్కనాడైనా ఒక్క శ్లోకం శ్రావ్యంగా పాడి వినిపించవుగదా!

వాసవి:- కాళిదాసు రచనలు నేనన్నీ చదివాను నాన్నా! అతని శాకుంతల, మేఘసందేశం, రఘువంశం, ఇంకా ఎన్నో గురువుగారితో శ్రద్ధగా చదివించారు. కాని అవన్నీ నేర్పిందేమిటి? నిత్యమానవజీవితంలో ఉపయోగపడేది ఏదైనా ఉందా? అతడొక రసిక మహాకవి అంటే నేను ఒప్పుకుంటాను. అతని శృంగార రసం ఒకప్పుడు హద్దులుమీరి అశ్లీలంగా పరిణమిస్తూ ఉంటుంది. చూడండి నాన్నగారూ! కుమార సంభవంలో "యత్రాంశుకాక్షేప విలజ్జితానాం............ఛీ ఛీ పాడు భావాలు. ఓమహాకవి ఎలావ్రాస్తున్నాడో,

శ్లో॥ క్షుద్రాస్సంతి సహస్రశః స్వభరణ వ్యాపారపూర్ణోదరాః। స్వార్థోయస్యపరార్థఏవసపు మానేకస్సతామగ్రణీః। దుష్పూరోదరపూరణాయ పిబతిస్రోతః పతిం వాడబః। జీమూతస్తుని దాఘసంభృత జగత్సంతాప విచ్ఛిత్తయే॥

కుసు :- దీనిభావం?

వాస ;- ఈ ప్రపంచంలో ఇహభోగపరాయణ శ్రేయస్కులు ఎందరో ఉన్నారు. కాని పరశ్రేయోభిలాషులై, పర సౌఖ్యమే స్వసౌఖ్యంగా భావించే పురుషులే పురుషులు. సముద్రములో బడబాగ్ని లేదా? నదులకు సంబంధించిన జలసంపద నంతటిని పొట్ట నింపుకుంటుంది. మేఘునకు, బడబాగ్నికి ఎంత భేదం ఉంది అవస్థలో ఉభయులూ ఒకే సముద్రజలాన్ని పానం చేసినా ఆవస్థలో భేదం ఉండదా! ఒకడు మాయదారి పొట్టకోసం ప్రాకృతిక సంపదనంతటినీ సుత్తకొట్టుతూ, పరాపకారార్థం ప్రాణాలు వదలుతాడు ఇంకొకడు పరోపకారార్థం పవిత్ర వ్యాపారం చేసి పరశ్రేయస్సుకోసమే ప్రాణాలు బలిపెట్టుతాడు. "పరాపకారార్థమిదం శరీరం" అని "పరోపకారార్థ మిదం శరీరం" అని ఉభయ సిద్ధాంతాలూ రాద్ధాంతాలు చేసుకుంటూ ఉంటే ఆ తీవ్రసంఘర్ష భావస్థితిలోనుంచి పుట్టుకు వచ్చే ప్రాణులంతా చెరిఒక పక్షానికీ చేరిపోతూ ఉంటారు. ఇట్టి సంఘర్షస్థితికే "ప్రపంచం" అని పెద్దలు నామకరణం చేశారు. ఈ ప్రపంచ నాటకాన్ని అనుభవజ్ఞులైన పండితులు తిలకిస్తూ, వివిధ దృశ్యాలకి చింతిస్తూ, సంతసిస్తూ, బ్రహ్మానందం అవగతం చేసికుంటారు. మర్మం తెలిసిన మహానుభావులు దానిచే ప్రభావితులుగాక మోక్ష సామ్రాజ్యాధికారం పొందుతూ ఉంటారు. ఇట్టి ఉజ్వల భావతరంగాలు మీకు తెలిపే రశికాగ్రేసర చక్రవర్తియైన కాళిదాస మహాకవినుండి సాధింప బడలేదు నాన్నగారూ! భర్తృహరి, శుక, శౌనకాది మహాముసులు తీవ్రతర పరిశోధనలుచేసి తేల్చిన నిర్ణయమిది. నిజానికి మానవ జీవితాన్ని బాగుపరచేదే కవిత్వమంటాను.

కుసు ;- అయితే నీకోసం ప్రపంచమంతా రశికత్వాన్ని మాని అసభ్యతాదేవిని ఆరాధించాలన్నమాట. సరే దీనికేమిగాని సంగీత శాస్త్రమైనా బాగా చదువుతున్నావా?

వాసవి;- భాగవత గ్రంథంలాగా పరమపవిత్రంభరత శాస్త్రం. అది నా యభిప్రాయ విషయంకూడాను. దాన్నికూడా చక్కగా అభ్యసిస్తున్నాను.

కుసు ;- అలా అయితేచెప్పు! సంగీతమెన్ని విధాలు ?

వాసవి;- అది రెండువిధాలు, భరతం, హనుమంతం.

కుసు ;- అంటే

వాసవి;- అంటే భరతముని; సంగీతానికి "లయ ప్రాధాన్యం స్వీకరించాడు."హనుమంతుడు""భావ"ప్రాధాన్యాన్ని ఒప్పుకొన్నాడు, సంగీతం భావయుక్తంగా ఉంటే ఆనందం ఇస్తుందని హనుమంతుని మతమైతే "లయ" నుండే బ్రహ్మానందం ఉట్టిపడుతుందని భరతముని ఉద్దేశం.

కుసు ;- ఈ రెంటిలో నీకేది ఇష్టమమ్మా?

వాసవి;- భరతమే. భరతనాట్యం నేను బహు చక్కగా నేర్చాను.

కుసు ;- ఏదమ్మా చూస్తాను.

వాసవి;- (భరతనాట్యం చేస్తుంది)

కుసు ;- అమ్మా! నాకు నిజంగా బ్రహ్మానందం కలుగ చేశావమ్మా తల్లీ! లయబ్రహ్మను, భావవిష్ణుని నటమహేశుని ఏకంచేసి సంగీతం త్రిమూర్త్యాత్మకమనే సత్యాన్ని ప్రత్యక్షంచేసిన నీ సామర్థ్యం నా గర్వానికి హేతువైనది. శభాష్ వాసవీ! నేనూరకే అలా అన్నానుగాని విద్యాభ్యాసంలో నీ యభిరుచి ప్రశంసా పాత్రం కాదుతల్లీ! (దగ్గరకుతీసి తల దువ్వుతూ) నాకు పెద్దవయసు వచ్చింది. ఈడువచ్చిన పిల్లని ఇంకెంతకాలమిలా కన్యగా ఉంచటం ?

వాసవి;- నాన్నా! నా పెండ్లికి ఎందుకంత తొందర ? తగినవరుడు లభించకపోతే అదిలెయ్యి నాన్నా! ఎవనికైనా ఇచ్చిన దగ్గిర

నుంచి అతిలోక మర్యాదస్తులైతే నా కష్టాలు చూడలేకపోయారు, మీ దుఃఖాన్ని చూడలేక నేను ఎందుకింత బాధానుభవం? పెండ్లి కానికన్యలెందరు లేరు? పోని లేకపోతే నేనే మొదటి దాన్ని అవుతాను. దిగులు వదిలెయ్యండి. నాన్నగారూ!

సు ;- నా కూతురుని అగ్నిపాలు చేయటానికైనా సమ్మతిస్తాను గాని కఠినాత్ముని చేతుల్లోపెట్టి దాని జీవితాన్ని భ్రష్టం చేయటానికి సమ్మతింపను.

వాసవి;- నేనూ అదేచెప్పుతా నాన్నా!

కుసు ;- (చిరునవ్వుతో) సిగ్గుపడకుండా చెప్పు. నీవు బాగా చదువుకున్నదానవి. సిగ్గెందుకు? ఎలాంటి భర్తను నీవు కోరుకుంటావమ్మా!

వాసవి;- (లజ్జాభినయంతో) నాన్నగారు! మీరు కుమారసంభవం చదివే ఉంటారుగా!

కుసు ;- ఆ బహు చక్కని కావ్యం ఆ కావ్యంలో ముఖ్యంగా పంచమసర్గలో అతని లేఖిని అమృతవర్షం కురిపించింది.

వాసవి;- దానిలో...... పార్వతి శివుని భర్తగావరించి పంచాగ్నుల మధ్యకూర్చుండి ఘోర తపస్సుచేసిన ఘట్టంకూడా ఉంది కాదూ?

కుసు ;- అవునవును. కుమారసంభవంలో పార్వతీసామర్థ్యం ఎంతో చక్కగా చిత్రించాడు కాళిదాసు.

వాసవి;- పంచమసర్గలో (జ్ఞాపకం చేసికుంటుంది) ఊఁ అదండి ...... పార్వతివద్దకు బ్రహ్మచారివస్తాడు అదే ప్రారంభ శ్లోకం ఆతని రాక సందర్భంలో ఊఁ

కుసు ;- ఆఁ జ్ఞప్తికి వచ్చిందిలే "అథాజినాషాఢధరః ప్రగల్భవాక్"

వాసవి:- [illegible] [illegible] ప్రాచీనమైన శ్లోకం అది. ఏది [illegible] నాన్నగారు!

కుసు:- ([illegible])

[illegible] ప్రజ్వలన్నివ
బ్రహ్మచర్యేణ [illegible] కశ్చిత్ జటిల
[illegible] బ్రహ్మచర్యం ప్రథమాశ్రమో యథా॥

వాసవి:- అహా నాన్నగారు! ఆ బ్రహ్మచారి ఎంత బాగున్నాడు! "[illegible] బ్రహ్మచర్యం ప్రథమాశ్రమోయథా" అనేమాటకు [illegible], ప్రకల్ప [illegible] శోభిల్లువాడు. శుద్ధ పరబ్రహ్మ తేజం ప్రజ్వరిల్లుతున్నట్లు ఉన్నవాడు బ్రహ్మచర్యాశ్రమం దేహం ధరించినట్లు [illegible] జటిలుడు, వాక్యశిని సమీపించాడు,

కుసు:- అయితే నీ మాటయం అట్టి బ్రహ్మచారిని నీవు ప్రేమిస్తా వన్నమాట, ఇదెక్కడైనా జరిగేపనేనా? వాసవీ! అట్టి బ్రహ్మచారులు పృథ్వీమీద ఉంటారా?

వాసవి:- ఉండకపోతే మీ నీలునుబట్టి చెయ్యండి.

(నారయ్యశెట్టి ప్రవేశం)

నారయ్య:- ఏమంటోంది భావగారు! అంతా క్షేమమేనా!

కుసుమ:- ఏమోయి! దా కూర్చో! అమ్మాయి మామయ్యకి నీళ్లు తీసుకురా!

వాసవి:- మామయ్య వంటినిండా నీళ్ళేగా, ఇంకా నీళ్లెందుకు? పాపం చూడు. నీళ్ల మత్తలాగా దేహం ఎలా తొణికిసలాడు తోందో అహహహా. (నవ్వు)

నారయ్య:- (కుప్పిళ్లుబిగించి) అఁ బ్బలం, బ్బలం. మనమేనంతా దేహమేగా? అహహహహా (నవ్వు)

వాసవి;- మామయ్యా! మహాబలిశావు గజేంద్రుడిలాగ. మేనుకు తగిన నామం నామానికితగిన పేరు. పేరుకుతగిన పేరులూ అంటే ఏమిటో చెప్పుకో మామయ్యా?

నారయ్య;- (మెడ వాసవి వైపునకు త్రిప్పి) ఓస్ ఈ మాత్రం తెలుసుకోలేకపోతే నిన్నేం పెంచ్తాడతానే పిల్లదానా! గజేంద్రుడంటే ఏనుగంతబలం మీ మామయ్యకి ఉందన్నమాట. పిల్లంటే నావళ్లంతా నీటిబుగ్గన్నమాట అంటే మొదటిమాటను రెండవ మాటతో కొట్టేశావన్నమాట. మేనుకుతగిన నామం అంటే నా దేహానికి తగినట్టుగానే పంగనామాలు పెట్టేశానన్నమాట. నామానికితగిన పేరంటే నా పంగనామం లాగానే నా పేరులోఉండే నారకూడా తగినట్లే తెల్లగా స్వచ్ఛంగా ఉందన్నమాట. పేరులు అంటే మన మెడనిండా కనబడుతూనే ఉన్నాయిగా పేరులు అంటే దండలు. బలె వరసలాడుతున్నావే మామయ్యని? సరేగాని నేనొక కథ వేస్తాను చెప్పుకుంటావు?

వాసవి;- వెయ్యి చూద్దాం.

నారయ్య;- "అంతర్వేది దేవాలయాలు మేము కట్టించలేదు ఆకిరిపిల్లి దేవాలయాలు మీరు కట్టించారో లేదో మాకు తెలియదు మీరువిపడగొట్టితే మేమివి పడగొడతాం" చెప్పుకోమరి చూద్దాం.

వాసవి;- (ఆలోచించినట్లభినయిస్తూ) ఏమిటేమిటి? మళ్లీ చెప్పు?

నారయ్య;- జాగర్తగా విను మళ్లీ చెప్పుతా (మళ్లీ చెప్పుతాడు)

వాసవి;- ఏముంది! బాగా తెలుస్తూనే ఉందిగా? ఎవరేది నిర్మించినా పడగొట్టేవంతు మీదన్నమాట. నిర్మాణం ఎవడుచేస్తే మీకెందుకు? పడగొట్టే విషయంలోమాత్రం మీకు భాగం ఉం

దన్నమాట. నారొకటి వదనొక్కితే వీరొకటి వదనొండతారు సరదాగా మామయ్యా! నీవు చిన్నప్పుడు సంస్కృతం ఏమైనా చదువుకున్నావా?

నారయ్య:- ఏ బతే కేష్టా పెద్ద పెద్ద మాఘాలు, పాల్గుణాలు అన్నీ చాలా గ్రంథాలవేస్తే మనకి తెలుసు.

కుసు ;- ఏది బావగారు! ఏ శ్లోకం అనండి మీ వాగ్ధార మహా గొప్పగా ఉంది.

నారయ్య:- (గొంతు సవరించుకుని) ఊఁ (మూలిగి)

"కస్తూరి కత్తెర మంగలాడిదిగదా! బుర్ర గొరిగేముందేగదా!
గొరిగే భారమంతా నాడిదిగదా కుర్వంతు మాంమంగళం"

(వాసవి సుమిత్రలు వస్తారు)

కుసు ;- ఇది ఏ గ్రంథంలోదండీ భావగారూ?

నారయ్య:- ఇది మాఘంలో నారదుడు ఆకాశంలోనుంచి దిగివస్తూ పాడతాడులెండి.

వాసవి ;- ఆ హా హా హా, ఏమి శ్లోకాలు, ఏమి భావతరంగాలు, ఏదీ! మామయ్య మరో శ్లోకం వదలు.

నార ;- ఆఁ వదలటమేమిటి? దంచేస్తా తెలుసా! ఇలాటి శ్లోకాలు మా గురువుగారు బట్టీ వేయించారు. ఏ సభలోనైనా పాడుకో వచ్చుని (గొంతు సవరించి సకిలించి)

"సూటి దారం జంగమాడిదిగదా! గుడ్డతే ముందేగదా!
కుట్టే భారమంత వాడిదిగదా! కుర్వంతుమాం మంగళమ్॥"

కుసుమ ;- ఆ హా హా హా (పక పక నవ్వి) మహా బాగుంది బావగారు! నీ విద్యకు తోడు దేహంకూడా బాగా రాణించింది. హిమాలయంలాంటి దేహం సామాన్యుడికి అభిస్తుందా?

వాసవి;- నాన్నా! మామయ్యకు నీవిచ్చినపోలిక ఎంతో సరిపోయింది. "ఉపమాకాళిదాసస్య" అన్నట్టు కుదిరినది. (నవ్వుతూ) మామయ్యా! నీ మేను హిమాలయమనుకో, హిమాలయమంతా మంచుతో నిండిఉంటుంది. (నవ్వుతూ) నీ వంటినిండా నీళ్ళగా పరిపోయింది. (తండ్రితో) హిమాలయం ప్రాక్ పశ్చిమ సముద్రాలు తాకిందన్నాడు కాళిదాసు, మామయ్య మేనుకూడ నీనుండి నాదాక తాకింది. పోతే హిమాలయం దూరానికి తెల్లగా కనపడుతుంది. మా మ య్య పంగనామాలుకూడ తెల్లగా కొట్టవచ్చినట్టు కనబడుతాయి. (నవ్వు) అ హ హ అంతేగా మామయ్యా!

నారయ్య;- బావా! వాసవిని నాకిచ్చిద్దూ? ఈ సంగతి నీతో ప్రత్యేకం చెప్పదామనుకునే వచ్చాను. నాకూ నీకుమల్లే కులగౌరవాలు లేకపోలేదు. నాకేం సిరితక్కువా? కులంతక్కువా? రూపం తక్కువా? వయస్సులేదంటావా? నిన్నరాత్రి కల్లో నా మూడో పెండ్లాం...., కనబడింది. (దుఃఖంలో) ఎందుకిలా బాధపడతావు పెళ్లి చేసికో నీకష్టాలు చూడలేనంటూ, తెల్లవార్లూ నా ప్రక్క వదలకుండా తను ఏడుస్తూ నన్ను ఏడిపించింది.

కుసు;- అవును చెడగా పెడగాగాని కాపరాలుకావు మరి. ఏమి చేస్తావులే. నీవైనా వాసవికి తగినట్లే ఉన్నావు. దానికి శివుడులాటివాడిని పెండ్లాడాలని ఉంది. శివుడైతేనేం అయన్ని మోసే హిమాలయమైతేనేం సరే దాని ఇష్టప్రకారం చేద్దాములే.

వాసవి;- (నారయ్యవెనుక నిలబడి తలసవరిస్తూ) అలా అంటావేం నాన్నా! మామయ్యకూడా శివుడిలాంటివాడే. ఆ రాతిబండతో పోలుస్తావేం? మామయ్య నెత్తినిండా నీళ్లున్నాయిగా? (నారయ్య తల కొబ్బరికాయలాగ ఊపి నోటితో చప్పుడు చేస్తుంది - ఇంతలో నారయ్య జేబులో దువ్వెనచూచి అది

తీస్తుంది.) ఏమిటి మామయ్యో! దువ్వెన తెచ్చావే!! దువ్వెన కోడలికి బహుమానమేమిటి? చక్కటి కొమ్ముదువ్వెన మహా భాగుంది మామయ్యా! గొడ్డుకొమ్ము దువ్వెనలు మహాచౌక గట్టిగావడి ఉంటాయి. ఇదిగో ఇది నాకియ్యవు?

నారయ్య:- ఆఁ ఆఁ జలేదానివి! దానితోనేఉంది మన బతుకంతా—

కుసు:- దేవతార్చన మూటలాగ ఈ దువ్వెన ఎందుకు భావగారు?

నారయ్య:- ఆఁ అలా అనకు భావగారు! దేవతార్చన మూటలో ఉండే దేవుడు ఎప్పుడో మోక్షమిస్తే ఈదేవుడు సద్యోఫలం, సద్యోఫలం భావగారు!

వాసవి:- మామయ్యా! దీనితో ఏంచేస్తావేమిటి?

నారయ్య:- వీణావాద్యం, వీణావాద్యం.

కుసు:- ఏమిటీ, ఈ దువ్వెన వీణలాగా మోగుతుందా ఏమిటి?

నారయ్య:- మోగుతుందా ఏమిటి మోతెత్తిపోతుంది మోత. ఇటు తేవేపిల్లా భావగారికి చూపిద్దాం (తీసి బరకటం సాగిస్తాడు) చూశావా పిల్లా! (సగం కళ్ళుమూసి)ఇది ఎలా వీణలాగా మోగుతోందో. ఇది మొండితామర దేహానికి బండభైరవ చటకాలే. (మళ్ళీ బరుకుతూ) అబ్బా! (కళ్ళుమూసి) మేహాన్ని మించినరుచి,. ఇటువంటి దేహాలన్నీ ఓ వేడినీళ్ల కొలనులో పారేసి ఓ నూభై చేతులు బ్రహ్మదేవుడిస్తే.

వానిదె పుణ్యజీవనము, వానిదె భాగ్యము,
వానిదె మోక్షరాజ్య లక్ష్మీవిభవంబు ఎవ్వాని
గృహాంతరంబునను మానసితీయని మొండితామరల్
తీటగ్రాలి అద్దురదతీర్చుటకై లభియించు దువ్వెనల్।

స్వాంతమవిశ్వాంతే మనకెవ్వరూ గణంరాజు

దీన్ని ఆదిలో ఇంద్రుడు కనిపెట్టి నారదుని ద్వారా భూలోకానికి ఈ మహాశాస్త్రం పంపాట్ట వాడికి వాడికి పాకి పాకి ఇప్పుడీ చికిత్సావిధానం మనగ్రామం చేరుకుందిలే. మనం కూడా ప్రస్తుతం ఈ చికిత్సకి తగులుకున్నాం. (మళ్లీ బరుకును)

కుసు ;- అదేమిటి? అలా బరుకుతుంటే దేహంలోంచి పొగ బయలు దేరుతోంది?

వాసవి;- అదే ఘనసారం నాన్నా!

నారయ్య;- సరే సరసాలకేంగాని మనమిద్దరం పెళ్లి చేసుకుని ఆడుకుందాం?

వాసవి;- ఏమాడతావురా వెర్రిమామయ్యా?

నారయ్య;- చెమ్మచెక్క (వాసవిచేతులు పట్టుకొని) చారెడేసిమొగ్గ మల్లిపాల్లింగు తాతగారిదొడ్డో (వాసవి నవ్వుతుంది) ఏమేం నంటే కాలుతీసి కడగాపెట్టవే పిల్లా. (ముద్దుపెట్టబోతాడు)

(వాసవి చేతులు విడిచి పెద్దఅద్దం చూపుతుంది. అందులో నారయ్య ప్రతిబింబం కనబడుతూ ఉంటుంది. వాసవి వెనకకు, నారయ్య ముందుకూ నడుస్తారు. అద్దంలో దూరంగాఉన్న వాసవి చిత్రం కనబడుతుంది నారయ్యకు)

నారయ్య;- వాసవీ! నీకంటే నీ బొమ్మ ఎంత బాగుంది? (చూపి) అదిగో పోదాంపద నీ బొమ్మను చూతాం (ఇద్దరూ పోతూ ఉంటారు. కొంతదూరం వెళ్లినతరువాత వాసవి అద్దంవదలి పారిపోయి తండ్రిని సమీపిస్తుంది)

కుసు ;- అమ్మా! నువ్వు లోనికిపద. నీచుడు ప్రపంచజ్ఞానమే మరచాడు. ఇదేమి అశుభమోగదా! ఏమిరానున్నదో వీడిని శాశ్వతంగా మన ఇంటికి రాకుండా గెంటేస్తాను.

(వాసవి పోతుంది)

నారయ్య:- (తెరలో) ఏమండోయి భావగారు! మీతో కొంచెం మాట్లాడాలి ఇలా వస్తారా కాస్త.

కుసు:- ఆఁ వస్తా. నీవు కదలకు. అక్కడేఉండు. (కుసుమగుప్తుడు కూడా పోతాడు)

(తెరవాలుతుంది)

(ప్రథమరంగం సమాప్తం)

వాసవీ కన్యక

రెండవ రంగం

[భాస్కరాచార్యుని చేతిలో భాగవతం ఉంది. అతని ప్రక్క కూర్చొంది ఉన్న వాసవి భాస్కరాచార్యునినుండి గ్రంథం గ్రహించి పఠించటానికి తెరుస్తుంది. ఇతర వైశ్యులు, మరి యనేక వర్ణాలవారు సభ నలంకరించారు.]

భాస్క:- నిన్నటి కాలక్షేపంలో మనం గజేంద్రుని దీనస్థితి విపులంగా చెప్పుకున్నాం. అటుపై చదువమ్మా వాసవీ?

వాసవి:-

శా॥ లావొక్కింతయు లేదు ధైర్యము విలోలంబయ్యె ప్రాణంబులున్
ఠావుల్ దప్పెను మూర్ఛవచ్చె దనువున్ డస్సెన్ శ్రమంబయ్యెడిన్
నీవే తప్ప నితఃపరం బెరుగ మన్నింపం దగున్ దీనునిన్
రావే ఈశ్వర కావవే వరద సంరక్షించు భద్రాత్మకా.

భాస్క:- గజేంద్రుని బలం క్షీణించింది. ధైర్యం చలించింది. ప్రాణాలు ప్రయాణం చేస్తున్నాయి. శరీరం కృశించింది. ఓ భద్రాత్మకా ప్రభూ! యిట్టి యాపత్సమయములో నీవుతప్ప నన్ను రక్షించే వారెవరు?

అంటే మానవునికి మనుష్య సహాయం లభించే స్థితి వరకు ఈశ్వరుడు జోక్యం పెట్టుకోదన్నమాట. ఆ స్థితిఅంతా ఉడిగి అప్పటికిని తన్నవడాశ్రయించి యుంటాడో అట్టివానిని ఈశ్వరుడు తప్పక రక్షిస్తాడని యీపద్యంలో ఉన్న ధ్వని చెప్పుతోంది. అందితే జుట్టు అందకపోతే కాళ్లు అన్నట్లు అటు పైనంత మానవ సహాయం గ్రహిస్తూ మానవునే శపింపుతూ ఈశ్వరునే మోసం చేయటం తన్ను తాను మోసం చేసుకోవ

డనే కామా! నిరహంకారుడై ఈశ్వరార్పణ బుద్ధితో జీవ కారుణ్య బుద్ధితో చరాచర సృష్టిని సేవించుకుంటే అట్టి సేవ తిన్నగా ఈశ్వరునికే ముట్టుతుందన్నమాట. పేరుప్రతిష్ఠలకు పెనుగులాడుతూ, డబ్బులు సంపాదించినవాళ్ళ స్నేహం సంపాదించి పదవులకై ప్రాకులాడుతూ, లక్షలు గడించినవారు పైలక్షకు ప్రాకులాడుతూ, గుళ్లు, గోపురాలు కట్టించి పది మందిలో ప్రజ్ఞలు కొట్టుకుంటూ దరిద్ర ప్రజానీకాన్ని పీక్కు-తినటానికి పదవుల్లోకి చేరే రామబంధువులంతా రామరాజ్యానికి పునాదులు వేస్తారా? నిస్వార్థ బుద్ధితో మానవుని సేవిస్తే గజేంద్రునివలె అతను తప్పక రక్షిస్తాడని భావార్థం.

వాసవి:- ఆచార్యా! మానవుడు స్వసంఘ సేవ చేయడం ఎంతవరకు సమర్థనీయం?

భాస్క:- స్వసంఘ సేవకూడ పరోక్షంలో మానవసేవయే కాదా పరశ్రేయోభిలాషులై సహిష్ణుభావంతో స్వసంఘ సేవ చేస్తే అది విశ్వప్రేమకు పునాదులు వేస్తుంది. దేశంలోవుండే సంఘాలన్నీ సుభిక్షంగా ఉంటే దేశం పరమౌన్నత్యం అందుకుంటుంది. పరమత ద్వేషం కొరతగినదికాదు.

(శాలిని సఖులతో కుంటిమాల పరిహాసము)
[గుడిధర్మకర్త మహేశగుప్తశెట్టి]

మహే:- ఏమిటి ఈ నత్తియాకరిరావటం! ఇది శివాలయమా! కసాయివాడి కొంపా! పెద్ద, చిన్న, మంచి, చెడు ఏం బొత్తిగా అక్కర్లా? తిన్నగా గుళ్లోకి రావటం. ఊఁ అందులో మాదిగాడికూడా కామోసు.

(పర్వతం శాస్త్రులు వస్తాడు).

పర్వ:- ఏమిటోయి మహేశగుప్తా! ఏడువడు? నిజంగా మాదిగాడే! హరహర మహాదేవ శంభో శంకర పాహిమాం పాహిమాం!

ము.హే;- అయ్యా! సర్వతం శాస్త్రిలువారూ! తమకు కొంచెం సావధానంగా చిత్తగిస్తే ఈ వెధవని మూడు గెంటల్లో గుడిబైటికి నెట్టేస్తాను. ఇదిగో గురువా! (ధార్మికాచార్యులతో) వీడు కొంచెం పురాణం నిలిపివెయ్యాలి. మాదిగాడు మన గుళ్ళోకి దూరేశాడు. కొంప మునిగింది. ఇంకే మూలపడిపోయి ఊం చూస్తారే లేవండి!

శర్వా;- (బిగ్గరగా) హరహరా! మహాదేవ! శంభో శంకర!

మాల;- అయ్యా! మానవుడై పుట్టిన వాడికి దేవుడి దర్శనం చేసికోటానికికూడా ఒకరి యాజ్ఞ కావాలా?

గీ॥ మాలవానిగా భగవంతు డేలజేసె ?
నన్ను, దేవుని దర్శింప నాకు లేదె
హక్కు ? జీవరాసులకెల్ల నొక్క విధమె
గాదె ? పరమేశ్వరుం డెన్నగా నిజమ్ము ।

ము.హే;- నువ్వు ముందు గుడిబైటకు పోయి మాట్లాడరా ముండ వెధవ. అరే! వీణ్ణి తాకటం ఎలాగ? గెంటకపోతే వీడు చస్తే పోతాడా? అయ్యా! శాస్త్రిలువారూ! ఈ పాపం అంతా గుడి ధర్మకర్తకే అంటుకుంటుందిగా?

శర్వా;- ఆ. నిస్సందేహంగా గుడిధర్మకర్తకే, అంటే నీకే. దీనికి బ్రహ్మాండమంత ప్రాయశ్చిత్త ముంది. నీ సొంత ద్రవ్యంతో అదంతా పూర్తి చేసికోవాలి; తప్పుతుందామరి?

ము.హే;- అయ్యో! ముగ్గురు పెళ్ళాలు చచ్చిపోయారని దేవుడి గుడి కట్టించి నాలుగో పెళ్ళి చేసికొన్న అరవైయో పడిలో ఏడి శ్రాద్ధం పెట్ట (ఏడుస్తూ) దేవుణ్ణి శాస్త్రమైల పడేసి నా కొంప తీశాడు మాల ముండాకొడుకు. దేవుడా! ఈ పెళ్ళాం కూడా దక్కదు కామోసు. చిల్లర యాపారం చేసుకు సంపాదించు

కున్న కబ్బా పోయింది; లేనిపట్టింది. (పండ్లు నూరుతూ) ఈ కసాయి ముండాకొడుకు లంతా గుళ్ళల్లోకి దూరి వచ్చిన గొడ్లని కుర్రాళ్ళనే కోస్తారు కామోసు. నా ఉసురు వీళ్ళకి తగల.

శాస్త్రి:- సరే సంపాదించావు. కష్టించి చావు. లక్షలు గడించావు. ఏమి సార్థకం; దేశానికే వినాశకాలం వచ్చింది. మాలమాది గాళ్ళంతా గుళ్ళోకి దూరటమే? ప్రాణాలైనా ఇస్తాముగాని బ్రాహ్మణ్యానికి దెబ్బ రానిస్తామా?

మహే:- మీ యనుగ్రహం ఉంటేనేగా మేము నాలుగు రాళ్లు పోగుచేస్తున్నాం. అసలు కోమటి-బాపన్లన్నారు. బాపన్లు మాత్రం మాకు అన్యాయం చేసిందేముంది? ఆళ్ళ సంపాదన ఆళ్ళది; మా సంపాదన మాది. ఒకళ్ల నొకళ్లు అడ్డం కొట్టుకుంటున్నారా?

శాస్త్రి:- సరే గుప్తా! ముందీ చండాలుణ్ణి గుడిబైటికి గెంటి; దరిమిలా ప్రాయశ్చిత్తం సంగతి మనం చూసుకుందాం. ఈ పాపం నీకు చెందకుండా అంతా ఆ మాలాడికే చెందేటట్లు నేనో మంత్రం చెబుతాను. అది రోజూ జపిస్తువుగాని. పైగా బ్రహ్మాండమైన ప్రాయశ్చిత్తం చేసికుంటావు. ఇంకేం భయం. పోయి. గెంటెయి మాదిగాడిని. ముందు గెంటెయ్యి.

మహే:- నీవు మంచిగా పోతావా పోవురా! అది కాదు; అలా ఉండు. (లోపలకుపోయి కర్ర తెచ్చి మెడ పెట్టుతూ) పోరా. పోరా ముండమోపికి (కొట్టుతూ) గుళ్ళు కావాలట గుళ్ళు. ఉడత కేలరా ఊళ్ళో వార్తలని. పోరా వెధవ దూరంగా పోరా. గుడి బైటికి పోరా.

మాల:- (నిలువబడి) ఎటు పోవాలండీ ధర్మకర్తగారూ?

శాస్త్రి:- హరహర మహాదేవ శంభో! శంకర (గుడిలో గంటలు శంఖాలు మోగుతాయి)

మహే;- (బిగ్గరగా) నువ్వుపోరా.

మాల;- నువ్వు అంటే.

మహే;- (వెక్కిరిస్తూ) నువ్వు అంటే (పండ్లు నూరుతూ) ఆ తోలు మొగం అన్నమాట.

మాల;- తోలుమొగం నానుంచి వేరుగా ఎలాపోతుంది? నేను తోలు మొగంలోనుంచి లేచిపోతే అప్పుడది వేరుగాపోతుంది. నేనందులో ఉండగా అది ఎలా వేరుగాపోతుంది?

మహే;- గొడ్డలిపెట్టి వేళ్లువేస్తే అదేపోతుంది.

మాల;- వేళ్లు దేన్ని వేస్తారు?

వర్మ;- నీమొగాన్ని, మరి దేన్ని.

మాల;- మొగాన్ని వేస్తే నాకేమి బాధ! నన్ను మీరేమి చేయ గలరు?

మహే;- సరే. ఇది మెట్టవేదాంతలోకి దిగింది. ఏమి గురువా? ఇక వీడిని బైటికి నెట్టివేస్తున్నా ఆజ్ఞ ఇప్పించండి.

భాస్క;- నాకాజ్ఞ ఏముంటుంది? రేపటినుండి కుసుమగుప్తగారి స్వగృహములోనే పురాణకాలక్షేపం జరుగుతుంది. మానవులంతా జాతి మత విచక్షణ లేకుండా జ్ఞానామృతం గ్రోలవచ్చు

వాసవి;- మహేశగుప్తగారూ! సర్వం తెలిసినవారికి ఏమిటి చెప్పటం? మిమ్మకోస్తే పాలూ, అతన్నికోస్తే రక్తమూనా?

మ॥ గలిదంద్రుల్ పరదైవతంబులనుచున్ తాత్పర్యమంచెంచి, ని
ర్మలభక్తిన్ బరిచర్యలంబెసగు ధర్మవ్యాధునిన్ మాని నీ
తిలకంబైన యురుంధతీసతిని గుర్తింపంగలేవయ్యా, మా
లలుగారే? పరమాత్మదృష్టినిసముల్ గాదే ప్రజల్ సర్వులున్॥

ఎందుకింత అహంకారం ధర్మకర్తగారూ! దేవదర్శనం చేయటానికి? దేవుడిచ్చిన ఆజ్ఞ ఉండగా ఒకరియాజ్ఞ కావాలా?

మహే;- శ్రీరంగనీతులెన్నైనా చెప్పొచ్చు. ఈ జాతికివాళ్ళ చనువిస్తే రేపు దేవుడిసన్నిధిలోనే చచ్చినగొడ్లని కోసి నైవేద్యం చేస్తామంటారు, నీకేం తెలుసునమ్మా చిన్నదానివి ?

వాసవి;- అలాటి అపచారాలు జరుగకుండా మనం శాసనం చేయించుదాం.

మహే;- ఆఁ రాజుకుంటుంది గొడవంతా ?

వాసవి;- మీ మాటలు నాకు బోధపడటంలేదు. అయినా ఈ నీచ ప్రాపంచిక విషయాలలో నేను జోక్యం పెట్టుకోను. నా నగరేశ్వరుడే నా సర్వస్వం. మానవులకు ధర్మోపదేశంచేసి వారు పాతపాటలే పాడుతూ ఇహపరాలు రెండూ చెడగొట్టుకొని ఆత్మ నాశనం చేసికోవటంకంటే వారిని స్మశాన పుష్పంలాగా వర్జించి దైవదృష్టిలో కాలం గడపటం ఇహపరసాధకం. ఎన్ని చెప్పినా మానవుడు జీవత్వానికి చేరుకుంటాడా ?

మహే;- అలాగైతే మీరంతా మెట్టవేదాంతంలోకి దిగారన్నమాటే. సరే. (మాలదుహారి చొక్కా-చేతులు పైకెత్తిస్తూ) ఏరా నువ్వు పోతావా పోవా.

మాల:- అయ్యా! ఎందుకు మీకింత పరితాపం. ఇంతవరకూ మీరు దేహాన్ని అంటివున్న జీవుణ్ణి పొమ్మన్నారో లేక కేవలం జడ స్వరూపమైన శరీరాన్ని పొమ్మన్నారో తెలియక నిలబడ్డాను. ఇక నాకు తెలిసింది, ఆత్మజ్ఞానశూన్యులైనవారికి దేహమే ప్రధానంగదా ; అయ్యా ! నాదేవుడు నావెంటనే వస్తాడు.

(హరహరమహాదేవ అంటూ వెళ్ళిపోతాడు)

శాస్త్రి:- వాసవి! నేటికి మనం కాలక్షేపం చాలించేతాం. తిరిగి రేపు సాయంకాలం ప్రారంభించెతాము.

వాసవి:- అలాగే కానివ్వండి. (పర్వతంశాస్త్రిలు, గుప్తాగారు అంతా వెళ్ళిపోతారు)

పర్వ:- గుప్తా! ఎంత అపచారం జరిగిందోయి. "వినాశకాలే విపరీత బుద్ధయః" అన్నట్లు మానవునికి వినాశహేతువులు పుట్టినాయి. గనుకనే ఇలాంటి పశుచర్యలు భారతవర్షంలో విపరీతంగా చెల రేగినాయి. నిజంగా నీవంటి ధర్మకర్తలు లేకపోతే ధర్మం ముండమోపి కిందపడిపోయేది. మహా వారు గాంధీ మహాత్ములు ఎంత దుకు వేసినట్లైనా అనూహ్యంగా కలిగించవలసిన దుర్గతి పట్టక తప్పేదికాదు సుమా. ఈ సంఘాన్ని బాగుచేస్తామంటూ కొందరు మహాయోధులు బయలుదేరారు. వీరంతా సంఘాన్ని ఉద్ధరిస్తారట. ఏమిటి వీరి ఉద్దేశ్యం? మానవసేవే మాధవసేవ మాధవసేవే, మానవసేవ అంటూ డప్పులు కొట్టుకుంటూ గొంతులు చించుకోవటమే గాని బజార్లలో, వీధుల్లో ప్రాకులాడి పడిఉండే కుంటి, గ్రుడ్డివాళ్ళను గూర్చి ఎవరైనా పట్టించు పెట్టుకుంటున్నారా? అసలు ఊరికే వీరికి ... వారు, వారి కులాన్ని వీరు ఆడవాళ్ళలాగ దుమ్మెత్తిపోసుకోవటం తప్ప వీళ్ళకేముంది? ఏనాపాటా? అడుపులేని ఉద్యోగాలు అపవులు దాటాయియని "సర్వే జనాః కాంచనమాశ్రయంతే" అంటూ పెద్దలు ఊరికే అన్నారా? వితంతువులకు పెళ్ళిళ్లు చేస్తాం. కర్ణుల్ని పుట్టిస్తాం, భీముల్ని పుట్టిస్తాం, భీష్ముల్ని కనిపిస్తాం అంటూ గొప్పలు చెప్పుకొంటూ కొందరు ముసుగాళ్లు తయారవుతున్నారు. వీళ్ళంతా ఇంతిపిండానికి దబ్బులేకుననే రకం. వీళ్ళల్లో అసలు వ్యక్తిత్వం అంటూ ఉన్నవాడు ఉన్నాడను కుంటున్నావా గుప్తా! అసలు వీళ్ళల్లో కొంపలు కాలుతూఉంటే

పెంకెతనానికైనా పోనీ కోరుకున్నాడంటావా? కాశీతిప్పట తిరగటం తప్పితే అసలు పెళ్ళిళ్లో ప్రయోజనం లేదంట? ఇదిగో ఇలా చూశావా? మన కుసుమగుప్త ఉన్నాడే వాడుకూడా ఈ కాశీతిప్పట సన్యాసులజట్టులో కలిసిపోయినాట్టగా?

మహే:- అయ్యా! శాస్త్రిలువారూ! నా గుండె కొట్టుకుపోతోంది త్వరగా ప్రాణప్రతిష్ఠ, ప్రాయశ్చిత్త విధానం శెలవివ్వండి.

పర్వ:- ప్రాయశ్చిత్తం ఉండకేంచెందోయి గుప్తా! కాని ఈ ప్రాయశ్చిత్తం (యోచిస్తూ) అసంభవ కార్యంగా కనబడుతోందోయి.

మహే:- సరే కానివ్వండి మహా అయితే ధనవ్యయమేగా అవుతుంది. ధనవ్యయం జరిగితేనేగా ప్రాయశ్చిత్తం అనిపించుకుంటుంది?

పర్వ:- (తలపై చేయిఉంచి యోచించి) ఓహో హో హో అబ్బ! ఘోర కుంభీపాకనరకం "కర్మవిపాక గ్రంథం"లో చూడాలున్ను ఆలయప్రవేశం కనక చేస్తే ఉత్సవవిగ్రహానికి సమతూకంగలిగిన బంగారు విగ్రహం చేయించి బ్రాహ్మణులకి దానంచేస్తే ఆ పాపం అవగింజంతైనా ధర్మకర్తను అంటుకోదు అని మహాత్ములే చెప్పారు.

మహే:- (గుండెబాదుకుని) అమ్మబాబోయి ఆ విగ్రహం రెండుమళ్ళ బరువు వుంటుంది. అంత బంగారువిగ్రహం దానం చెయ్యాలన్నమాటే! అలాకాదు శాస్త్రిలువారు మరోమాట శెలవివ్వండి

పర్వ:- మరోమాట శెలవివ్వటానికి ఇవేం బేరాలు సారాలు అనుకున్నావా ఏమిటి? శాస్త్రాలుచెప్పి ఉంచిన విశేషాలు చెప్పివేశాను. ఇష్టపరికారమే చేసికో. యమదూతలు పట్టి, చీము, నెత్తురు, లోణికీసలాడుతూ ఉండే మహాశివనదుల్లో పడేసి లాక్కుపోతూంటే నే వద్దంటానా! అది నీ ఇష్టం.

మహే:- అయ్యో! తేలికలో తేలికవిధానం ఏదైనా ఉంటే అది చూద్దురూ!

పర్వ:- అలా దారికిరామరి (యోచించి) ఓ పదిశులాలను త్యాగం చేయగలవు?

మహే:- సరే కానివ్వండి. రోట్లో తలదూర్చి దెబ్బలకు వెరుస్తానూ మరి?

పర్వ:- అయితే దీనితోబాటు దుర్గా సహస్రనామం చేయించటం మంచిది. అలా జరక్కపోతే నరకానికి పోకపోయినా నరక దర్శనమైనా తప్పదు. మరి నేను ఇంటిపురోహితుణ్ణి. ఆ నిర్ర హాన్ని నాకే దానం చేసివేయరాదూ? ఈ గ్రామంలో ఉండే బ్రాహ్మణుల్లో ఒక్కడూ బ్రాహ్మణీకం ఉన్నవాడు లేడు. ద్వి నాలక్షు గారెముక్కలు విరవటం తప్పితే వీళ్ళకు తెలిసి చచ్చిం దేదైనా ఉందా? ఈరకమంతా మేతబ్రాహ్మణులేగాని కూత బ్రాహ్మణులం మనం తప్పితే మరెవ్వరున్నాము?

మహే:- సహస్రనామ పూజకూ వెంకావాలసి ఉంటుందండి?

పర్వ:- ఆఁ దానికేముందిలే! అయిదువందలనుంచి బ్రాహ్మణ్యానికి షడ్రసోపేతంగా ఇంత అన్నదానమేగా, అయిదువందల బ్రాహ్మణ్యం చేసే భోజనం అయిదుగురు తిని "జేవ్" మనే వాళ్ళని దిట్టమైన వరాలిదున్న పోతుల్లాంటి బ్రాహ్మణుల్ని నేను చూస్తానుగా? నీకు దిగులెందుకు? అయినా అదిమాత్రం ఎందుకు? ఆ అయిదుగురు బ్రాహ్మణులు భుజించేది మన ముక్కళ్ళమే అవలీలగా దంచేస్తాం. స్వయంపాకమంతా మన ఇంటికే... .. ఇహ జాబితారాసికో (గుప్త రాస్తాను) వేసికో ఓ అరబస్తా కందిపప్పు, ఎట్టాపోయి ఎట్టావచ్చినా పనికొంటుంది. ఓఅరబస్తా పెసరపప్పు, రెండుమళ్ళ అవునెయ్యి. అబ్బా! నెయ్యి

పేరుచెప్పితే నోరూరుతోందోయి గుప్తా! ఖారలేనికూ దయ్యప్పుకూడదన్నారు. అయితే ఏంలాభం? ఈ వెధవ కక్కి నెయ్యి కడుపులో తిప్పేస్తోంది. తరువాత (ముఖం చిట్లించి మోచిస్తూ) దేవుడు చాలామేలుచేస్తే ఓతూమెడు మినుముల రాయి. (ఆలోచించి) అన్నట్టు (ఉలికిపడి) రెండుమళ్ళ వంచ దార, ఓమణుగున్నర మంచిబెల్లం, రెండు డబ్బాల నువ్వుల నూనె, ఓ వెయ్యి అప్పడాలు రాయి ముందు. తర్వాత మరచి పోతాం. ఓబస్తా ఒడియాలు, ఓ వంద కూష్మాండాలు అంటే గుమ్మడికాయల్లే. ఆఁ వేశావ్. ఊఁ నాలుగుబస్తాలు బియ్యం సరే కురదలా ఉంటే తర్వాత చూసుకుందాములే.

మహే:- (జాబితాముగించి) చిత్తం అలాగే కానివ్వండి సూత్స్నంలో మోక్షం అన్నారు. అంతా బాగానేకుదిరింది (గుప్తకొడుకు తెరలో) నాన్నోయి! నాన్నా! మరే, మరే ఇప్పుడు గుళ్ళోకి వచ్చింది మూలబ్బాయికాదుట. మరే. మరే వాడు మన పర్వ తంశాస్త్రిలుగారి పెద్దకొడుకే అలా వేషంవేసికొచ్చాట్ట.

మహే:- (బిగ్గరగా) బతికాన్రాబాబూ! (వడిగాపోతాడు)

పర్వ:- (బిగ్గరగా) చచ్చాన్రాబాబూ! మూలాళ్ళు గుళ్ళోకివస్తే ఎంత బాగుంటుంది? (వడిగాపోతాడు)

(తెర పడుతుంది.)

రెండవ రంగం సమాప్తం.

వాసవీ కన్యక

మూడవరంగం

(బాలనగరులు పాడుతూ ప్రవేశిస్తారు)

పుండరీకాక్షుడు:- వైశ్యవీర యువకులారా! వైశ్యజాతిని ఈనాడు ఎదుర్కొంటున్న విషమసమస్యను ఎదుర్కోటానికి ఉచిత నిర్ణయం చేయడమే ఈనాటి మన యువజన మహాసభ ఆశయం. ఇట్టి ఉత్కృష్టఆశయం సాధించటానికి మీ మీ నిర్ణయాలు వినిపించితే తదనుసారమైన కార్యకలాపాలు సాగించటానికి వీలు పడుతుంది గాన అలా చేయగోరుతాను.

(విజయుడు లేచి)

విజ:- ఈ చిక్కుసమస్యను పరిష్కరించాలంటే శారీరకంగాను, ఆర్థికంగాను, మానసికంగాను, మనం ఎంతో వృద్ధికి రావలసి ఉంటుంది. రాజు కౌసుమపుత్ర గృహానికి అతిథిగారావటం, త్రిలోకసుందరియై త్రిజగన్మాత అంశనుగ్రహించి మానవ లోకానికేతెంచిన వాసవిని మోహించటం, అందులకామె నిరాకరణం, అటుపై రాజాగ్రహం, తత్కారణంగా వైశ్య జాతిని నేలమట్టం చెయ్యాలని ఆతనిదృఢసంకల్పం మీకందరకు తెలిసిందే. రాజు మహాబలశాలి అనే విషయం మనకందరకూ తెలిసిందే. అయినప్పటికి కర్తవ్యపరాయణులైన వీరవైశ్య యువకులు పరిస్థితులకు బానిసలుగాక స్వధర్మ నిర్వహణానికి అనువైనమార్గములు నిర్ణయిస్తారనే దృఢసంకల్పంతో సాంఘిక, ఆర్థిక, అభివృద్ధికి ఉపయుక్త నిర్ణయంచేస్తూ రాజును డీకొనటానికి తగిన విధానంకూడా నిర్ణయించే బాధ్యత కుసుమ

గుప్తగారి కుమారుడైన విరూపాక్షగుప్తగారు స్వీకరిస్తారని కోరుతున్నాను.

విరూ:- వైశ్యాగ్రిక యువకులారా! ఈ సభలో విరూపాక్షుడు నవ్య సందేశాన్ని ఏమీ తేలేదు. స్వధర్మ నిర్వహణం, ప్రాకృతిక జీవనపథంలో నవచైతన్యానికి అబాధ్యగమనం ప్రసాదించుతుందని భారతీయ పౌరాణిక ఐతిహాసికసంఘట్ట పరంపరలు వేనోళ్ళ చాటుతున్నాయి. లతాంత స్వర్ణవిగ్రహ తేజంతో, సర్వాంగసౌందర్య తరంగమాలికలతో, పరమేశ్వరీసాన్నిధ్యం నుంచి అప్రతిహతగమనంతో మనసాన్నిధ్యానికి తళుక్కున మెరసిన మెరుపుతీగలాగ ఏతెంచిన అమర వాసవీజ్యోతి క్రమక్రమంగా శైశవ, బాల్యావస్థలుగడచి నేటికి పదునైనిమిది ఏండ్ల ప్రాయంలో ప్రవేశించి నగరేశ్వర ధ్యానసంలగ్న మనస్కురాలై వివాహ విముఖత్వంతో నగరేశ్వర కరుణాకటాక్షాలకు ఎదురుచూచే మన వాసవీకన్యకకు ఈనాడు వాటిల్లబోయే ప్రమాదం మీరంతా గుర్తించేఉంటారని నాభావం. (గుప్పిలి బిగించి) కర్తవ్యపథం ఎంత కఠినమైనదో విద్యావివేక సంపన్నులైన మీకు హెచ్చుగా చెప్పటం అనవసరం. అప్రస్తుతం కూడాను. వాసవి నాచెల్లెలు, తత్సంబంధాన్ని పురస్కరించుకుంటూనే నామాటలుఅనితే నాకంటే వింతపదవు వేరే ఉండబోదని విన్నవిస్తున్నాను. ఏనాడైనా, ఏజాతివాడైనా స్వజాతీయ దృక్పథంవీడి, దేశకల్యాణభావంవిడిచి కుత్సితుడై సంకుచిత నీచ భావప్రేరితుడై నాకులం, నామతం, నాజాతిఅంటూ వ్యర్థవిరాలాపాలతో కాలయాపనచేస్తూ క్రియాశీలుడుగాక ఇటు స్వసంఘాన్ని గాని అటు దేశాన్నిగాని సేవింపక విశ్వప్రేమ. జీవకారుణ్యబుద్ధి వర్జించి చిల్లరవ్యాపారాలతో అల్లరి జీవితం మేళవింపజేసి తానోమేధావిలాగా జ్ఞానవంతునివిధంగా తన్నుతానుమాత్రమే గుర్తించుతూ పరోపకారంగాకాని పరా

పకారంగాకాని చేతగాక మలినభావనచేసిన మానవకీటాలు ఈ మన వైశ్య యువజనసభలో లేవనుకుంటాను. అలా స జీవమైనా ఈ వీరవైశ్య మహాసభలో పడిఉంటే కలనకంటూ వృత్తమై యమపట్టణ భయంకరబాధల మరిపించే అతిభయా వహ కర్తవ్య పథావలంబులైన వీరవైశ్య యువకులకొరకే ఈ మహాసభగాని తదన్యులకుకాదని అట్టివారు గుర్తించాలని నా మనవి. నాజాతి, నాదేశం, నాధర్మంఅంటూ సుభాషితాలు చెప్తుతూ రొమ్ములువిరుచుకునేవారు నిజంగా ఆజాతికి, ఆదేశా నికి, ఆధర్మానికీ, తీరని ద్రోహంచేసినవారవుతారని నామతం. వాడే జాతిద్రోహి, వాడే దేశద్రోహి, వాడే ధర్మద్రోహి;

వాసవి పావనచరిత్ర, అకళంకతేజోరాశి, ప్రాకృతిక అస్థిర సర్వసౌఖ్యాలు వర్జించి, అచంచల దీక్షతో నగరేశ్వర లక్ష్య సాధనలో తన్మయావస్థను చేరుకున్న అపరపరమేశ్వరి. అట్టి యామెను మృగయా వినోదార్థం బయలువెడలిన రాజ మహేంద్రి పురపాలకుడైన విష్ణువర్ధన మహారాజు కామించి నా తండ్రియైన కుసుమగుప్తుని నిర్బంధపరచాడు. వాసవి వివాహ వైముఖ్యాన్ని ముందే మనవిచేశానుగదా. ఆస్థితిలో నాతండ్రి ఏమిచేస్తాడు ? ఏమిచేయగలడు ? ఈ పాణిగ్రహణం జరుగపోతే వాసవి, ఆమె జనకుడు, ఆమె కులం అందరూ వధార్హులం టూ వర్తమానంచేశాడు. ఈ ముప్పు వాసవికేగాదు. తత్కా రణంగా మొత్తం జాతికే ప్రమాదం వాటిల్లింది. మన వైశ్య జాతి ఒకరికి అపకారం తలపెట్టదు. విశ్వప్రేమయే దాని లక్ష్యం, మన సంఘసేవ, విశ్వప్రేమ కావ్యానికి తొలిపలుకు. ఇట్టి విశాలదృక్పథాన్ని అణగద్రొక్కి సంఘాన్ని సంకుచిత మార్గాలకు మళ్ళించటానికి, దాని ఉత్తమ లక్ష్యాలను రూపు మాపి వీరిలో అంతఃకలహాలు, గృహకల్లోలాలు, ఏర్పరచి వారి చిత్త ప్రవృత్తినే తారుమారుచేసి చీలదీసి వాసవిని చేపట్ట

కాబట్టి రాజు చేస్తున్న కృత్రిమ ప్రయత్నాలను భంగపరచటానికి మన ఆర్యవైశ్య యువకులంతా నడుములు బిగించి వాసవి పావనలక్ష్యానికి భంగపాటు తెచ్చే ప్రతిప్రయత్నాన్ని మనం ఎదుర్కోవాలి. ఈ ప్రయత్నంలో పాల్గొనటానికి తన్ను మరువని తెలుపుకునే ప్రతివానికీ బాధ్యతఉంది. రాజు వాసవిని కోరటం, నగరేశ్వర తన్మయత్వంలోఉన్న వాసవి నిరాకరించటం, తత్కారణంగా తండ్రిగారి నిరాకరణం. తత్ఫలితంగా సంఘస్తులమైన మనయందరి తిరస్కారానికి గురియైన రాజు కుపితుడై రోషకషాయితనేత్రాలతో ముల్లోకాలు మాడ్చివేసేటట్లు గర్జనలుచేస్తూ సైన్య పరివారసమేతుడై మన పట్టణపరిసరాల్లో మకాముచేసియుండిన సంగతి మీ కెల్లరకూ విదితమేగదా ? మనంకూడ శారీరక, మానసిక బలాభివృద్ధిచేసి అస్త్ర శస్త్ర విద్యలు అభివృద్ధిపరచటమేగాక రాజు సైన్యాలలో భేదం సృష్టించి అంతఃకలహాలు వర్ధిల్లజేసి కొందరూ రాజుపై కపటప్రేమచూపి అతని రహస్యాలను అర్థంచేసికునేవారు కొందరూ సృష్టి అవసరంవచ్చినప్పుడు రాజుపై విరుచుకుపడి సర్వసంహారంచేసి వాసవి పావనలక్ష్యాన్ని సాధించటానికి సిద్ధపడ్డ వైశ్య యువకులంతా ముందుకు రావాలి. వీరకంకణధారులై ఒక్క రక్తపుబొట్టు దేహంలో మిగిలివున్నా శత్రుసంహారానికి వైశ్య యువకులు వెనుదీయలేదనే ఉత్తమాదర్శాన్ని భావి వైశ్య చరిత్రకు మనమందజెయ్యాలి మన ఆదర్శమే వారిని ప్రేరణకారులుగా తయారుచెయ్యాలి. ధర్మసంస్థాపనకోసం సర్వస్వం బలిదానంచెయ్యాలి. ఈ తీర్మానానికి మీరంతా సమ్మతించినట్లు మాకు తెలియటానికి ఒక్క పర్యాయం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరికి జయధ్యానం చెయ్యండి. వ్యతిరేకులు ఇప్పుడే సభను విడిచిపొండి.

అంతా:- శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరికి జయ్. (తెరవాలుతుంది)

వాసవీ కన్యక

నాల్గవ రంగం

వాసవి:-(సేవాశ్రమం వాసవి పాడుతూ ప్రవేశిస్తుంది)

ఉ॥ సాంబశివా! మహేశ! విభు! శాశ్వత! శంకర! నిత్యపావనా!
త్ర్యంబక! భక్తరక్షక! కపాలధరా! సకలైక నాయకా!
సంబరమున్ బొసంగ నౌక! నీ దయచే కనుపింపనీయుమా నే
రంబుల నెంచబోక నగ! రాజ తనూజ మనోజభంజనా.

పరంధాముడా! నిత్యనూతన శోభతో, అనంతకాల ప్రవాహంతో కూడిన చరాచర సమన్వితమైన సృష్టి నా యుద్ధరంగ మే యుద్ధరంగంగా ఏర్పడినదిగదా! మానవునితో మానవునికు వైరం. మానవులతో జంతువులకు వైరం. జంతువులతో జంతువులకూ వైరం. సర్వసృష్టిలో సర్వానికీ వైరం. సృష్టికర్తతో సర్వసృష్టికీ వైరం. ఈ వైరమే లేకపోయిన ఏ నాటకమేమున్నది? నీ కానందమెక్కడ? జగన్నియంతా! నీవు వినోదప్రియుడవుగదా! నీవు నిర్మించిన బొమ్మలాటలో నీవాడు కొనటమా! పసిపాపల విధంగా బొమ్మరిల్లు కట్టటం, సంతసించటం, కూలదన్నటం, ఇందే నీకు మహదానందం కలుగు గదా!

1 రోగి:- తల్లీ వాసవీ! ఇలా ఎంతకాలం మాకీ కష్టగాథ! లోకానికంతా రోసిపోయిన మా బతుకెందుకు తల్లీ! అనాథుల పాలిటి కల్పవృక్షంలాగ నీవు మాపాలిటి దేవతవై వెలిశావు. కాని.........

వాసవి:- అన్నా! నీవు చింతింపకు. నీ వ్యాధి చాలవరకు శమించినట్లున్నది. (విచారంతో) ఇనుమునుబట్టి అగ్నికి సమ్మెటపెట్ట

న్నట్లు దేహాన్నిబట్టి జీవునికి బాధ. ఈ బాధ ఒక్కనాటిది కాదన్నా. అనేక జన్మ కర్మ పరిపాకఫలం ఇది. అనుభవింపక తప్పుతుందా బాబూ! (కట్టువిప్పి) నాయనా! చూచావా ఈ గాయము? దీనిలో నీరు తగ్గినది. ఇంక కొద్దికాలంలోనే నీవు ఇల్లుచేరవచ్చు.

౩వ రోగి:- అమ్మా! ఈ క్షయబాధ నాకుకాదు. నా శత్రువుకు కూడా వద్దమ్మా! గతరాత్రంతా నేను పడినబాధ నాకే తెలుసు. ఆభగవంతుడికే తెలుసు. (ఏడుస్తూ) ఏడుకొండల వాడికి ఒడ్డికాసులు ఇస్తానన్నా అలివేలుమంగమ్మకు పట్టు చీరెలు కొంటానన్నా వేంకటేశ్వరస్వామికి తలమీది జుట్టంతా ఇస్తానన్నా. ఎన్నిమొక్కులు మొక్కినా నాబాధ ఎవ్వరూ తీర్చలేదు. ఇక మీ యాశ్రమంలో మాత్రం కుదురుతుందా! లేదు లేదు. నేనిక వెళ్లిపోతాను తల్లీ!

జానకి:- తండ్రీ! నీకు పెద్దతనంలో కూడనివ్యాధి కలిగింది సుమా (సమీపించి) అయ్యో! ఈ జీవి ఎంతబాధ పొందుతున్నది. జగన్నియంత! మానవులకి బాధలు కలిగించి నీవు పొందే ఆనందం ఎలా వుంటుందో బోధపడదుగదా! మానవసేవ చేయుటయే మానవ విధి. సర్వమానవ సౌభ్రాతృత్వంవల్ల విశ్వశాంతి ఏర్పడుతుంది. ఈ పృథ్విపై ఇక మానవునికి చేయ వలసిన కార్యం ఏముంది? ఈశ్వరునిపై దృష్టినిల్పి మానవ సేవ చేయుటంకంటే మానవునికి వేరుక ర్తవ్యం ఏముంది?

౪వ రోగి:- ఏముందా? రోగాలు నయంచేస్తామని లాక్కురావటం, గొప్పగొప్ప డబ్బున్నవాళ్ళని పిలుచుకురావటం, పేరు సంపాదించటమున్నూ, కాకపోతే నేనిక్కడికొచ్చి ఎంతకాలమైంది? వచ్చేవారూ, పోయేవారూ, ఉపన్యాసాలు కొట్టేవారూ,

తప్పితే మాకేమైనా ప్రయోజనం వుంటా అసలు? నేను ఇప్పు బయలుదేరి వెళ్ళిపోతాను.

వాసవి:- (కన్నీరుతో) హే జగన్నియంత! మానవుని ఎంతటి స్థితికి తెచ్చావు? తనకున్న బాధకు విసుగెత్తిపోతున్నాడు పాపమీ జీవుడు. (రోగితో) తండ్రీ! మానవునికి అజ్ఞానం కన్నంటి ఉంటుంది. అది ఎప్పుడో తన ఇష్టానుసారం విజృంభించి అతని హృదయాన్ని కల్లోలపరుస్తుంది. ఇలా అనడంలో నీ తప్పేమున్నది? నీలోవుండే అజ్ఞానం అసత్యాన్ని సత్యంగా మార్పుతోంది. (కట్టువిప్పి) ఇది ఏమాశ్చర్యం! నీ గాయమేక్కడ? నేను కలచూడటంలేదుగదా!

శివ రోగి:- (ఆశ్చర్యంతో) తల్లీ! నీ సత్యం తెలుసుకోలేకపోయాను. నిన్ను తూలనాడాను. నాతప్పు క్షమించు తల్లీ! (కాళ్ళపైబడి) మానవకులపావనీ! నేను ధన్యుడనైనాను. నా సర్వపాపాలు నేటితో నశించాయి. ఇంతటి ప్రత్యక్షదేవతను భారతవర్షానికి కని సమర్పించిన వైశ్యజాతి ధన్యతనొందినది తల్లీ! భరతఖండం నిఖిలప్రపంచంలో ధృవనక్షత్రంలాగ జాజ్వల్యంగా ప్రకాశించుతుంది. నీకు యావద్భారతవర్షం ఎంతో ఋణపడియున్నదన్న మాట. తల్లీ! నాకిక శెలవు దయచేయించు. సుఖంగా భార్యాపుత్రులతో కాపురం చేసికుంటాను.

వాసవి:- నాయనా! నీవింత పరితాపం చెందటమెందుకు? నీవు తోచినవిధంగా సత్యమే పలికావు. సత్యదేవతనారాధించేవారికి ప్రళయకాలంలోకూడా సౌఖ్యమే కలుగుతుంది. వ్యాధిగ్రస్తుడవైన నీమాటలకు నాకు సంతాపంలేదు. కోపమనేది మానవ జాతికి లక్షణమేకాదన్నా! శవభక్షణచేస్తూ రుధిరపానంచేసే జంతువులకది స్వాభావికం. సాత్వికాహారమే స్వీకరిస్తూ బుద్ధి వికాసంకలిగిన మానవజాతికి కోపతాపాలు అస్వాభావిక విష

యాలు. ఇక నీవు భార్యాపుత్రాదులతో సుఖంగా కాలక్షేపం చేసికో నాయనా! (చేయెత్తి దీవిస్తుంది)

2వ రోగి;- (పాదాలకు నమస్కరించి) అమ్మా! శెలవుతీసుకుంటా. పవిత్ర భారతవర్షంలో నీవంటి మహాతల్లులెందరో పుట్టాలని దేవుని ప్రార్థిస్తున్నాను. ఇక శెలవు (రోగిపోతాడు)

వాసవి;- (సేవకులను చూచి) అబ్బాయి! మీరంతా ఈ రోగుల్ని లోనికి చేర్చండి నాయనా! (సేవకులలాచేస్తారు)

(భాస్కరాచార్యులు ప్రవేశం)

భాస్క;- అమ్మాంణా! వాసవీ! నీ త్యాగబుద్ధికి బ్రహ్మానందం కలుగుతోందమ్మా! నిజంగా నీ జన్మవల్ల వైశ్యకులమే కాదు. సమస్తభారతవర్షం, నిఖిలప్రపంచం కూడా ధన్యత చెందినదంటాను. ఝంఝామారుత ప్రవాహ సమయంలో సంక్షుభిత సాగర తరంగాలపై ప్రభాతసూర్యకిరణంలాగ స్వర్గసీమ నుండి భూమండలానికి ఉరికివచ్చిన దివ్యకిరణంలాగ నీవీలోకానికి దిగివచ్చావమ్మా! నీ యాశ్రమం, నీ యనాథమానవసేవ, నీ జీవకారుణ్యబుద్ధి, నీ సర్వమానవ సౌభ్రాతృత్వభావం, నీ సేవాతత్పరత, నీ యాధ్యాత్మిక జీవనతత్వం, నీ విశ్వప్రేమ. ఈనాడు వాడవాడ పల్లె పల్లె వ్యాపించిపోయింది. నీ పరమేశ్వరీ సేవాగృహం నిఖిలభూమండలానికి అమరగానంలాగా, అమృతవర్షంవలె అరుంధతీ నక్షత్రవిధంగా శాశ్వత స్వర్గపదవిలాగ ప్రపంచానికి పవిత్ర సౌఖ్యాన్ని ప్రసాదించుతోంది.

ఉ॥ మానవసేవయే యగును మాధవసేవయటన్న వాక్యమున్
మానుగ సార్థకమ్ముగ నొనర్చితివమ్మ! నిజమ్ము వాసవీ!
మానినులందు నీవు తలమానికవై వెలుగొందుచుందు, నీ
దీనజనానుకంప వినుతింపగ నేరికినైన శక్యమే॥

వాసవి:- ఆచార్యా! మీయనుగ్రహ విశేషమేలేకపోయిన నేనింత పవిత్ర ప్రశంసకు పాత్రురాలను కాగలిగేదాననా! వాస్తవానికి ఈ పరమేశ్వరీ సేవాగృహానికి మీరేకాదా వాస్తవిక అధ్యక్షులు, గురువుల యనుగ్రహమే శిష్యుల పురోభివృద్ధికి కారణం.

భాస్క:- అది అలా వుండనీ. ఆశ్రమ నిర్వహణంలో నీకేమైనా సహాయం వాంఛనీయమైతే అందుకు నేను సిద్ధం. ఈ పవిత్ర సంస్థకు ధనసహాయం చేయటానికి మన పట్టణ వైశ్య సంఘమే గాక యావద్భారతవర్షం సిద్ధంగాఉంది.

వాసవి:- ఈ సేవాగృహభారమంతా నా జగదంబయే మోసుకుంటుంది. ఇందుకోసం మీరు పరసహాయాన్ని అపేక్షింప నక్కర లేదు. తరులనాశ్రయించిన విష్ణుమూర్తివంటి పెద్దవాడు వామనమూర్తి కావలసివచ్చిందికాదూ? ఇదే ఆశ్రయింపులోఉండే దోషం. ఈ యాశ్రమం స్వయంపోషకంగా ఉండేటట్లు నేనొక ప్రణాళిక తయారు చేశాను. (తెరలో) వాసవీ! వాసవీ!

వాసవి:- నాన్నగారూ! ఇదేవచ్చా. ఆచార్యా! నమస్కారం ఇక నాకు శెలవు.

భాస్క:- మంచిది నేనుకూడా ఇకవస్తాను. పురాణ కాలక్షేపానికి మీ నాయనగారు ఎదురుచూస్తూఉంటారు. (ఇద్దరూపోతారు)

(తెరవాలుతుంది)

(ప్రథమ రంగము సమాప్తము)

—౦—

వాసవీ కన్యక

ఐదవ రంగం

(ప్రవేశం విష్ణువర్ధన మహారాజు విదూషక సహితుడై)

విదూ:- ఎన్నిచెప్పినా పరగృహాల్లోదూరటం, పరభార్యాపహరణం, అనేవి తాత్కాలికోత్సాహం పుట్టించినా స్థిరసౌఖ్యం పూర్ణానుస్వారమే.

రాజు:- ఈ దౌర్బల్యం నాకేఉందంటావా! ఎందరెందరు మహానుభావులీ భావదాస్యానికి సిద్ధపడలేదు.

ఉ: యమ నియమాదులూని పర । మందుమహాబ్దము లొక్కటీటునన్
విమల తపోవిధిన్ శిఖప । పేర్చిన దివ్యమునీంద్ర చంద్రులే
యమవర లతాంగులన్ మరగి । కన్న సుధిన్ వినలేదె నీవు? దో
సమయగు సేని యట్టివని । సంయమివర్యు లొనర్తురే సఖా!

పరాశర విశ్వామిత్రాదులవంటి ముముక్షువులు, జ్ఞానధనులు ఏమైనారు? సాక్షాత్తు ఆదిశంకరునికే ఈగతి తప్పలేదుగదా!

విదూ:- ఔలే, ప్రతివాడు తన తప్పులు కప్పుకోటానికి ఇలా కృత్రిమ గాథలు కల్పించుకుంటు తన ఛాటిలో తిన్నగా పోతూఉంటాడు. నీవు చెప్పినగాథలన్నీ కవీశ్వరుల కల్పనాప్రపంచంలో వేగా తాను వలచింది రంభ, తాను మునిగింది గంగ.

రాజు:- వాసవి రంభయే కాదోయి మిత్రమా! బ్రహ్మదేవుకిప్పటిదాకా ఇలాటి సృష్టిచేసి ఉండడని నాభావం ఆ తుమ్మెదరెక్కల్లాంటి ముంగురులు, నునుపై ఏటవాలుగా సాగిపోయిన నాశికం, దొండపండులాటి ఎఱ్ఱని పెదవులు, అద్దాలవంటిచెక్కిళ్లూ, కొండకోనలు మరపించే కుచద్వయం మాస్తే కౌగుల్లుముల

చిన మొనగాడెవడోయి విడవడానికి? కామాయవస్త్రం ధరించి పాత్రోశాలంకారంతో మృదుమధురంగా మాట్లాడుతూంటే అబ్బ! అమృతవర్షమేగా? దేహకాంతికితోడు అమాయక భావం బంగారానికి పరిమళం అబ్బినట్లుంది.

విదూ;- నా రాజ్యం రామరాజ్యంచేస్తానంటూ తప్పాలుకొట్టటం కాదు. ఇది ప్రభుత్వం మరి. రాజధానిపట్టణంలో కూడ్పుండి నాట్యకత్తెలతో తైతక్కలాడటం, త్రాగి తందనాలాడటం ప్రజల్లో బయలుదేరే అవినీతికి దాపులుతీయటం ఎక్కడైనా ఒంటరి చక్కనిపిల్ల కనబడితే ఎత్తుకుపోవటం, ఇవేనా సి రామరాజ్య లక్షణాలు. ఇందులో కొన్ని గుణాలు సీలో లేక పోవచ్చులే కంగారుపడకు.

రాజు;- తప్పులు ప్రతిచోటఉంటాయి అవే నాలోకూడాఉన్నాయి. తప్పుచేయనివాడు దేవుడేగా? నేను మనిషిని.

విదూ;- (నస్యం పీల్చి) తప్పుచేసేమనిషివైతే (దగ్గు) మరి రామ రాజ్యమోఅంటూ మోతలెత్తటం దేనికంట ! రాజ్యంలో ఉండే కన్యలందరి కన్యాత్వం హరించటమే సేవనా? ఛత్ ఏమీబాగాలేదు మిత్రమా!

రాజు;- నాలో జ్ఞానం ఎంతఉందో అజ్ఞానంకూడా అంతేఉందని తెలిసికో. అస్థిరమైన ప్రపంచగమనం తెలుసు. కామవికారం ఎంత ఉధృతమైనదో, ఎంత హేయమైనదో అదికూడా నాకు తెలుసు అయినా ఇందులో నా తప్పుమాత్రం ఏముంది? స్వయంగా వాసవి తండ్రికి నాయభీష్టం ఎరిగించాను. వాసవి పెండ్లికి విముఖత్వంగాఉన్నట్లు ఆమెతండ్రి చెప్తాడు. ఎలాగైనా ఆమెకు వివాహంపట్ల ఉత్సాహం కలిగించటమే ఇప్పటి మన కర్తవ్యం ఇందు ఎదుర్కొనే ఏ వైశ్యుడైనా నా యభీష్టంలో వధార్హుడే.

విదూ:- నీవెన్ని చెప్పినా ఆమె తిరస్కారమే నీకు శరణ్యం. అది నాకు తెలుసు. కామాంధత్వంవల్ల నీకు లోకం తెలియటం లేదు మిత్రమా! అయినా ఈ కామ వికారచేష్టలకు హద్దు కూడ? ఎండమావుల్లాగా పోయినకొద్దీ లాగుతూనేఉంటాయి. వాసవి సామాన్యస్త్రీ అనుకొన్నావా? ఆమె సాక్షాత్తు అపర పరమేశ్వరి.

రాజు:- భగవంతుడీ యువకత్తెలకు ఇంత ఉదారబుద్ధికూడా ప్రసాదించి ఉంటే ఎంత బాగుండేది? నావంటి విరహజీవుల ఉసురంతా ఆ బ్రహ్మకేనంటాను. నేనేమి చేయను? నా గుండె దడదడ కొట్టుకొంటోంది. నా దేహం చెమటతో తడిసిపోతుంది. నా ధైర్యం చలించిపోయింది. నోటమాటపోతుంది (తీవ్రావేగంతో) వాసవీ, వాసవీ, ఎంత పిచ్చిదానవు? ఎంత అమాయకురాలవు? ఆ కిరాతకుడు నీ తండ్రి నీకు పెండ్లిచేయడు. నాపై నీకున్న ప్రేమంతా నాకు తెలుసు. (బిగ్గరగా) నామాటలో నీమాట కలిపి, నా హృదయంతో నీ హృదయం ఏకంచేసి నా మోములో నీమోము చేర్చి (విదూషకుడితో) మిత్రమా అగ్ని సమక్షంలో నీవు మా ఇద్దరను ఇరుపబంధాలతో బిగించివేస్తావా? నాలో తాను, తనలో నేనూ లయమైపోతాం కలిసిపోతాం. ఆ! ఏమిటి? (మైకంతో) "ఇదిగో దొండ పండులాంటి పెదవులు ఆస్వాదించమంటున్నావా? రా. నా ప్రియుడా! ఆలింగనం స్వీకరించమంటున్నావా? ఆ! ఆ! అమ్మో ఇదేమిటి? నీనొసటని అర్ధచంద్రవంకేమిటి? అమ్మో! ఆ పుర్రెలహారం ఎందుకు? అబ్బా ఆ నోట రక్తం, ఒళ్లంతా రక్తం, పెద్ద నాలుక సాచింది. చేతిలో మనిషి తలకాయ. అయ్యో! నీ శృంగారాలంకారం అంతా ఏమయింది? ఆ కత్తి ఏమిటి? నన్ను నరికేస్తావా?

విదూ;- రాజా! రాజా! (గట్టిగా) రాజా! రాజా! (రాజు తేరి పారచూస్తాడు) ఒళ్లు తెలుస్తోందా! నీ కమ్మనారిప్రాసకం వచ్చిందిలే. శాంతించు శాంతించు.

రాజు;- నేనిప్పుడెక్కడున్నాను, నా వాసవి ఎక్కడ?

విదూ;- నీ తలకాయలో.

రాజు;- నేను వాసవిని తలుచుకుంటూఉంటే ఏదో పెద్ద దయ్యం నా కంటికి కనబడటం మొదలుపెట్టిందోయి. మాంత్రికునితో తగిన చికిత్స పొందాలిసుమా!

విదూ;- మాంత్రికులు మన పట్టణంలో చాలామంది ఉన్నారులే. మాంత్రికులది మంత్రశక్తి, ఆమెదో దైవశక్తి అంటే దైవశక్తికీ మానవశక్తికీ యుద్ధమన్నమాట. ఈ ఘోర సంగ్రామంలో తుదివిజయం దైవానికి తప్పదు. నీవెన్ని వేలాది మంత్రాలు వేయించుకున్నా ఇప్పుడు నీవు చూచింది తథ్యం కాకతప్పదు, కానీ రేపే మాంత్రికుని రావిస్తాను.

రాజు;- అంతేకాదు మిత్రమా! నీవు నా పరితాపంచూస్తూనే ఉన్నావుగా! ఆమెలో దైవశక్తి ఉన్నమాట వాస్తవమేకావచ్చు. అయితే ఆ దైవశక్తే నన్నుకూడా ఈ విధంగా వశంచేసికుని ఇష్టానుసారం తిప్పుతుంటోంది, దైవాజ్ఞలేనిదే గడ్డిపోచైనా కదలదుగదా! ఆ దైవం నాకీబుద్ధి ఎందుకు పుట్టించాడో అందుకే నేనూ కృతప్రయత్నుణ్ణి అవుతాను. రేపుదయం మాంత్రికుని రావించి ఆ దైవశక్తిని అరికట్టే మంత్రశక్తి ప్రభావంతో ఆమెను నాకు చేకూర్చగలుగుతాడేమో చూస్తా. జగత్తు దైవానిది, దైవం మాంత్రికునిది. ఆ దైవం ఎలా తప్పించుకుంటుందో చూద్దాం. పెండ్లికాని కన్యను పెండ్లిచేసుకొన

టంలో తప్పేమున్నది.! వాసవియే నా సర్వస్వం. నా ఇహ లోకం పరలోకంకూడాను.

విదూ;- కామం కట్టుతప్పింది. పిచ్చిఎక్కింది. కర్మానుభవం తప్పదు. మరి.

రాజు;- ఇక వేటకు పోదాంపద.

విదూ;- పద. ఆడజంతువున్ని వేటాడుదువుగాని. (ఇద్దరూపోతారు)

(తెర పడుతుంది.)

ఐదవ రంగం సమాప్తం.



వాసవీ కన్యక

ఆరవ రంగం

(ప్రవేశం మాంత్రికుడు శిష్యునితో)

శిష్యు:- మీరు మువర్నాటికి నిశ్చయించుకున్నారా గురువా? ఆమెకు దైవబలముంది. ధర్మబలం ఉంది. మీకో మంత్రబలముంది. మానవబలముంది. మానవ బలం గెలుస్తుందా? దైవబలం గెలుస్తుందా! ఈ విషయం కాలమే నిర్ణయిస్తుంది.

మాంత్రి:- కాలం ఏమినిర్ణయిస్తుందిరా? కాలం దైవం రెండూ మంత్రానికి లొంగవలసిందే. ఈ సృష్టి అంతా దైవాధీనం అయితే దైవం మంత్రాధీనంరా! దైవాన్ని వశం చేసికోటానికి మానవులంతా అఖండకృషి చేసారా! వాసవిలో ఉండే దైవబలాన్ని వశం చేసుకుంటే వాసవి ఏం చేస్తుందిరా! అదికూడా ఓ మనిషేరా. మంత్రప్రభావంతో సృష్టికి ప్రతిసృష్టి చేస్తానురా. మంత్రప్రభావంతో ఆదిశంకరుణ్ణి కాళ్ళమీదవేసికోవటం తృటికాలంలో జరిగిపోతుందిరా. నా ప్రయత్నంఅంతా చూచి శంకరుడే గజగజ వణకిపోతున్నాడు. తెలిసిందామరి. దైవబలముంటే పరాన సౌఖ్యముంది. మంత్రబలముంటే ఇక్కడనే స్వశరీరంతో స్వర్గసుఖం అనుభవించవచ్చురా. కోరినధనం, కోరినగృహం, కోరినసౌఖ్యం అంతా ఇక్కడనే ఉందిరా.

శిష్యు:- అయితే గురువా! వాసవిలో ఉండే దైవత్వాన్ని లాగివేస్తే ఆమె రాజుగారికి వశమవుతుందన్నమాటేనా?

మాంత్రి:- రాజెవడురా! వాసవి ఈ మహామాంత్రికుని సొంతసొత్తురా. ఉన్న దైవబలంకాస్త మంత్రబలంతో లాగివేస్తే అది కుక్కలాగ వెంటపడి రాదే. (చేతితో విసరి) ఓమ్ ఫట్ స్వాహా అదిగో చూడు నాగుపాము.

శిష్యు:- (ఆశ్చర్యంగా)

మాంత్రి:- ఓం. హ్రీం. ఫట్. అదిగో నూరు గ్రామం తగులబడు తోంది ఉష్ణాపహాట్. చూశావా అంతా మాయమైంది. ఇలా ఎన్నిచేయవచ్చు! వాసవిని వశపరచుకోటం ఓలెక్కా.

శిష్యు:- గురువా! ఈ విద్యలన్నీ నాకు నేర్పటంఎప్పుడు?

మాంత్రి:- శుశ్రూష చేయరా శిష్యా! అచిరకాలంలోనే కోరిక సిద్ధిస్తుంది.

శిష్యు:- అయితే వాసవిని రాజుగారి..........

మాంత్రి:- రాజెవడురా. ఇంతటి మహాశక్తులు వశపరచుకున్నది ఓమానవాధముడికి దాస్యం చేయటానికిరా. మామోహాయంతో వాసవి మాంత్రికుడికి వశమవుతుంది. ఆ మూర్ఖుడు మంత్రశక్తితో వాసవిని కారాగృహంలోకి చేర్పిస్తాను. అటుపై నేను నీకు ప్రభావం (గడ్డం సవరిస్తాడు) వాసవి అర్ధరాత్రి రాజుకు తెలియకుండానే నా వెంట పరుగెత్తుకు రావూ?

(నౌకర్లు ప్రవేశం)

నౌకరు:- బాబూ మాకేం శెలవు.

మాంత్రి:- పొండిరా, వాసవి పూదోటలో పరమేశ్వరీ ధ్యానంలో ఉంది. దానికి దేహజ్ఞానంపోయింది. (చేతితోవిసరి) ఓమ్. సం హాట్. ఇదిగో వాసవిలోఉండే [illegible] ఎగిరిపోయిందిరా. ఇక మీరుపోయి ఎత్తుకొచ్చి మీ రాజుకు అప్పగించండిరా. (నౌకర్లు ఒకవైపు మాంత్రికులు వేరొకవైపునకు పోతారు)

(తెరవాలుతుంది)

(ఆరవ రంగము సమాప్తము)



వాసవీ కన్యక

ఏడవ రంగము

(ప్రదేశం: కుసుమశ్రేష్ఠి విచారంతో పచారులు చేస్తూ ఉంటాడు.)

కుసుమ:— వాసవికి పద్దెనిమిదేండ్లు నిండిపోయినాయి. ఏమిచెయ్యాలో తెలియదు. ముందుచుయ్యి, వెనుక గొయ్యి అన్నట్లుంది వ్యవహారం. అసలు వాసవి పెండ్లియే వద్దంటుంది. వాసవిపై రాజుకు ఎంతప్రేమో, వాసవికి నగరేశ్వరునిమీద అంత భక్తి. ఒకవేళ వాసవి పెండ్లికి యిష్టపడినా ఆమెకు తగిన వరుడెక్కడ? రూపమున్నవానికి విద్య ఉండదు. విద్య ఉన్నవానికి రూపము-ధనం, రెండూ ఉన్నవానికి తెలివిఉండదు అన్నీఉన్నవాడిని తెచ్చినా వాసవి ఒప్పుకున్నప్పటి మాటగా! ఎప్పుడూ నగరేశ్వర ధ్యానములో కూర్చుంటుంది. (నిట్టూర్పు) ఇది చాలా చిత్రంగానే ఉందే! (యోచించి)

ఉ॥ అన్నము నీరమున్ గొనద! నారతమున్ నగరేశు పాదముల్
సన్నుతిసేయుచుండును, దలంపదు స్త్రీయ శక్తి సౌఖ్యమేన్
గన్న కుమార్తె యిట్లగుట! నాంతర శోకము నేమి సేయుదున్
బున్నములెల్ల బండి యిట! పుత్రిక కల్గెనటంచు నెంచితిన్!

ఏమీ తెలియటంలేదు. అయితే ఒక్కసంగతి. వాసవి మాతృగర్భం చేరుకున్నది మొదలు పరమేశ్వరి అంశతో పుట్టుతున్నదని అనేకస్వప్నాలు వచ్చేవి. ఇంకా అలాంటివి వస్తూనే ఉన్నాయి. అయితే ఎక్కడైనా స్వప్నాలు సత్యాలవుతాయా ఇది ఎవడైనావింటే నన్ను ఒక వెర్రివాడని భావించక మానడా? స్వప్నాలకూ ఆమె ప్రవర్తనకూ సంబంధం కనబడుతుంది. పరమేశ్వరియే వాసవియై పుట్టటంచేత పూర్వ సంబంధ

క్రొత్తగా ఈను ఈనాడే వర్తించిందేమో. స్వప్నాలనుబట్టి ఈమె చేష్టలనుబట్టీ ఈమె పరమేశ్వరియే అనేవిషయం స్పష్టం. అయినా ఇవాళ కొన్ని ప్రశ్నలు వేస్తాను. నా సందేహం యేమాటైనా సత్యం చెప్పుతుంటాను. నిన్న చూచిన "కల" చెప్తా విని పక్కున నవ్వింది. "నాన్నగారూ! నేను పరమేశ్వరినా? అది యెలాగు?" అంటూ నవ్వింది కాదూ.

వాసవి:- (ప్రవేశించి) నాన్నగారూ! మీరేమిటి విచారంగా ఉన్నట్లున్నారు?

కుసు:- (తల సవరిస్తూ) అమ్మా! ఇవి దుఃఖాశ్రువులు కావు, ఆనందాశ్రువులు తల్లీ! మానవులకు దుఃఖంలో కలిగినట్లే, అత్యధిక ఆనంద సమయములోకూడా అశ్రుబిందువులు ప్రవహిస్తాయి.

వాసవి:- నాన్నగారూ! ఈనాడాకస్మికంగా యింతటి మహదానందానికి కారణం?

కుసు:- వెనుకటి కారణాలన్నీ ఒక్కపెట్టుగా జ్ఞాపకానికి రావటం, వెంటనే నీవుకూడా సమయానికి చేరుకోవటం యిదంతా ఆకస్మికానందానికి కారణం కాదటమ్మా?

వాసవి:- మీకో పిచ్చి మానివేయండి నాన్నగారూ! స్వప్నాలెక్కడైనా సత్యాలు అవుతాయా?

కుసు:- పిచ్చితల్లీ!

వాసవి:- ఏదీ! గతరాత్రి స్వప్నం చెప్పండి. వినటానికి మహాకుతూహలంగా ఉంది. (మందహాసం)

కుసు:- పదునెనిమిది సంవత్సరాలనుండి నీవు నా స్వప్న ప్రపంచంలో యెన్నో సంగతులు చెప్పావమ్మా. గతరాత్రి స్వప్నంలో నీవు స్వస్వరూపంతోనే కనుపించావు.

వాసవి;- తరువాత.

కుసు;- తరువాతనేముంది? నేనలా చూస్తూఉండగానే మహాశక్తిలాగ మారిపోయినావు "నీవు నన్ను సాధారణ స్త్రీగా తలంచకు నేను పరమేశ్వరిని. నీ పూర్వజన్మ పుణ్యవిశేషంచేత నీకు నేను కూతురుగా జన్మించాను" అని అన్నావు తల్లి! ఇప్పుడు అడిగితే ఏమీ తెలియదంటావులే ఎలా ఫెరో, (భాస్కరాచార్యుడు ప్రవేశం)

కుసు;- భాస్కరాచార్యులు వారికి వందనసహస్రాలు.

భాస్క;- (దీవించి) విజయోస్తు (ఆసీనుడై) అమ్మాయి! వాసవీ! మొన్న నీవు విశ్వమానవ సౌభ్రాతృత్వం, విశ్వప్రేమ అనే విషయాలపై చేసిన ప్రసంగం యావద్భారతవర్షాన్ని ఆకర్షించింది, నిజంగా నీవు చెప్పినట్లు ఒకే ఆకాశం క్రింద ఉండే వాళ్ళకూ, ఒకేభూమిపై నివశించేవాళ్ళకూ భిన్నరక్తం ఎక్కడ నుండి ఎలావచ్చిందో. ఏమానవుని రక్తంలోనైనా ఆ పంచ మహాశక్తులే గాక భిన్నవస్తువుంటుందా? ఒకేదేహం. ఒకేశక్తి ఒకేపరంజ్యోతి. భేదంఎక్కడ?

వాసవి;- భేదంఎక్కడ? ఆ అజ్ఞానంలోనే.

భాస్క;- అమ్మాయి! అజ్ఞానంఅంటే ఏమిటో చెప్పగలవా?

వాసవి;- క్షణభంగురమైన దేహాన్ని ఎక్కడో ఎండిన ఆకులాగా జీర్ణించి రాలిపోయే శరీరాన్ని తానని నమ్మటం అట్టి దేహం అశాశ్వతమని తెలిసియు నిత్యమూ తన కట్టెదుట జారి పోయే దేహధారుల్ని శుద్ధబుద్ధితో పరికించుతూ తనకుకూడ ఇట్టి దినం ఒకటున్నదని గ్రహింపనేరక నిత్యజీవితంలో పర హింసలపాటిస్తూ పరసుఖాన్ని పాడుచేసి పుత్రేషణ, దారేషణ, ధనేషణాలకులొంగి వరుసగా తరలివచ్చే దుఃఖపరంపరలను గాబరాపడి తన్నివారణ చేయజాలక తహతహలాడి కలతపడి

క్ష్మాక్ష్మకేంద్రి విచక్షణాజ్ఞాన కల్గియు శునకమార్జాల సంతతి విధంగా నన్నుకుచాటటమే అజ్ఞానమని నా యభిప్రాయం.

భాస్క:- ప్రభూ! ఇంకమీకు సందేహమక్కర లేదు. మీ కుమారిత ఆ జగన్మాతయనటానికి సంశయం లేదు. దైవజ్ఞుల జ్యోతిష్యం, నీ స్వప్నవృత్తాంతం, ఈమె ఉత్తమజ్ఞానం, నాయనుభవం ఇవన్నీ చెప్పకేచెప్తున్నాయి. పృథ్విపై ధర్మసంస్థాపన చేయటానికి ఆమె ఇలా అవతరించింది. నీవు వాసవికోసం వేరు వరుణ్ణి అన్వేషించనక్కరలేదు. ఆమె ఆ జన్మ బ్రహ్మ చారిణిగానే ఉంటుంది. జగన్మాతకు వివాహమేమిటి?

గీ॥ మూడుమూర్తులకును దావ । మూలమగుచు
వెలసివర్తిల్లు జగదంబ । ఇలజనించె
వాసవీకన్యకా స్వరూ । పంబునంది
అట్టి పరదేవికీ వివా । హంబులేల?

(వాసవి చిరునవ్వు నవ్వుతుంది) ఇకనాకు సంధ్యావందన వేళ అయింది. నేను పోయివస్తాను.

కుసు:- (చిత్తం) (భాస్కరాచార్యుడు పోతాడు)

(తెర పడుతుంది.)

ఏడవ రంగం సమాప్తం.

వాసవీ కన్యక

ఎనిమిదవ రంగం

(ఇద్దరు రాజభటులు ప్రవేశిస్తారు)

1వ భ:- పెద్దాళ్లు పెద్దాళ్లనుకోటమేగాని ఆళ్ళకుండే నీచబుద్ధులు ఇన్నీ అన్నీ కావురా. రాజుగారికేదేం పోయేకాలమంట. ఆ పెళ్లికాని పిల్లని ఎత్తుకురమ్మంటాడు. అసలీపెద్దాళ్ళకి ఎక్కడ చూసినా ఆడోళ్ళ గొడవేనహే! మనలంతా పెద్దమడిసి మన కొంపల్లో తీర్పుచెప్పటానికి బుఱ్ఱలేని దొరలుకామూ! మనతో మాటాడుతుంటారు మధ్యమధ్య ఇంటిదానోంక చూస్తుంటారు ఆళ్లుమూసేది మనం చూట్టంలేదనుకుంటారు. బుర్రుంటేగా ఆళ్ళకి?

2వ భ:- ఒరే పెద్దదొరలకే ఈ గొడవలున్నాయిరా. దరిద్రుల కొంపలు తీయటం పట్నాలకుచేరి తగలెయ్యటం, మనకు బుర్ర లేదని ఆళ్ళనుకుంటారు. మనకెంత తెలతివ్వుందో ఆళ్ళకు బుర్రుంటేగా!

1వ భ:- మనరాజు కన్యకను ఎత్తుకుపోవటానికి చూస్తున్నాడని ఊరంతా గప్పుమంటిరా బాబూ. రాజుకేం మేఘాల్లో తిరుగుతాడు. ఈ అప్రతిష్టకు తలకాయెత్తుకుతిరిగేది ఎలాగురాబాబూ! నీముండనాకరితగలెయ్య. గుడ్డిగవ్వకు కొరకానివాళ్ళకు చెప్పాలు మొయ్యాలేక చస్తున్నాం. వాసవీ అమ్మవారినే రాజు ఎత్తుకుపోతే ఇంకా ఆతల్లి చెప్పుకునేదెవరికిరా? రాజే కాడీ అయిపోయాడు ఈ కాలంలో. సిగ్గు శరం ఉన్నమనిషైతే ఇలాటి తప్పుడుపనులు చేస్తాడా!

2వ భ:- నువ్వా ఇట్లా అంటావు? ప్రజలంతా తన్ను దేవుడులాగ కొలుస్తున్నారని రాజనుకుంటాడు. ఈ గొప్పోళ్ళంతా అంతే. అళ్లు చేసే తప్పుడు పనులన్నీ ప్రజలు తెలుసుకోలేదనీ, అళ్ళకు అసలు బుర్రే లేదనీ, అళ్ళే తెలివిగల మొనగాళ్లనీ. ఈళ్ళంతా అమాయికులనీ గొర్రెలనీ, మళ్లీ వెయ్యొచ్చునీ, ఏంచేమిటో అనుకుంటూంటారు. పోనీ ఈ సౌకర్లకైనా బుద్ధి ఉందా? ఈళ్ళంతా ఎదవ నౌకరీకోసం అళ్ల మాటలే అంటారు.

1వ భ:- అంటారా ఎందుకు మనం ఆడం అనిమాట?

2వ భ:- తప్పుతుందా మరి?

1వ భ:- అదే మనలో వుండే బుద్ధితక్కువతనం. ఒకణ్ణి విమర్శించటానికి తయారు. ఇన్నికబుర్లూ చెప్తుతూ మనం వాసవీ అమ్మవారిని ఎత్తుకొచ్చి ఆయనకు కట్టి పెట్టటానికి సిద్ధం. మనప్రజలకు బుద్ధివుంటే కాద-టాని రాజుకు బుద్ధివుండటానికి?
మొన్న ఓ యుద్ధంలోంచి పారిపోయివచ్చిన శూరుడు కొస్తున్నాడులే అదు తాళ్ళను యుద్ధానికి ఎళ్లాడంట, అఖండయుద్ధం చేసాడంట యుద్ధమంతా అయిపోయిన తరువాత ఇంటికొచ్చాడంట అమ్మయ్య తలబరువు తీరిపోయింది అనుకుంటూ తల తడుముకున్నాడంట ఆశ్చర్యం! అక్కడ తలకాయ లేదంట ఓహో! యుద్ధంలో ఎగిరిపోయిందేమోలే అనుకున్నాడంట

2వ భ:- అయితే అదు తలకాయలేకుండానే యుద్ధం చేసివుంటాడేమో?

1వ భ:- ఉంటాడేమో ఏమిటి? తలకాయలేని యుద్ధమే చేసి ఉంటాడు అందుకేగా పారిపోయి కొంపలో నక్కటం. వాడు చెప్పింది కూడా కొంత నిజమే. తలకాయ ఉన్నవాడు యుద్ధానికి పోతాడా మరి?

2వ భ:- అలా అయితే ఈ భూమిమీద యుద్ధాలు చేసే వాళ్ళందరికీ తలకాయ లేదన్నమాటే?

1వ భ;- ముమ్మాటికీ

2వ భ;- అయితే మనసంగతీ? మనంకూడా యుద్ధ భటులమేగా?

1వ భ;- అవును మనం జగడానికిపోతే మనకీ తలకాయ లేకున్నమాటే. మనం పొట్టకూటికోసం తలకాయలు కోయమంటే కోస్తాం. మళ్ళీ జోడించమంటే జోడిస్తాం. మనదేంపోయింది. మనకొంటి దబ్బులు ముట్టితేసరి. మనమేం యుద్ధానికి మన్నపోతులాగా కాలుదువ్వుతున్నామా తలకాయ లేకపోవటానికి? తలకాయ లేనివాళ్ళంతా కొట్లాడుతుంటే తలకాయున్నవాళ్ళు వినోదం చూస్తుంటారు.

2వ భ;- అయితే ఇప్పుడు మనమేం చెయ్యాలంటావు?

1వ భ;- మనం తప్పకుండా రాజుగారి ఆజ్ఞ శిరవేసుద్దాం.

పోదాంపద—(ఇద్దరూ పోతారు)

—o—

(తెరలేచును)

వాసవి;- (తోటలో పాడుతూ కూర్చుంటుంది. క్రమంగా మైమరపు)

(ఇద్దరు రాజభటులు ప్రవేశం)

1వ భ;- తపస్సుచేసే కాలంలో ఎత్తుకొస్తే మహాప్రమాదం సంభవిస్తుందని మన మహారాజుగారేగా చెప్పారు! అందుకే ఈ తల్లిని నిద్రనుండిలేపి ఎత్తుకుపోవటం మంచిది.

2వ భ;- నీ తలకాయల్లో ఉంది తీర్మానం. నేను తేలుని చంపకూడదు నువ్వు చంపు అన్నట్లుంది. సమాధిలోంచి లేపితేమాత్రం ప్రమాదంకాదూ! ఉండేదేమో ఉండనే ఉంటుంది. సరే కాని నీ ఇష్టప్రకారమే చేశాము. పొట్టకూటికి చేరిన నౌకర్లకి తలకాయ యుండదని అధికారులు తలుస్తారు.

1వ భ:- ఈగంట నువ్వు వాయించు. ఈ డబ్బా నేను కొట్టుతాను.

1వ భ:- శేశక పొట్టకోసం ఇంతింత పిచకార్యాలు చేయాలసివస్తోంది.

2వ భ:- పోనీపోరా ఎవడు ఎలాచేస్తే మనకెందుకు? నువ్వు ఇంద్రుడు చంద్రుడు అంటూ నాలుగు వెధవకబుర్లు చెప్పేసేను మనపని మనం చూసుకుపోకేసిను, కాకపోతే ఏమిటోయ్! ధర్మంతో మనకి పనేమిటి? అసలు ధర్మం ఎవడిలో ఉంది? ప్రతివాడికీ డబ్బేకావాలి. డబ్బుకోసం ఎంతగడ్డితిన్నా అదో ఘనకార్యం వీధిలోకి నువ్వు బికారిగా వేసికెళ్ళితే నీ మొగం చూసే వాడెవడ్రా! ఎత్తుకొచ్చైనా తెల్లగంతలేసికో. నీకెంతమర్యాద ఉంటుందో చూసికో! అసలీ ప్రపంచానికి నీతినియమం ఉందంటావా? నువ్వు దొంగతనంచెయ్యి, కొంపలుతియ్యి, హత్యలు చెయ్యి, ఏలాగైనా నాలుగురాళ్ళు పోగెట్టడం కావాలి. అప్పుడు నువ్వు ఓప్రభువు. అప్పుడు నువ్వు ఏం చేసినా చలామణీ అవుతుంది. ఏం కాదంటావా? మనకి దగాకోరుతనం చేతకాదు చెయ్యనూలేము. అటువంటి అప్పుడు అధికారులు ఏదిచెయ్యమన్నా చెయ్యాలి. చెప్పులు మొయ్యమంటే? మొయ్యాలి. తప్పేముందామరి? కన్యల్ని ఎత్తుకు రమ్మంటె ఎత్తికెళ్ళాలి! ఏంచేస్తావుమరి! పిట్టనుచూచి పిట కళ్లు చూచి కాటుకపెట్టటం చేతకానప్పుడు? ప్రజలకీ మన ప్రభువుకీ కావలసింది అవినీతేగా? అసలు మన విష్ణువర్ధనమహారాజు మహానుభావుడే ఆయనచుట్టూ చేరిన మూకంతా కక్కుర్తి బాపతు. అసలు మనప్రభువుకి ఈ పిచ్చబుద్ధులన్నీ నేర్పింది ఈ పెద్దమనుష్యులే!

2వ భ:- అయితే ఇప్పుడు మనం ఏంచెయ్యాలంటావు?

1వ భ:- మనం రాజాజ్ఞ నెరవేరుద్దాం.

2వ భ;- సరే నీ ఇష్టమేకాని! నేనొకవైపున గంటలు వాయిస్తాను.
నువ్వు రెండోవైపున (ఢక్కామాషి) ఉడబ్బా వాయించు.

(ఇద్దరు అలా చేస్తారు. వాసవి మేలుకొంటుంది. వెంటనే భటులు ఎత్తి తెళ్ళి రథంలో కట్టివేస్తారు)

వాసవి;- శంకరా! హే పశుపతీ! (ప్రార్థన చేస్తుంది)

3వ రంగం సమాప్తం.

విశ్రాంతి.

వాసవీ కన్యక

తొమ్మిదవ రంగం

(వాసవి ఒంటరిగా ఉంటుంది.) స్థానం. రాజశిబిరం.

వాసవి:- నగరేశ్వరా! నిన్ను నమ్మి నీకై యాత్మసమర్పణ చేసికున్న నీచరణదాసికి ఇన్ని ఇక్కట్లా? చిన్ననాటినుంచి నీస్మరణతప్ప అన్యమెరుగని దీనురాలిని. నిన్నే భర్తగా గ్రహించి నరాధముల్ని కన్నెత్తియైన చూడనని నిర్దోషిని (దుఃఖంతో) నాథా ఇంకెన్ని కష్టాలు తెచ్చిపెట్టినా వాసవి నిన్ను వదలి జీవిస్తుందా ఈదిక్కుమాలిన హృదయం నీవుగ్రహించలేక పోతున్నావా? (హఠాత్తున ఏడుస్తూ) ఈరాజు కఠినాత్ముడు. యెంత భయంకర శిక్షలు విధిస్తాడోగదా? అయ్యో! ఆచార్య! మీరుమాత్రం ఇక్కడికెలా రాగలుగుతారు? బ్రహ్మజ్ఞాన సంపన్నులు (బిగ్గరగా) మీకఠిన శాపాగ్నిలో ఈనీచుణ్ణి దగ్ధంచేయలేక పోతున్నారు. (బిగ్గరగా ఏడుస్తూ) నాన్నా! నాన్నా! ఇకనిన్ను చూడలేనా? యెంత గారాబంగా పెంచుకున్నావు? నాదైవ భక్తిని యెంత మెచ్చుకున్నావు? యెందరికి చెప్పుకున్నావు? (యోచించి) ఇంత భక్తితో సేవించినా ఆ దేవుడు......ఏడి. (ఏడుస్తుంది) (రాజు ప్రవేశం)

రాజు:- దేవీ! ఇటు చూడు! ఈ నవయౌవనం, ఈసౌందర్యం, ఈబిగుతనం, ఇవన్నీ ఏదో ఒకనాడు యెండిన ఆకులాగా రాలిపోయేవన్నమాటే. ఏమిలాభం? ఇలా శుష్కోపవాసాలతో దేహం కృశింప చేయటం, నగరేశ్వరుడు, నగరేశ్వరుడంటూ నోరు కాయకాసేటట్టు మొరగటం, ఇదంతా యెందుకంటాను? సిరి రా మోకాలొడ్డినట్లుగా రాణ్మహేంద్రి పురపాలకుడంతవాడు

నీ కోరికంతా పూర్తిగా పరితపిస్తూ తహతహ లాడిపోతుంటే ఎందుకీ మెట్ట వేదాంతం? ఆ భిన్న స్వర్గసామ్రాజ్యాలు కొంచె తనంగా నన్ను యెలా వెక్కిరిస్తాయో? దొండపండులాంటి ఆ లేత పెదవులు నావంటి రసికులకోసం యేమంటున్నాయో? యెందుకలా బంధమంత్రాలు వాటితో పఠిస్తున్నావు? నీ హృదయం, నా హృదయం, ఏకమైనాకే మన్మథ రాజ్యంలో నూతన విప్లవం చెలరేగినట్లేకదా! మనం ఇద్దరం ఏకమై నవయుగ నిర్మాణం చేద్దాము. (చేతులు సాచుతూ) నిన్ను బలాత్కరించి బంధించి నేను సుఖప్రాప్తిని అభిలషించను. ఏమంటావ్! నా రామచిలుక!

వాసవి:- కామాంధత్వంలో నీవు సర్వం మరచావు. మరణానికి సమీపంలో పడ్డావు. బలిపశువు పచ్చగడ్డి కొరికినట్లు త్వరలో మృత్యు ముఖంలో ప్రవేశించబోయే నీవు కన్యలకోసం పరితపిస్తున్నావు. ఈ చెరసాలే కాదు నన్ను సముద్రంలోకి విసరినా, త్రాచు పాములతో కరపించినా, నా హృదయాన్ని నగరేశ్వరునినుండి మరలించటం నీతరమా? అశాశ్వత దేహసౌఖ్యం కోసం శాశ్వత బ్రహ్మానంద పదవిని నీవంటి మూర్ఖుడు విసర్జిస్తాడు. కామధేనువును విడచి మేకను పితికినట్లు, గంగ ఒడ్డున నుయ్యి త్రవ్వించే మందమతి విధంగా నీవంటి పామరులంతా హేయమైన, స్వర్గ విఘ్నకరమైన, స్త్రీ పాదధూళిని తలపై నుంచుకొని ఆమె పాదాలను మైమరపులో భజిస్తారు. నీవంటి స్వేచ్ఛా విహారికి ఎన్ని చెప్పినా జ్ఞానం కలగటం దుస్తరం. కోతికి నగలు పెట్టినా, గాడిదకు పన్నీరు పూసినా, మూర్ఖునికి జ్ఞానోపదేశం చేసినా ప్రయోజనం పూర్ణానుస్వారం.

రాజు:- రాణీ! యజ్ఞ యాగాది క్రతువులు చేసే వారంతా దేనికి? రంభా సంభోగంకోసమేగా? వారికి నీమాత్రం జ్ఞానంకూడా లేదంటావు. ఈ సృష్టిలో సంభోగ సౌఖ్యాన్ని అపేక్షించని

ఏమిటి నాకు చూపు? కామం తెలియక కన్ను తెరచావు అంతే కాదా? కామం తెలిస్తే కోతలుంటాయా రాణీ! ఆమర్త్య సృష్టి శ్రీహర్ష...... నీకు కమ్మని సువాసన, తియ్యని సౌందర్యం. ఇవన్నీ ఇచ్చి వాసనలేని పుష్పంలాగా తయారు చేశాడు! ఏపాటి జ్ఞానం నాకు లేదంటావా? నాకూ సర్వం తెలుసు ఏం చేస్తాను? కామోపహతజీవుణ్ణి, దీనుణ్ణి, దరిద్రుణ్ణి “అన్యథాశరణం నాస్తి త్వమేవ శరణం మమ” (సూచించి) ఆఁ తెలిసింది. నీకు కామం లేకపోవటం కాదు. బెట్టు! బెట్టు చేస్తున్నావులే అబ్బ! ఆడది ఎంత స్వాభావికంగా నటిస్తుంది! తాను పరపురుషుని కోరుకోలేనట్లు నటిస్తుంది. ఆఁ అవసరమైతే నిగ్రహిస్తుందికూడా. పురుషుడు పిచ్చివాడు. ఆఁ ఇది ఏమిటి? ఏమీ మారుమాటాడవు (రోషంతో) వాసవీ! ఇది నీ ప్రేమపరీక్ష కాకపోతే ఫలితానికి సిద్ధపడు.

వాసవి:- మానవుడు ఆత్మనాశనం చేసికోవటానికి శాశ్వత సౌఖ్యాన్ని మంటకలుపుకోవటానికి మన్మథోపాసనయే చాలు. నేను కామం వర్జించాను. ఎండమావుల్లాగ మానవుణ్ణి వశం చేసుకొని ఇష్టం వచ్చినట్లు తాండవం చేయించే కామం, మానవునికి శాశ్వత సుఖం ఇవ్వదని నా యాత్మవిశ్వాసం. దీనిని చలింపజేయుటం హిమాలయం పెకలించటంవంటి పని. అప్పటికిని నాభావం నేను మార్చుకోను. నాజీవితం నగరేశ్వరునికి ఏనాడో అంకితమైపోయింది. నిర్మలమైన గంగాతరంగాల్లో ఊగులాడే రాజహంసి, పందుల పల్వలోదకంలో ప్రవేశిస్తుందా? నీవు మర్యాదగా నన్నువదలు. నా యాశీర్వాదం గ్రహించు.

రాజు:- ఒకవేళ నీ నగరేశ్వరుడు నీకు దర్శనమిచ్చినా వాడు కఠిన దరిద్రుడు, వల్లకాడులో వాసం, పుర్రెలహారం, ఒంటినిండా త్రాచుపాములు (భయంతో) అబ్బ! నాథాయుని ముద్దాడ

బోతే బుస్సుమని పడగవిప్పిన త్రాచు. నీ వైదాంపత్యం దగ్ధమైనట్లే ఉంది.

వాసవి:- నగరేశ్వరుడు దరిద్రుడైనా సకలైశ్వర్యాలకు అధినేత. తాను దారిద్ర్యమనుభవించినా, పరులకు ఐశ్వర్యం ప్రసాదించే మహాత్ముడు.

రాజు;- ఏడీ? ఆ నగరేశ్వరుడు నిన్ను రక్షిస్తాడంటావా! (క్రోధంతో) నీవిప్పటిదాకా విష్ణువర్ధనమహారాజు శృంగార తత్వాన్ని చవి చూచావు. ఇక వానిభయంకర శౌర్యతత్వాన్ని ఎదుర్కొన టానికి సిద్ధపడు.

వాసవి;- నన్ను నాతండ్రిదగ్గరకు చేర్చురాజా!

రాజు;- నన్ను ప్రేమించు నారాణీ!

వాసవి;- నిన్ను ప్రేమిస్తున్నానురాజా!

రాజు;- అయితే నారాణీ! నీవు సగర్వంగా నా యెడమ తొడపై కూర్చుండు చిలుకా!

వాసవి;- నా ప్రశ్నలకు ముందు సమాధానం చెప్పరాజా!

రాజు;- ఏమది? త్వరగా తెలుపుము వాసవీ!

వాసవి;- నీతల్లిని కన్నదెవరు?

రాజు:- ఆమెతల్లి.

వాసవి;- ఆతల్లిని కన్నది?

రాజు;- ఆపైతల్లి

వాసవి;- ఆ పైతల్లిని కన్నది?

రాజు;- ఆ పైతల్లి.

వాసవి;- ఇలా పోగాపోగా మొదటితల్లిని గన్న చివరి తల్లి ఏది?

రాజు:- పిచ్చిపిల్లా! ఆ జగన్మాత, ప్రకృతి, మొదటితల్లిని కన్నది కదూ నా చిలుకల కొలికీ?

వాసవి:- అయితే మనమంతా ఆతల్లి బిడ్డలమన్నమాటేనా?

రాజు:- అవును, ఆమె తల్లి. మనమంతా బిడ్డలమూనూ.

వాసవి:- అయితే యిప్పుడు నేనుకూడా ఆ తల్లి బిడ్డనేగా?

రాజు:- అవును,

వాసవి:- అయితే మనం యిద్దరం ఒకతల్లికే పుట్టామన్న మాటేగా?

రాజు:- ఒక్కతల్లికి పుట్టినా కాలక్రమంచేత భిన్నరక్తం మన జన్మలకు కారణమయింది,

వాసవి:- భిన్నరక్తానికి మూలతత్వం ఒక్కటా రెండా?

రాజు:- ఇక నా కర్థమైంది. నీవు నన్ను సోదరునిగా ప్రేమిస్తున్నావన్న మాట. (క్రోధంతో) నాకు రెండు మాటలలో చెప్పు? నీవు నన్ను వివహ సౌఖ్యమిస్తూ ప్రేమిస్తావా లేదా? ఈ మెట్టవేదాంతాలు నీకంటే నాకే ఎక్కువ తెలుసు.

వాసవి:- తెలిసే యిదంతా చేస్తున్నావా?

రాజు:- తెలిసినవాడు ధైర్యంగా చేస్తాడు, తెలియనివాడు భయంతో చేస్తాడు. ఫలితం రెంటికీ సమానమే. ఇంక నీ యింద్రజాల విద్యలు నాముందు పనిచేస్తాయా? నీవు రాజద్రోహం చేసిన పాపివి. భూమికి భర్తయైనవాడు, అందున్న స్త్రీలకుకూడా భర్త కాగలడుగదా? అందుకు భిన్నంగా వర్తించిన కులటవు. భూపతిని ప్రేమించక పిశాచపతిని ప్రేమించిన అపరాధంక్రింద యిప్పుడే కఠినశిక్షకు పాత్రురాలవు కాగలవు. (ప్రక్కకుచూచి) ఎవరురా? (సేవకులు ప్రవేశం)

(సేవకునితో) తలారుల పిలిపించి తక్షణమే యీ రాజద్రోహికి రెండుకన్నులు పెకలించమని నా యాజ్ఞగా మంత్రికిచెప్పు. మొత్తం అర్ధఘడియలో ఈపని పూర్తికావాలి. అంతవరకు నేనిక్కడనే వుంటాను. (వాసవితో) నీ చర్మం ఒలిస్తే పాపముండదా పిశాచీ! నన్నా మోసగించటం? నేను నిన్ను ప్రేమించానుగాని దూషించలేదే! ప్రేమించటం కూడా ఒక అపరాధమని నీ జగదీశ్వరుడు చెప్పాడా?

వాసవి:- (దీనత్వంతో) రాజా! నన్నంధురాలను చేస్తావా?

రాజు:- అంధత్వమేకాదు. చూడు. యిప్పుడే కొరడాలతో నీ చర్మం ఒలిపిస్తాను, (ఇద్దరు నౌకరులు ప్రవేశింతురు)

రాజు:- ఈ తుచ్ఛురాలిని కొరడాలతో చావమోది అనంతరం రెండు యినుపసూదులు ఎర్రగాకాల్చి ఈమె రెండు కండ్లలో గుచ్చి వేయండి.

నౌక:- చిత్తం ప్రభూ!

రాజు:- ఒక్కఘడియలో పరిపూర్తి చేసి ఆమెను నావద్దకు తీసుకురండి. (రాజు వెళ్ళిపోతాడు)

1 వ నౌక:- (రెండవవానితో) సూదులు కాలినాయంట్రా ఎంకయ్యా?

2 వ నౌక:- అగ్నిజ్వాలల్లాగ ఎప్పుడో ఎర్రబడ్డాయిరా.

1 వ నౌక:- అమ్మాయ్! మా తప్పేముంది. ఆ పక్కగదిలోకెళ్ళి కూర్చో మాపని పూర్తిచేసుకుంటాము.

2 వ నౌక:- ఇందుకే రాజేలుతున్నాడా? ముండేలుతోందా అంటారు?

1 వ నౌక:- ముండేలుతోందని చెప్పు వాళ్ళకి.

2 వ నౌక:- ఒరే అన్నయ్యా మనం కొంచెం నెమ్మదిగా కొట్టగూడదంట్రా అమ్మాయిని.

1వ సేవకు:- ఏమిటండీ? అధికమాస తద్దినంలాగా ఆ కొరడా రిక్షా-డికి వచ్చి కూర్చుంటున్నారు. (వాసవి ముఖములో ప్రార్ధనానంతరం కనిపిస్తుంది. రెండో వైపునుంచి రాజు ప్రవేశించి సింహాసనంపైన కూర్చుంటాడు)

(సేవకులు కొరడా ప్రహారాలు ఆరంభిస్తారు.)

వాసవి:- అబ్బ! (దెబ్బ) జగన్మాతా! శిరిలో ప్రవేశించు. (దెబ్బ) అబ్బ నాయనా! అయ్యో! ఈ బాధకు తట్టుకోలేను. (మళ్ళీ దెబ్బ) నగరేశ్వరా! పాశుపతీ! (బిగ్గరగా) పశుపతీ! త్వరగా తీసుకుపో! అయ్యో! ఏమిబాధ. నాయనలారా! బాబులారా! మీరైనా కనికరించండి. అయ్యో! (మళ్ళీ దెబ్బ) నీకాను జాలి లేదా? పశుపతీ... ఎంత నిర్దయుడవు? భక్తురాలు దీనురాలు. (సేవకులతో) బాబూ మీ రాజువద్దకు నన్ను తీసుకపోండి. నేనీబాధను సహించలేను ఆ తండ్రిని కరుణాభిక్ష కోరుకుంటాను అయ్యో! నాదేహం మండిపోతున్నది. అయ్యో! నన్ను రక్షించేవారు లేరా? (సేవకులు ఎత్తితెచ్చి రాజుముందు పడవేస్తారు.) (వాసవి స్పృహతప్పి ఉంటుంది)

రాజు:- పిల్లా నీ ఇంద్రజాల విద్యలన్నీ ఏమంటకలిశాయి? ఏదీ నగరేశ్వరుడూ! నగరేశ్వరుడూనూ? (వాసవి కన్నులు విప్పుతుంది, క్షీణస్వరం)

వాసవి:- రాజా! నీవు నన్ను ఎంత వేధిస్తున్నావో అంతకు వేయిరెట్లు అధికంగా నిన్ను ప్రేమిస్తున్నాను. దేహాన్ని అంటిపెన్న దోషంచేత జీవుడు బాధ సహింపలేకపోతున్నాడు. నిన్ను నా తండ్రికంటె మించి ప్రేమిస్తున్నాను. నన్ను స్వేచ్ఛగా వదలు. ఎందుకు విప్లవం చేస్తావు? అస్థిరమైన దేహాసౌఖ్యంకోసం?

రాజు:- (సేవకులతో) ఇంకా దయ్యమే పలుకుతోంది. వాసవి

మాటలు కావివి. తీసుకుపోండి చిటపటకాగుతున్న నూనెలో
వేసి గాయాలు కడిగివెయ్యండి. దానితో ఈ వాసవీ శిక్షా
చం వదలిపోతుంది. శెభాష్ నా పిల్ల.

వాసవి:- (అతి ఉచ్ఛస్వరంతో ప్రార్థన చేస్తుంది. ఆమె దేహం వణికి
పోతుంది. కన్నుల వెంట అశ్రుప్రవాహం ప్రవహిస్తుంది.)
నా సౌందర్యం దగ్ధమయింది. అయ్యో అమ్మా! నాన్నా! కుసుమ
గుప్తా! నీ కూతురు బాధలు నీకు తెలియవా? అమ్మా! ఈ
వాసవి ఇక్కడే ప్రాణం విడిస్తే నీ కెంత బాధవుతుందో గదా!
బ్రహ్మదేవుడా! సృష్టిలో సౌందర్యం లేదనుకున్నావా! అబ్బ
వంతా ఇలా బాధలుపడి చావటానికేనా? నాకిక వెయ్యి జన్మల
కైనా కురూపిగానే జన్మించాలి. జన్మజన్మలకు సౌందర్యం వద్దు.
మానవతులారా! మీరు మానవతులుగా జీవించదలిస్తే సౌం
దర్య వాంఛ వర్జించండి. తల్లులారా! నా సౌందర్యం నా ప్రళ
యానికి కారణమయింది. సీతామహాదేవి, దమయంతి మొద
లైన మహాపతివ్రతలు సౌందర్యానికే బలి అయిపోయినా
రమ్మా! నాకు సౌందర్యం వద్దు, వద్దు. నా జాతికి సౌందర్యం
వద్దు వద్దు వైశ్యజాతికి సౌందర్యం వద్దు

రాజు:- (సేవకులతో) ఈ నాతిపిశాచాన్ని లోనికి ఈడ్చుకుపోండి.
ఉగ్రతైలంలో దేహం కడిగి నా సన్నిధికి తెండి. ఊఁ (సైగ
చేస్తాడు. భటులు ఉరకబోతారు.)

వాసవి:- (నౌకరులతో) నిలవండి జీవితం పొట్టకోసం ఉచ్ఛనీచాలు
వర్జించి హేయాతిహేయమైన పాపానికి ఒడికట్టుకొనే కార
వాడి నరకాధికారులు మీరు. నన్ను మీరు స్పృశించనక్కర
లేదు. మీ రాజాజ్ఞ తిన్నగా పాలించండి. నాకు భయం లేదు.
కరుణమాలి మానవతీ మానహరులైన ఈలాటి అధమరా జు
లుండి ఏమి? మండి ఏమి

వా:- [illegible] ! నాటక వేసపు మోస వాక్యాలన్ ప్రకటించి సమాయకుల; కిందికి పతిజావిభు కీకమెక్కి, యి ప్పుడిచి, కాంహిాంకలతో! వ్యసనజేతువ! భారతీయ పు స్త్రీంగన లా క్షణానవ విను! నాయ్పుశ పౌపుని స్వార్థభూతమా!

శోక్షమైన పతిజీవితాలను, స్వేచ్ఛా సౌఖ్యాలను స్వలాభా యత్తచిత్తంతో వర్తించే (వేలుమాపి) ఇలాంటి ఉన్మాద నుకశ జాతి నగ్నమవుస్తున్నదిగదా! అతిసిన జడస్వరూపమై, వింధ్యాలి వింధ్యమై, పాపభూయిష్ఠమై, క్షణభంగురమైన ఈ... అధమ దేహంకోసం నేను దుఃఖించను. నన్ను శత్రులతో పొడిచి చం పించినా, ఏంపములతో కోయించినా, పతియాగ్నులలో భస్మీభూతమునర్చినా, కొండలనుండి పొరలించినా. భయా నక సర్పాలతో కాటించినా, జగదీశ్వర చరణసాన్నిధ్యం నుండి నాచిత్తం చలింపజేసేవాడు పుట్టలేదు. పుట్టడు. నా నుండి భిన్నమైన దేహానికి మీరు కలిగించే బాధలు నన్ను నేను కొనటం పామరపాణికి సత్యమే కావచ్చును. కాని పండిత లోకం దాని యదార్థతత్వం వెల్లడిచేయక మానుతుందా? ఇదే! నేను మీవెంట వస్తున్నాను. మీ ఇష్టానుసారం ఈజడ దేహాన్ని బాధించండి. (సౌనికులవెంట పోతుంది. రాజు నిర్విణ్ణుడౌతాడు.)

రాజు:- (ఆశ్చర్యంతో) ఇది ఏమిచిత్రం! దీనికథ పవిత్రచరిత్రను జ్ఞప్తికి తెస్తున్నది. ఈమె దానవియా? మానవియా? (యోచించి) సరేకాని... మానవం దానవీ, మానవి గాక దేవతయే అయివుండిన మహిమంచిని. ఆమె దేవత్వం నానుండియేగదా జగద్విఖ్యాతం కాగలుగుతుంది. ఈమె చరిత్రతో బాటు నా చరిత్రకూడ నడుస్తూనే ఉంటుందిగదా, ఈనాడే కాదు. ఏ నాడైనా, ఏచరిత్రయందైనా, ఏ నాటకమందైనా వాసవిలేనిదే విష్ణువర్ధనుడు లేడు. అతడు లేనిదే వాసవిలేదు. చూస్తాను.

కన్నులు మూసితెరిచేకాలంలోనైనా ఆమెబుద్ధి చలింపకపోతుందా! ఏదైనా నాకేమిభయం? లోబడినదా, ఉపయోగమవుతుంది. లోబడదా, సత్యాన్ని వెలువరించినపుణ్యం నాకు లభించదా? (యోచించి) శెబాస్...ఆదర్శ భారతవీరనారి. భావియుగం లో నా పాత్రధరించినవాడుకూడా తరిస్తాడు. సత్యాన్ని స్వీకొని దాని ఉజ్జ్వల ప్రభావాన్ని అద్వితీయ నిష్కళంకత్వాన్ని లోకా నికి వెల్లడిచేస్తానుకదూ! (తెరలో ధ్వని హేపవుపట్!)

రాజు:- ఏమాశ్చర్యం! ఈసారి ఇంతటి తీవ్రబాధ, అత్యుగ్ర శైల పాత భయంకూడా వర్జించింది. ఆహా ఏమి గొప్పతనం! ఇట్టి ఆదర్శనారి భార్యగా లభించినవాని పుణ్యం చెప్పగలమా! సామదాన భేద దండోపాయాలు పూర్తిఅయినాయిగదా! ఇంక ఈమె లోబడుతుందా? మనుష్యుడై పుట్టి కన్నులూడ పెరకటం సామాన్య విషయమా! కామోపహత చిత్తుడ్ని దేని కైనా సిద్ధమేగదా! (నౌకరులు శవప్రాయమైన వాసవిని తెచ్చి పరుండబెట్టుతారు. వాసవి సమీపాన కూర్చొని రాజు యోచన చేస్తాడు) వాసవీ! (పిలుచును) (వాసవి మెల్లగా కన్నులు తెరచును) వాసవీ! నాకారణంగా ఎన్నిబాధలు పడు తున్నావు, (దుఃఖంతో) నిన్ను, నిరపరాధిని దొంగతనంగా పట్టితెచ్చి పడరానిహింసలు పెట్టాను. నిశ్చయంగా నీ సౌంద ర్యం నన్నొక నీచుడిగా తయారుచేసింది. మానవతి మాన భంగ దోషం నన్ను వదలుతుందా? ఆచంద్రార్కం అఖండ కీర్తిని తెచ్చుకున్నావు. అత్యుజ్జ్వలమైన ఈ నీలాకాశంలో మహత్తర నక్షత్ర జ్యోతివై శాశ్వతంగా నావంటి పాపా త్ముల పరికించుతూ ఉంటావు. నీ నగరేశ్వరత్వాన్ని నాలో నిల్పి నన్ను శివునిగా భావించి నీ గాఢాలింగనసౌఖ్యం నాకు కలుగచేస్తే ఇందులో తప్పువున్నదా? ఎంతపిచ్చిదానవు. ఎంత

అమాయక స్త్రీవు, నిన్ను చూచినకొలది జాలిపుట్టుకు వస్తున్నది. పతియే దైవమనిగదా భారతనారికి విధింపబడిన ధర్మం. నన్ను పతిగా గ్రహించి ఆ నగరేశ్వరత్వం నాయందే నిలిపిన ఏమి దోషం? (గద్గదస్వరం) నా మనోరథమీడేర్చవా? నన్ను తరింపజేయవా? నీకై సర్వస్వం ధారబోయటానికి, తుదకు ప్రాణాలుకూడా బలిపెట్టటానికి సిద్ధపడి ఉన్నాను. నన్నన్యాయం చేస్తావా?

వాసవి:- రాజా నీవుచెప్పినవన్నీ ఏనాడో రావణాదులు చెప్పి వదిలారు. ఇంక నేచెప్పేదిలేదు.

రాజు:- ఆఁ నిన్ను నేనింత ప్రేమిస్తుంటే నీవు నన్ను రావణాదులతో పోల్చుతావా? నీవేమో దేవతవనుకున్నాను. ఇక కాసుకో! ఈ విష్ణువర్ధనుని రోషకషాయిత నేత్రజ్యోతిలో నీ నగరేశ్వరుడూ గిగరేశ్వరుడూ భస్మీభూతం కావలసిందే! ఓరీ (సేవకుడు ప్రవేశించి చిత్తం అంటాడు)

రాజు:- (సైగచేసి) ఊఁ ఇంకా ఆలస్యం ఎందుకు? (నౌకరు సూదులు తెస్తాడు).

వాసవి:- నేను సర్వ సంసిద్ధురాలను. రాజా! మంచిపని చేస్తున్నావు ఈ నేత్రాలు అతి త్వరితంగా పెరికివేయించు. నీ వంటి పాపులను చూడక నిర్మల ధ్యానంతో నా నగరేశ్వరునే చూడగలుగుతాను. మంచిది కానివ్వండి. (పద్మాసనంలో కూర్చుని ప్రార్థన. అనంతరం కన్నులు పెద్దవిచేసి) ఇంక మీ ధర్మం నిర్వర్తించండి.

రాజు:- ఊఁ... (సైగ చేస్తాడు. నౌకరులు సూదులు గ్రుచ్చబోతారు.)

(నారదు ప్రవేశం)

నౌక;- అయ్యా! ఓ పాములవాడు తాను వచ్చేదాకా ఈ పని కలి తన్ను లోనికి ప్రవేశించటానికి అనుమతి కోరుతున్నాడు.

రాజు;- (నౌకరుతో) ఆపవోయ్! (నౌకరు ఆగుతాడు) ఇది ఏం చిత్రం పాములవాడికీ వృత్తాంతం ఎలా తెలియటం! ఇదంతా ఒక గొప్ప నాటకంలాగ ఉందే! (నౌకరుతో) ఎవడా పాములవాడు? వానిని త్వరగా ప్రవేశపెట్టు. (నౌకరు పోతాడు. రాజు వాస విని చూస్తూవుంటాడు. విజయుడు పాములవాని వేషంలో ప్రవేశం.)

పాము;- అయ్యోర్లు దండాలండి!

రాజు;- నీ వెవ్వరోయ్!

పాముల;- నీడపట్టున కూర్చున్న దొరలకు ఒకటే గతి గాని; అను కున్నానే వానివేనండీ అన్ని ఊళ్లూ.

రాజు;- అయితే ఇక్కడి వృత్తాంతం నీ కెలా తెలిసింది?

పాముల;- నా పెళ్లాం చెప్పిందండీ దొరగారూ!

రాజు;- పెండ్లామా! ఆమె కెలా తెలియటం!

పాముల;- ఈ అమ్మోరే దానికి కల్లోకవచ్చి చెప్పిందంటుండి బాబూ!

రాజు;- అమ్మవారు చెప్పిందా? చెప్పు ఏం చెప్పిందో?

పాముల;- ఏముంది బాబూ! చెప్పటానికి? మీ రాణును చంపటానికి ప్రయత్నం చేస్తున్నారనీ, అమ్మోరుకూడా అందుకు సిద్ధంగానే ఉందని, కుసుమగుప్త మారాజుగారు అమ్మోరిని మొక్కిచ్చి పెళ్ళి చేస్తారని ఏమేమో చెప్పిందంటుండి బాబు. తెల్లారి అది అంతా మరిచే పోయిందంట మరి.

రాజు;- అయితే నీ పెళ్ళాంకూడా గట్టిదన్న మాటే?

పాముల;- గట్టిదో ఓటిదో; దాన్నికూడా పట్టి చూడండి బాబూ.

రాజు;- ఏమిటి బహు చమత్కారంగా మాటాడుతున్నావు ?

పాములు;- నా దగ్గర ఉన్నదే అదండి బాబు,

రాజు:- ఏది ?

పాములు;- ఉన్నదాన్ని లేదంటం, లేనిదాన్ని ఉంటంటం. ఇంకేముంది బాబు.

రాజు;- వేదాంతిలాగ ఉన్నావే ?

పాములు:- ఉండే అదండి.

రాజు;- ఏదంటే అదే ఉందంటావ్

పాము;- అదే ఉందండి.

రాజు;- ఏమి ఉంది?

పాము;- ఏదికావాలంటే అదే ఉంది,

రాజు;- అయితే ఈపిల్లను నాదశంచేసే శక్తిఉందా?

పాము;- ఆశక్తి ఈ బుట్టలో ఉందండి.

రాజు;- ఏమిటది? రాగిచుపామూ?

పాము;- ఇదిగిదిగో చూడండి బాబు. (పామునుతీసి) అమ్మోరు! చూడండి ఈపాము తమాషా!

రాజు;- అరే! ఈపాము ఏంచేస్తుంది? చిత్రంగా ఉందే!

వాసవి;- నారాజా! వచ్చావా! ఎన్నాళ్ళకెన్నాళ్ళకు దర్శనమిచ్చావు! బిడ్డా! నీ అమ్మదగ్గరకొచ్చావా! కష్టాల్లో వుండే అమ్మను కాపాడుకోటానికి వచ్చావా, (నాగస్వరం సంగీతంతో పాడుతుంది. నాట్యం, మైమరపు, భావతనం)

రాజు;- (దగ్గరకువెళ్ళి) వాసవీ! వాసవీ!

వాసవి;- (కండ్లుతెరిచి) ఎవరు? నానాగేశ్వరుడా? నగేశ్వరా! దయ

పుట్టిందా దాసీమీద అబ్బ! ఎన్నికోర్కెలు పెట్టావు.

రాజు:- అవును నేను నగరేశ్వరుడనే నయపుట్టి వచ్చాను,

పాము:- పెద్దలువారు చూశారుగాబాబు! ఇదంతా పాము సత్రమే నండి.

రాజు:- అవును ముమ్మాటికి నీవు సత్యం చెపుతున్నావు. నీవు పాముల వాడివికాదు. సాక్షాత్తు విష్ణుమూర్తి వేంచేశావు. మహానుభావా! నీవీసింహాసన మలంకరించు. నేను నీపాదదాసుణ్ణి. (బలవంతంగా ఎత్తి సింహాసనంపై కూర్చుండబెట్టుతాడు. కన్నులుమూసుకొని) అబ్బ! వాసవీ! నీ గాఢాలింగన సౌఖ్యం ఎప్పటికోగదా? (అని కౌగలించబోతాడు. పాములవాని సైగ పొంది భాస్కరాచార్యుడు మధ్యకు వస్తాడు. రాజు తెలియక అతనిని గట్టిగా కౌగలించుకొంటాడు)

భాస్క:- రాజా పొరబడుతున్నావు. నేను వాసవినికాను. భాస్కరాచార్యుణ్ణి. మగాణ్ణి. బ్రాహ్మణుణ్ణి. (రాజు సిగ్గుపడతాడు)

పాము:- (భాస్కరునిచూచి) పెద్దలు బాపనోరు దండాలు. (సైగ చేసి పోతాడు)

భాస్క:- రాజా! ఎందుకీ తొందర! తినబోతూ కూరరుచి అడుగుటా వేమిటి?

రాజు:- (ఆశ్చర్యంతో) మీరీ సైములోకి ఎలారాగలిగారు ?

భాస్క:- అప్పుడు మా నిర్ణయం వింటే నీవుమాత్రం నన్ను నమ్ముతావా? వివాహ ముహూర్తం దగ్గరపెట్టుకొని ఎందుకు ఇలా తొందరపడతావు?

రాజు:- అది నాకేమి తెలుసునండీ? ఏమి! ముహూర్తం నిర్ణయం చేయించారా! (వాసవితో) ఓరా ఎంతజాణవేపిల్లా! నాదగ్గర బెట్టుచేస్తావా! నేనప్పుడే అనుకున్నాను. నీవు నా ప్రేమ

పరీక్ష చేసే కవికులాలవారి ఆహా! ఏమి బ్రహ్మసృష్టి వైచిత్ర్యం రూపం, నడావడం, సౌందర్యం, గాంభీర్యం, వైరాగ్యం, నైపుణ్యం, చాతుర్యం. సంగీతం, లావణ్యం, ఐశ్వర్యం, భక్తి శక్తి, ముక్తి, సర్వం నీలో వున్నాయి. ఇట్టికన్య వెనుక పుట్ట లేదు. ముందు పుట్టబోదు.

భాస్క:- క॥ శ్రీయును కులమును, రూపము
ప్రాయము. శుభ లక్షణంబు బాంధవ విద్యా।
శ్రేయము గలవరు కన్యాయుతుగా
చేయ వలయు నధిక ప్రీతిన్ ॥

అని పెద్దలన్నారు. గనుక ఒకటి రెండు గుణాలు ఇందులో తరకపోయినా ఇన్ని సద్గుణాలు గలిగిన వరుడు లభించటం కష్టమే గనుక మీకే యిచ్చి వాసవి వివాహం చేయటానికి పెద్దలచే ముహూర్తం నిర్ణయింపబడినది. గాన తామెల్లరు బంధుమిత్ర పరివార సహితంబుగా విచ్చేసి మాచేయు చందన తాంబూలాది సత్కృతుల నంది మమ్మానందింపజేయ వేడు చున్నాను. ఇది కుసుమగుప్తుని సందేశం. ఇంక వాసవిని తీసుకువెళ్లి ఆమెకు పెండ్లి అలంకారాలు చేయించటం యుక్తం.

రాజు:- (సంతోషంతో) ముహూర్త మెప్పుడు నిర్ణయించారు?

భాస్క:- కార్తీక బహుళ చతుర్దశి బుధవారం వృశ్చికం గడిచి ధనస్సు ప్రవేశిస్తుండే అప్పుడని చెప్పమన్నారు. గృహపురోహితుణ్ణి గనుక నా విధి పూర్తి చేశాను. మీరు ప్రభువులు. అతడు సామంతుడు. ఎంతకాల మీ వైరం?

రాజు:- (అధికానందంతో) బాగు బాగు. (చేయి కలిపి) మీరు మా కాస్త బంధువులు ఈ శుభ వివాహమంతా మీ చేతులమీదు గానే జరిపిస్తారా?

భాస్క:- ఆ భగవన్నిర్ణయం అలాగే ఉంది.

రాజు:- వాసవీ ! పుట్టినింటికి పోయి వస్తావా! ఈ వియోగ జలధిలో నేను మునిగి చావ వలసిందేనా ?

భాస్క:- ఆః మువ్మాటికి, తథాస్తు. విరహానికి మించిన తీపి ఉందా?

రాజు:- ఆ హా హా హా! (వెర్రి నవ్వు) సరే పోయిరండి. (వాసవి వీపు తట్టబోతాడు - ఆమె తప్పించుకు పోతుంది).

(అంతా వెళ్ళిపోతారు.)

(తెరవాలుతుంది)

తొమ్మిదవ రంగం సమాప్తం.

వాసవీ కన్యక

పదవ రంగం

వైశ్య సభ.

(భాస్కరాచార్యులు, వాసవి, కుసుమశ్రేష్ఠి, మరికొందరు పెద్దలు ఆసీనులై యుంటారు. సభలో నానా జాతీయ వైశ్య ప్రముఖులుంటారు.)

కుసుమ:_ (లేచి) వైశ్య సోదరులంతా ఈ సభకు రావింపబడటానికి కారణం ముందే ఊహించి ఉంటారనుకుంటాను. ఈజాతిని ఈ నాడు ఎదుర్కొన్న సమస్య ఈసభలోనే పరిష్కృతం కావలసి ఉంటుంది. పవిత్ర భారతవర్షంలో ఈనాడు ఒక్కజాతికి జాతి బలికాబోతున్న విపరీత పరిస్థితుల్లో చిక్కుకుపోయింది. ఆ జాతిని ఆ స్థితినుండి ఉద్ధరించటం వైశ్యులకేగాక యావద్భారత వర్షానికి అవశ్య కర్తవ్యమై యున్నది. విష్ణువర్ధన మహారాజు మదోన్మత్తుడై వాసవిని హరించటానికి సిద్ధపడ్డాడు గదా. ఈనాడామె పూర్ణయౌవనవతియై షోడశకళా పరిపూర్ణుడైన పూర్ణ చంద్రునిలాగ ప్రకాశిస్తూ ఉంది. ఈమధ్యలో అతడు చేసిన కన్యాపహరణంవంటి దుష్కృత్యాలు చతురత్వంతో నివారింపబడిన సంగతికూడ మీ అందరికి తెలిసిందే. వాసవిని ఉపాయంతో రాజునుండి తప్పించి భాస్కరాచార్యులు ఇల్లు చేర్చారు. పాములవాని వేషంతో బాలనగరులు వచ్చిన ఎత్తు గడ ఎంతో ప్రశంసాపాత్రం, వాసవికూడ ఈసభలో సుఖా సీనురాలై యుండటం ఇప్పుడు మీరుకూడ చూస్తున్న విషయమే కదా? ఆమెను రాజుకిచ్చి కట్టడమా? లేక ఎదుర్కొని పోరాడి మరణించటమా? లేదా రాజశక్తికి తాళలేని ఈ యల్ప ప్రజా నీకం ఆత్మహత్య చేసుకొని చావడమా అన్న మూడు ముఖ్య విషయాలు ఈసభలోనే పరిష్కృతం కావాలి.

చంద్ర;- (లేచి) మిన్ను ముట్టుతున్న విష్ణువర్ధనుని అత్యాచారాలు అరికట్టడం మన వైశ్య సామంతుల కందరికే గాక తదితర సామంతులకు కూడా అవశ్య కర్తవ్యమే నంటాను.

౨వ సామ;- ఏమండోయి గోవిందగుప్తగారు! మహా శ్రేష్ఠంగా మాటాడుతున్నారే? ఇదిగో నే చెప్పేదేమిటంటే; మీరు నా మాటకూడ జాగ్రత్తగా వినాలి... అదుగో ఏమండోయ్! మీరు చెప్పిందీ, నే చెప్పేది ఒకటే అంటారా? ఏమండోయ్! నాకూ కాస్త తెలుసండోయ్!

చంద్ర;- ఏమిటీ; అసలు నీవు ఇప్పుడు చెప్పిందేమిటో, చెప్పదలచిందేమిటో నాకు తెలిసి చస్తేనా?

౨వ సామ;- అదిగదే నేను చెప్పటమూనూ; అదుగో ఏమండోయ్! మహా బాగా చెప్పారే! వాసవిని మహారాజుగారు పెళ్లాడితే మీ కేమంట? అదుగో ఏమండోయ్! నా కామాత్రం తెలియదనుకున్నారా? మాకూ మీకుమల్లె మంచి, పెద్ద, మర్యాద, అన్నీ తెలుసు. ఏమండోయ్! కాస్త ఆలోచించకర్లా? వాసవిని మహారాజు పెళ్లాడితే మన మంతా గర్వపడాలి. ఆ పెళ్లి చూట్టానికి యెంత జనం వస్తారన్నమాట! అదుగో ఏమండోయ్! ఆవిడ మహారాణి అయితే మనకు ఈర్ష్య ఎందుకండీ! అదుగో ఏమండోయ్! కాస్త నాకూ తెలుసు.

చంద్ర;- ఏమిటయ్యా! ఆ చెప్పేదేమిటో చెప్పక, మధ్య మధ్య ఏమండోయ్! అంటూ కేకలేస్తా రెవర్ని? నేను నీ ముందే ఉన్నానుగా? ఆ పిచ్చకేక లెందుకు మధ్య మధ్య.

౨వ సామ;- ఏమండోయ్! నాకూ తెలుసు కాస్త. మీరు చెప్పకర్లా.

(మిగతా వాళ్లు బిగ్గరగా నవ్వుతారు. ౨వ సామంతుడు తెల్లబోయి చొక్కా పైకి తీసుకొని కూర్చుంటాడు.)

(తెరలో జయ్ రమా రమణ గోవిందో హరి. ఇందిరా రమణ గోవిందో హరి, జయ్ సీతారామణ గోవిందో హరి, జయ్ సమస్త హరిదాసులకీ జయ్, పాండురంగ విఠల్‌కీ జై!.

భాస్క;- బాబూ! మీరంతా కూర్చోవాలి (వినరు) బాబూ! మీరంతా కూర్చోవాలి (వినరు) (భాస్కరాచార్యులు తనలో నవ్వుకొని చివరికిలా చెప్తాడు) బాబూ మీరంతా కూర్చోవాలి. దయచేసి వైశ్య సంఘానికి ఒక చక్కటి నిర్ణయం ఇవ్వాలి అని కోరుతున్నాను. (అంతా సర్దుకు కూర్చుంటారు)

(నారయ్య శెట్టి లేస్తాడు. ఇతని ముఖాన పెద్ద బర్రి పంగ నామాలు ఉంటాయి. అన్ని అవయవాలకు పెద్ద పెద్ద పంగనామాలుంటాయి.)

నార;-(లేచి) ఏమిటండీ బాబూ! మీ నిర్ణయాలు (కొంచెం రోషంతో)

భాస్క:- వాసవిని మనప్రభువు హరించటానికి ప్రయత్నం చేస్తున్నది మీకందరికి తెలిసిందేగా. ఆమెను రక్షించుకోవటంకూడా మీ కర్తవ్యమేకాదూ? మీరు వైశ్యశేఖరులేగా?

నార;- అవునండి. వాసవిని కాపాడుకోటానికి మేమంతా ఏడుకొండలకు ప్రయాణం కట్టాం. మీవంటి పెద్దమనుష్యులంతా మహారాణికాబోయే మా వాసవి మనసు వశంచేసుకొని బొమ్మలాట లాడిస్తుంటే ఈ ఘోరమంతా అలివేలుమంగమ్మ తల్లి మొగుడికి చెప్పుకుని జన్మజన్మాలకూ మీజాతి మాజాతి జోక్యం పెట్టుకోకుండా ఉండేటట్టుగా మా ఊసెత్తుకోకుండా ఉండేటట్టుగా వరం తెచ్చుకుందామనే బయలుదేరాం: తెలిసిందాండి. కలికాలంలో ఏడుకొండలవాడు ప్రత్యక్షదైవం. ఏమండీ అలా గుడ్లు మిటకరించి చూస్తారు! విష్ణువర్ధనమహారాజుగారికి పట్టపురాణీ అయి దాసదాసీలతో తులతూగుతూ ఉంటే మీరుమాసి ఓర్వలేకపోయారు. మీతమంతా నగంలా

అరికట్టడానికి మా వైష్ణవజాతి అంతా ప్రాణం పెట్టుతుంది తెలిసిందా?

పుండరీ:- (లేచి) ఛీఛీ! నీభావం నాకు బాగా నచ్చిందిరా బేటా! ఒప్పాం నీ బర్రెపంగనామాలకు, మెచ్చాం నీ పోలికలకు పొన్నకాయలాంటి పొట్టలో ఎందరు దేవుళ్ళుంటే అన్ని పంగ నామాలు పెట్టేశావన్నమాట. నెత్తిమీద ఒకపంగనామం పొట్టమీద ఒకపంగనామం, భుజాలమీద ఒక పంగనామం. అబ్బ ఇన్నిచోట్ల ఇందరుదేవుళ్లు కూర్చున్నారన్నమాటేం? అయితే నువ్వంతా దేవుడుమయమన్నమాట. ఇంతమంది దేవుళ్ళకు ఒకబొక్కలోంచి ఇంత పిండంవేస్తుంటే వాళ్ళంతా చాలక కొట్లాడుకుంటారా? ఇలా తరతరప్పువ వాదించు తున్నందుకు రాజుతరఫు మీబావతు వాళ్ళందరికి ఏమాత్రం ముట్టుతోందేమిటి? నీతి జాతిపడిలి పంగనామాలుపెట్టి ఏడు కొండలకు బయలుదేరతావా? పంగనామాలుపెట్టి తులసి దండలు తగిలించావుగా! పైగా రాజగోపాయం సంపాదించావు వేదాంతుల్లో వేదాంతివి, భక్తుల్లో భక్తుడివి, నాయకుల్లో నాయకుడివి! ఇక ఎన్నితప్పుడు కూతలుకూసినా, ఎన్ని కొంపలు తీసినా మన వెంట్రుకకదిపేవాడున్నాడా? భక్తులవేషం వేశావు. గొర్రెలమంద నీవెంట పడుతుంది. నువ్వు మఠాధిపతివి, పీఠాధిపతివి. ఇక ఏడుకొండలకువెళ్ళి తలతీయించు కొస్తావు. ఇక దానితో నీ తలకాయలేనిపనులు ఆశ్చర్యం కలిగించుతూ ఉంటాయి. (చొక్కాచేతులు పైకితీస్తూ) వాసవి రూపంలో అవతరించిన భారతమాతను, త్రింశత్కోటికంఠ కలకల నినాదిని, భూదేవతను, క్షమామూర్తిని, ఆ నీచుని చేత బడకుండా కాపాడటం ఈ పుండరీకాక్షుని కర్తవ్యం. నాకీ ప్రపంచంలో తండ్రిలేడు. తల్లిలేదు. నా సర్వస్వం వాసవియే తెలిసిందా?

నాగ:- నువ్వు ఎంత కక్కుకుంటే మాకేంపట్టోయ్! మేము వాసవిని క్షత్రియుడికి అప్పగించి వైశ్య జాత్యభ్యుదయం వాంఛించే మనుష్యులం, వైశ్యులంతా ఏకీభవించి వాసవిని రాజమహేంద్ర పురాధీశునికి పట్టపుమహిషిగాచేస్తే మా వైశ్యకుల కీర్తిచంద్రికలు నలుదెసల వ్యాపించుతవి. మహర్షుల్ని రాజుకింద తొత్తులని, పొట్టకూటికి చేరినవాళ్ళని, ఎన్నితూలనాడినా మేము ప్రభుత్వ పక్షం వదలిపెట్టం. ప్రభుత్వం ఏదిచేసినా ప్రజలమేలుకోసమే నని మా యాత్మవిశ్వాసం. నా పంగనామాలు కూడా అదే భావం వెల్లడిచేస్తున్నాయి. జీవుడు ప్రజలైతే ప్రభుత్వమే బ్రహ్మ. జీవబ్రహ్మైక్యం చేయుటమే జీవబ్రహ్మైక్య వేదాంతంలో ఉన్న ముఖ్యవిషయం.

విజయ:- (లేచి) శెభాష్! ఈబానిస హృదయానికితోడు వేదాంతం ఒక విశేషమున్నమాట. దౌర్భాగ్యుడా! కొంపకొంపా తిరిగే కుక్కలాగా డబ్బుసంపాదించినవాళ్ళ పక్కచేరి వాళ్ళెంత ఎంగిలి పచ్చడి పారేస్తే మహాప్రసాదంగా స్వీకరించి బుద్ధిజ్ఞానాలు విడిచి యజమానిదగ్గర తోకాడించే శునకంలాగా ముష్టికోసం నీచ ద్రవ్యంకోసం, నీవాసవిని, శివునే పెండ్లాడ తాననే పవిత్రకన్యను పౌరుషంమాలి ఎవడో నీచుని దౌర్జన్యానికి వెరచి అప్పగించుకోటం మనుష్య ధర్మమేనా? మీరంతా ఈసభలోనుండి పొండి. మీ యజమానిదగ్గరకుపోయి తోకాడించండి. జై శంకర్, వీరభద్ర, హనుమాన్.

హర:- పర్వతం శాస్త్రులుగారూ! మీరు లేచి ఈ అపబుద్ధి వెధవని మందలించరాదు? అలా చూస్తూ ఊరుకోకపోతే.

పర్వతం:- (లేచి) ఇంకా చెప్పేదేముంది? ఈ వెధవ నా కొడుకే, మాదిగ జట్టులో కలిసిపోయినాడు. వీణ్ణి నేను బహిష్కరించాను, సంఘం బహిష్కరించింది. నాకు పుట్టిన లక్షణం ఒక్కటిలేదు వీడికి.

విజయ:- నేనుకూడా మీకూ పుట్టినందుకే హాలోసుమని ఏడుస్తున్నాను.

పర్వతం:- మాటలు జాగ్రత్తగా రానీరా పుండాకోర్! నువ్వు ఇలా తయారౌతావనే నా ఆస్తిలో ఒక్క చిల్లిగవ్వైనా నీకు ముట్టకుండా సమస్త ఏర్పాటులు ముందే చేసుకున్నాను.

విజయ:- దరిద్రుల కొంపలు తీసి భోషాణంలో పెట్టి దాచిన వెండి చెంబుల్లో నాకు ఒక్క చెంబుకూడా అక్కర్లేదు. గట్లు గట్టి పోరంబోకులు చెక్కి అమాయకుల్ని మోసం చేసి పోగు పెట్టించుకొన్న మీ యకరాలలో నాకొక్క యకరం కూడా అవసరం లేదు.

చంద్ర:- ఈ నీచ శునకాలకు ఈ పవిత్ర సభలో స్థానం లేదు. వాళ్ళకు వచ్చినదారి పట్టమని ఆజ్ఞాపించటమైనది.

భాస్క:- (నారయ్యతో) అయ్యా! మీరంతా పెద్దవారు, తెలిసినవారు కూడ సభికుల భావానికి మీరు శుద్ధ వ్యతిరేకులు. మీరు మీ గృహాలకు పోవటం మంచిది. చంద్రశేఖరగుప్త ఇచ్చిన ఆజ్ఞను తిన్నగా పాలించండి. మీరు ప్రభుత్వ ప్రాపకం కోసం ప్రాకులాడుతూ బిరుదాంకితులు కావటానికి తీవ్ర కృషి చేసుకుంటున్న స్వార్థపరులు (గంభీరంగా) పాపం! మీరు మీ చంచల చిత్తానికి వశులైపోయినారు మీరంతా వైశ్య జాతిలో జన్మించి నప్పటికీ జాతి గౌరవం వర్జించి ధనాపేక్షతో వాసవి మానభంగానికి సిద్ధపడిన భీరువులు. మీకు మానావమానాలు గాని, గౌరవ మర్యాదలుగాని శూన్యమవటంవల్ల మీ వంటి వాళ్ళ రాక ఈ సభలో బహిష్కరింపబడింది. మీరంతా త్వరితంగా వెళ్ళిపోవాలని నేను కోరుతున్నాను.

నారయ్య:- అయితే మీరంతా కలిసి మమ్మల్ని బహిష్కరించారన్న మాట!

వాసవి:- పకపకా నవ్వటం, బుగ్గలు పూరించటం ఒక్కసారిగా జరిగే పరిణామం. అనంతంగా ఐశ్వర్య సంఘ చరిత్రలో మీ చర్యలు [illegible] ఉంటాయి. లాభాలు పొందుతూ ఉండాలి; [illegible] చూపుతూ ఉండాలి అనేవి ఒక్కసారిగా జరిగేపని కాదు [illegible] కోరేది వాసవి మాన రక్షణకాదు; వాసవి [illegible] కోరుతున్నారు. స్వసంఘభావంతో నాక మాన [illegible] భావంతో మీరు నైతిక మార్గాన్ని అన్వేషించుకోలేక పోయారు. భక్తుల వేషం ధరించి లోకాన్ని మోసం చేయటం ఉంతవ్యమైన దోషంకాదు. నేను అసిధారావ్రతం అవలంబించాను. నేను వరించిన నగరేశ్వరుని తప్ప మానవుని పెండ్లాడను. నా వ్యక్తిత్వాన్ని ఎదుర్కొటానికి ఇనుపకత్తులే కావు బ్రహ్మాస్త్రంకూడా వ్యర్థంకాక తప్పదు. మూర్ఖుడు నెత్తిపైకి వచ్చినప్పుడే తెలిసికుంటాడు. దూరదృష్టి చూడటానికి అతని శక్తి చాలదు. మూఢులు, పాషండులు, సంఘగౌరవ విధ్వంసకులు ఇప్పటికెందరు పుట్టలేదు? చావలేదు? ఈ అనంతమైన ప్రకృతి ఇప్పటికి ఇటువంటి పుట్టకొక్కులను ఎన్నింటిని కన్నది? ఎన్నిటి నిలయించింది? భావికాలంలో వాసవిని అనుసరించేవాళ్లు నాకు ఆత్మశాంతి ప్రదానం చేసినవాళ్లు అవుతారు. నా యాత్మకూడా అట్టివారి శ్రేయస్సును సర్వదా కోరుతుంది. మీరంతా ఆత్మ నాశనం చేసుకొన్న భీరువులు, పిరికిపందలు, క్షీణులైనవాళ్ళంతా నన్నే అనుసరిస్తున్నారు. సరే ఇంక మీరు పొండి. (కూర్చుంటుంది.)

నార:- నావిష్ణుః పృథివీపతేః అన్న పవిత్ర ఆర్యసిద్ధాంతాన్నే మీరంతా కాలత్రన్నేరుగా. భగవదాగ్రహంలో మీరంతా భస్మం అయిపోవుదురుగాక అని నేను శపిస్తున్నాను.

పురం:- "భగవదాగ్రహంలో" అనకోయి మిత్రమా. నీ యాగ్రి

హంలో లేదా నీరాజు అగ్నిహోంలో అని చెప్పు. మేమంతా అన్నిటికీ సిద్ధంగా ఉన్నాములే!

(రాజదూత ప్రవేశం భాస్కరాచార్యునికి ఉత్తరం ఇస్తాడు, అతడు గ్రహించి పఠించి కుసుమశ్రేష్ఠికి చూపుతాడు)

కుసు;- సరే! ప్రభుసందేశం చేరింది. ఆడినమాట తప్పితే రాజ క్రో ధాగ్నిలో వైశ్యులంతా భస్మంకావాలి అని మన ప్రభువు కోరు తున్నాడు.

నార;- సరే ఇక మేమంతా పోతాము. త్వరలో నిర్ణయించండి.

భాస్క;- (దూతతో) సరే ఈనిర్ణయం రేపు సాయంకాలానికి తెలప బడుతుంది అని మీ ప్రభువుకు మనవిచెయ్యి

(రాజదూత, నారయ్య మొదలైనవారంతా పోతారు.)

కుసు:- వైశ్య సోదరులారా! కర్తవ్యపథం నిర్ణయింప వలసిన బాధ్యత ఇప్పుడు మీమీదైన వుంది. మీరంతా ధీరత్వంతో పోరాడటానికి సర్వసంసిద్ధులై యున్నారని నాకు తెలుసు. ఎట్లైనా మీకుమరణం అనివార్యమే కాకతప్పదు (వాసవితో) అమ్మా వాసవి! నీ యభిప్రాయంకూడా వినటానికి సభ కుతూ హల పడుతోంది.

వాసవి:- (లేచి) భయభ్రాంతులైన మానవులంతా జాగ్రదవస్థకే "మర ణం" అనే నామకరణంచేశారు. మరణంఅంటే మీరు భావించే చావే అయినట్లయితే అది ఆత్మనాశనం అని చెప్పవలసి ఉం టుంది. నిద్రపోవటం, మేలుకొనటం, జన్మించటం, మరణించటం వంటివే. ఈ రెంటిలో దేనినిగూర్చిగాని భయ ముండకూడదు. మనంజన్మించడమే నిద్రపోవటం. మరణించడమే మేల్కొనడం. మేల్కొనేస్థితికి భయమెందుకు? ఈ రహస్యం తెలిసినవారు కూడా ఎంతో దుఃఖపడతారు. అది వారి యజ్ఞానమేనని

చెప్పాలి. మరణానికి భయపడటం, త్రాడును చూచి పామని భ్రమించటం అన్నమాట. భ్రాంతివల్ల మానవుడు త్రాడును పాము అని తలంచాడు, విశ్వసించాడు కూడాను. నిజంగా అక్కడ త్రాడే వున్నది పాములేదు. నా ఉద్దేశప్రకారం మీరు అంతా రాజుతో యుద్ధముచేసినా, మీరంతా పోవటమే కలుగుతుందికాని వాసవిని మీరు కాపాడలేరు. అది మీకు అసంభవం కూడాను. గనుక నేను ముందగ్ని ప్రవేశము చేస్తాను. తర్వాత రాజుకు నా బూడిద చూపి నా గుర్తు చెప్పండి. యుద్ధంచేయుట, చావటం యిక్కడ ముఖ్యవిషయం కాదు. వాసవి మానసంరక్షణం యిక్కడ ప్రధానవిషయం. దీనివల్ల వాసవి మానసంరక్షణ అవుతుంది, మీరంతా సుఖంగా వుండగల్గుతారు.

చంద్ర:- అమ్మా! నీవు చెప్పినదంతా నాకుగూడ యుక్తంగానే తోస్తుంది. చావటం ఎలాగూ తప్పనపుడు నీవు, మేము అంతా యుద్ధమేచేసి ఆ యుద్ధములో మరణించుదాం. అగ్నిలోపడి నీవు చస్తే రాజు తన ఆగ్రహాన్ని మాపై ప్రయోగించకుండా వదలుతాడా? అప్పుడైనా ఎలాగూ మేముకూడ చావవలసిందే అందుకే యుద్ధంచేసి మనమంతా చద్దామంటాను.

వాసవి:- ఇందుకై నేను చేసిన నిర్ణయం వినండి. నేను ఒక్కదానినే అగ్నిప్రవేశంచేస్తే మిగిలినవాళ్ళు కూడా రాజు క్రోధాగ్నిలో దగ్ధంకాక ఎలాగు తప్పదు. అందుకే నూటరెండు గోత్రాల వైశ్యులు బిడ్డలనుమాత్రం విడిచి దంపతులంతా అగ్నిప్రవేశం చేస్తే మిగిలిన బిడ్డలమీద రాజాగ్రహం ఏమిచేస్తుంది. ఆ పసికూనలను చంపి రాజు ఎవరిపై పగసాధించుకుంటాడు. కాబట్టి నూటరెండుగోత్రాల వైశ్యదంపతులు సిద్ధంకావాలని నా యాశయం. యుద్ధమెలాగూ చేయక తప్పనిస్థితిలో అల్ప

సంఖ్యాకులైన వైశ్యులు మరణించి వాసవిని రాజుకప్పగించటం కంటె నా నిర్ణయం ఉపయుక్తమైనదని నా భావం. పరిణామాల పైన రాజుకు కనికరం కూడా పుట్టవచ్చు.

చంద్ర:- ఇలా మగవాళ్ళు, ఆడవాళ్ళు అగ్నిప్రవేశం చేస్తే ముందు కాలం వాళ్ళంతా ఏమనుకొంటారు? వైశ్యులంతా పిరికిపందలై రాజును ఎదుర్కొనలేక ఆత్మహత్య చేసుకొని చచ్చారు అనే నింద వైశ్య సంఘం మీద మోపరా? అది మన అప్రతిష్ఠకు కారణం కాదా! మనపోయినా మన కారణంగా, మన అనాలోచన కారణంగా, మన ముందు సంతతివారికి ఎంత తలవంపుగా ఉంటుందో ఊహించావా? వాసవీసోదరా?

భాస్క:- అది నీ పిచ్చి అభిప్రాయం యువకుడా! చావసిద్ధపడినవాడు ఎట్లైనా చావగలడుగదా! ఈ మాత్రానికే వారి నిష్కళంక వీరత్వాన్ని శంకించే పిరికిపందలతో మనకేమిపని? మనం చచ్చినా బ్రతికినా ఆదర్శంగా ఉండాలి. మోసపోలేని చావును ఆత్మహత్యకు భేదం ఏమిటి? అగ్నిప్రవేశం చేయగలిగిన మహాధీరుని ఏ మూర్ఖాత్ముడు పిరికిపందయని శంకిస్తాడు? అయినా అట్టి నరపశువులకోసం మానవుడు బ్రతుకకూడదు. చావకూడదు. తెలిసిందా.

వాసవి:- సోదరా! నీవు యుద్ధంచేసి హతుడవై నీ సోదరి వాసవిని రాజుకు అప్పగించటంకంటె వేరుపాయం నీకుంటుందా? అట్టి స్థితిలో గురూపదేశం సార్థకం చేయుటం నీవిధి కాదా నాయనా!

చంద్ర:- (యోచించి) పెద్దల నిర్ణయం నాకంగీకారమే అయితే ఇందుకై 102 గోత్రాల వైశ్యులకు ఆహ్వానాలు పంపండి. జయ్ వాసవీకన్యకా పరమేశ్వరికి జయ్ (అంతా అంటారు)

వాస:- ప్రియయువకులారా! విజయసాధన కవచయుక్తులై యుండండి. పరమేశ్వరి మీకాత్మశాంతి కలుగజేసి మీ సంతతివారికి ఆయురారోగ్యైశ్వర్యాలను అనుగ్రహించుగాక. భక్తి తత్త్వాన్ని, మానవసేవనూ, ప్రత్యక్ష ఫలదాయకం చేయడానికి వచ్చిన వాసవి కార్తీక శుద్ధ త్రయోదశి, బుధవారంనాడు ఇహలోకానుభవం చాలించి భౌతికదేహ త్యాగంతో బాటు దివ్య దేహాన్ని ధరించబోతున్నది.

అంతా:- జయ్. వాసవీ కన్యకాపరమేశ్వరికి జయ్.

పదవ రంగం సమాప్తం.

వాసవీ కన్యక

పదకొండవ రంగం

(బ్రహ్మానందగుప్త గృహం. భార్యతో ఆలోచనాసీనుడు)

బ్రహ్మ:- "నానాటికి తీసికట్టు నాగంభొట్లు" అన్నారు పెద్దలు. ఇలా తలా తోకాలేని సంసారాన్ని ఎలా ఏలటం? మనకు బిడ్డలు కలిసివచ్చినట్టు డబ్బులు కలిసివస్తే ఎంతబాగుంటుంది. పుట్టే బిడ్డలు పుట్టటం, చచ్చేబిడ్డలు చావటం ఇదేం ధర్మసత్రం అనుకున్నారా? ఇలా పూటపూటకు పిండం వెదకటం ఎంత కాలం? ఒకనాడా రెన్నాళ్ళా పాతికేళ్ళనుంచి ఒకటేబాధ, కొంపనిండా ఒకటేరొద! ఒకవంక కొంపచుట్టూ తిరిగే అప్పులాళ్ళు, ప్రతివీధిలోంచి నెత్తిన ముసుగేసుకు పారిపోవటమేగా మనబతుకు. అబ్బబ్బ! ఈపిల్లముండాకొడుకులను అజీర్తిరోగం పుట్టుకొచ్చినా బాగుండును. రోజురోజుకు ఆకళ్లుపెరిగి కోళ్లు మింగే స్థితికి తయారౌతున్నారురాబాబూ! ఇహ ఇంటిదాని మోత చెప్పనే అక్కర్లేదు. అబ్బబ్బ! ఇంటామోతే, బయటా మోతే, ఈమోతతో చెవులు గింగుర్లెత్తిపోతున్నాయి. నాగమణీ! ఏమిటి ఆలోచిస్తున్నావు.

నాగ:- కలిసిబాటులేందే మీరేంచేస్తారని.

బ్రహ్మ:- అదేమిటేవ్! అలా అంటావు. కలిసిబాటు ఊరుమొత్తం మీద మనకు కాకపోతే మరెవడికి? ఈ గావుకు బావుకుమనే సంసారం అంతా కలిసిబాటు కాదూ? ఈ గొడ్డుపాలు పోసి బిడ్డల్ని పెంచుకోటం కలిసిబాటుకాదూ? నేడోరేపో మళ్ళీ కంటానికి సిద్ధంగావున్నావు. ఇదంతా కలిసిబాటుగాదూ? గాలికిపుట్టే సంతానమంతా గోలెత్తి ఏడుస్తుంటే, ఆడుగో

నొప్పి ఇదుగోనొప్పి అంటూ నువ్వు బుజాలుపీకుతుంటే, అప్పులాళ్ళంతా యములాళ్ళలాగ తిరుగుతుంటే, కడుపునొప్పి, కాలునొప్పి, కంటినొప్పి, తొంటినొప్పి, నన్ను పీక్కుతింటుంటే నాకేలోకి తిన్నగా రావటంలేదు పీకిపారేస్తామని అధికారులు గుర్జెళ్ళుచేస్తుంటే, నువ్వూ నేనూ, నేనూ పిల్లలూ, పిల్లలూ నువ్వూ కొట్టుకుచస్తుంటే రోగాలువచ్చి కొంపలో మూలుగుతూ ఏడుస్తుంటే, ఎత్తులువేసి శత్రువుల్ని తప్పుకుంటూ తామరాకులో నీళ్ళలాగు సంసారం ఈడ్చుకొచ్చేమగాడు మొనగాడు కాకపోతే కడంవాడంటావా? అన్నట్టు ఈపూటకు బియ్యం ఉన్నాయా?

నాగ:- అదిచెప్పటానికే ఇలావచ్చాను. అబ్బ! నాకు వచ్చేనొప్పి పోయేనొప్పీను. అబ్బ! రవంత పచ్చిడైనా తేకూడదూ?

బ్రహ్మ:- పచ్చిడి! (చప్పరించి) చప్పుడుచేయకుండా పడుకో. రాను రాను ప్రపంచం అంటే రోతపుట్టుకొస్తోంది.

నాగ:- (బాధతో) అయ్యో! నాకు నొప్పులొచ్చేట్టుందండి. అబ్బ ఏంచెయ్యాలో? పెద్దవాడింటిదగ్గరలేడు. ఎక్కడున్నా బియ్యం బదులు తెమ్మని పంపాను. వాడింకా రాలేదు. నాకు చూస్తె నొప్పులు పెరుగుతున్నాయి దేవుడా! ఏంచేయగలవాడోగదా! ఈసంసారం. రాముడు, కనకం, కంచంపట్టుకొని వాపోరుడు ఏడుస్తున్నారు. ఏమండీ! ఇవి వాతం నొప్పులేమో కాస్త వైద్యుణ్ణి పిలుచుకొద్దురూ?

బ్రహ్మ:- చచ్చాం! వైద్యుడెక్కడనుంచొస్తాడు? మనకొకనాడైనా ఆయనకు ఒక కాసియివ్వటం ఆచారముంటేగా? అయినా ఏంమందులు ఏంలోకం, నీవెఱ్ఱిగాని. "శతశ్లోకేన పండితః" అన్నట్లు ప్రతివాడూ వైద్యుడేగా మనవూళ్లో! పాపం వాళ్ళకు రోగం పెంచటం బాగానేతెలుసు. తిప్పుకోవటమే చేతకాని

పని. మృతసంజీవని మందులు వేయకుండా పోవాలంటారు. వెలి
లితే కటుకరోహిణి కషాయం. కదిలితే రాజా మకరధ్వజసిద్ధ
సర్వరోగాలకు సిద్ధౌషధం తెలిసినమనుష్యుల్లో ముఖ్యుం. కాకపోతే
పిళ్ళల్లో గుణగుణాలను చేసినవాడెవడు? మహానాయకులకు
వాళ్ళ మందులు తేనా నమ్మాయిగా! ఆయుర్వేదం నుంచే
బతుకుతారు. లేనివాళ్లు వస్తారు అప్పుడు నాబిడాలయ్య కద
బడి సింధూరభూషణం కుప్పె ఒకటి, కటుకరోహిణి కాకాయి
కటి, ఇచ్చిపోతానన్నాను. అవి చేసినావా?

నాగ;- (కడుపుపట్టుకొని) ఉబ్బో! నొప్పండి (పడుకుంటాడి) అయ్యో
మంత్రసాన్ని పిలుచుకురండి. అబ్బ......బాధ...

బ్రహ్మ;- అయిందీ ఆదికూడా సాగిందన్నమాట. ఈ సమయంలోనే
అప్పలాఖ్యకూడా వస్తేబాగుంటుంది. కొంపలో బియ్యంలేవు.
కట్టెలులేవు. పెండ్లానికి నొప్పులు, పిల్లసన్యాసుల ఏడుపులు,
(అని నిట్టూర్పు విడచి) అంతా బాగానే ఉంది, (గొణుగులో)
సరే మంచం వేస్తానరా పడుకోదువుగాని, పిల్లల గోల
మిటో చూసి మంత్రసానికోసం వెళ్ళొస్తా (వెళ్ళిపోతాడు)

(పర్వతంశాస్త్రిలు. నారయ్యాగుప్త ప్రవేశిస్తారు.)

[నారయ్యాకు పంగనామాలుంటాయి. తులసిపూసలు. పర్వతం
శాస్త్రిలుకు అన్ని అంగాలకు గంధం, తిలకం, నొసటివి కుంకుమ
బొట్టు ఉంటుంది.]

పర్వ;- "సర్వేజనాః కాంచనమాశ్రయన్తే" అన్నారు మహాత్ములంతవారే
విన్నావా నారయ్యాగుప్తా! డబ్బులేనివాడు డుబ్బుకు కొరగా
డనుకో. డబ్బుఉంటే సర్వంఉన్నట్లేగా? 'అష్టైశ్వర్యాగు సంచులు
అవుచన్నలోనే ఉన్నా' యన్నట్లు ఒకట- డబ్బుంటే కొండమీద
కోతి దిగిరాదూ?

నారా:- అసలు శఖ్యాలోనే దేవుడున్నాడు కాదంటి. డబ్బులేనిదే...
(తలతిప్పకుండా చేతులు వెల్లకిలేసి చప్పరిస్తాడు)

పర్వ:- కానా! నా కొంకముందా కొడుకు యాదవకులానికి ముసలం పుట్టుకొచ్చినట్లు పుట్టుకొచ్చాడు ఎక్కడపడితే అక్కడ నాకు ఎదురవుతున్నాడు సిద్ధం. నిజానికి మనం ద్రవ్యార్జన కోసం కొన్ని పనులు చేశాం (బిగ్గరగా) అదంతా ఎవడికోసమంట? లోకుల కొంపలు తీశానంటాడు. కొం ప లు తీయడమంటే ఏమిటి? ఎవడి కొంపైనా పీకి పందిరేశామా? వాడి అవసరానికి ధనసహాయం చేసినందుకుగాను కొంతవడ్డీ దానికి జోడించాం. దాన్ని అసలుతో యివాలన్నారు. కట్టుకోమన్నాం. తప్పేముంది. కట్టకపోతే కొంపవేలం అన్నాం. అంతేగా. దీనికి కొంపలు తీయటమేమిటి? పిళ్ళగోల తగలెయ్య.

నారా:- అవును. వాడన్నిటికీ ఒప్పుకు నేగా, "ఎప్పుడు అడిగితే అప్పుడు యివ్వగలవాడను" అని రాసిచ్చాడు? పైగా అవసరంలో క్రీతన కొంప మీదేసిన తాకట్టుకూడా పెట్టాడు.

పర్వ:- అదీసంగతి! నువ్వు నూకేళ్లూ బతికేటట్టున్నావ్! అందాకా ఎందుకూ! ఈ బతిహోన్మనందంగాడూ కొంపతాకట్టుపెట్టి రెండు వేల రూపాయలు మనదగ్గరనుంచి సంగ్రహించాడు. అయితే చాలవరకు తీర్చివేశాడనుకో. ఇంకా యాభై రూపాయలు ఇవ్వాలి. దీనికోసం కాలుకాలిన పిల్లిలాగా వీడి కొంపచుట్టూ తిరగలేకచస్తున్నా. ప్రొద్దునలేవటం వైశ్వదేవంచేయటం తదనంతరం భగవద్గీత పారాయణ, తరవాత ఆత్మనివేదనా, భోజనం. ఇప్పటివరకూ కాలంఅంతా భగవత్ కైంకర్యానికేగదా సరిపోయింది? ఇహా యిప్పటినుంచీ వీడి వెధవబాకీకోసం తిరగటమే సరిపోతుంది. ఇదుగో పెళ్లాం కడుపుతో ఉందని, సింధూర

భూషణంకుప్పి కొన్నానని ఇదుగో బిడ్డనొప్పులు వస్తున్నాయని వంకలు పెట్టడం, తప్పించుకోటం. ఆనంబివాలయ్యా ఒకటే కాకిగోల. ఇందాక మర్రిచెట్టుక్రింద...... పెద్దకొడుక్కు-సన్నిపాతజ్వరం కుదిర్చితే మెచ్చి మేకతోలు కప్పుతానన్నాట్ట. వాడు కొంపకొస్తే (పకపకనవ్వి) కొంపలోఉండే ఏ భోషాణం చాటునో నక్కి- వెధవదార్భాగ్యుడు, కొంపలో లేడనిపిస్తాను. వాడెట్లాచస్తే మనకెందుకు, ఇవ్వాళ డబ్బు చేతిలో వేసుకునే వీడికొంప కదులుతా. చూస్తావుగా నా తమాషా! (పారజూచి) అదుగో వస్తున్నాడల్లే ఉంది. పద.

(తేలుకుట్టినబాధతో బ్రహ్మానందం ప్రవేశం.)

బ్రహ్మం:- అబ్బ! ఈ మృతనష్టపు తేళ్ళన్నీ దరిద్రులకోసమే పుట్టినాయి కాబోలు. కడుపులో ఆకలిమంటతో హోరున ఏడుస్తూ, తిగాలుపడి కూర్చుంటే, పెళ్ళాం ప్రసవవేదన వెంటపడింది. మంత్రసాని కొంపకుపోతుంటే... అబ్బబ్బ ఏమి బాధ! ఇది పైకెక్కుతోందిరా దేవుడా! ఊం శ్శ్యా అయ్యో! (ఏడుస్తాడు) ఈ దేవుడున్నాడంటూ చచ్చేవాళ్ళంతా చూచిచెప్పేమాటేనా అబ్బ! దరిద్రునికి మందెవరిస్తారు! ఆకలిమంటలో అలమటించిపోయి పైప్రాణాలు పైన పోతుంటే ఇందులో వృశ్చికబాధ ఒకటా? అబ్బా! ఏంచేస్తే బాగుంటుంది?

పర్వతం:- (కూర్చుండి) ఒక్కపని చేస్తావూ?

బ్రహ్మం:- అదెవరు?

పర్వతం:- నేనేమీ ఆడదాన్నికాదు "అదీ" అంటూ పలకరించటానికి మొగాణ్ణి కనబట్టంలా? ఇదో దురభ్యాసం ప్రతివాడికీను (నారయ్యతో) ఎవడినైనా పిలుస్తామా వెంటనే "ఎవరది" అంటూ ఓ సింహగర్జన చేస్తాడు ఇంట్లోంది

నాగ;- ఆఁ అంటే అనో దర్జా తెలిసి, తెలియకకాదు. అలా అంటే అది ఆయన హోదాను తెలియజేస్తుందన్నమాట.

పర్వతం;- ఆఁ దర్జా! ఇక్కడో చూస్తున్నావుగా. అయ్యదర్జా చూడవే అదిగో అవి జాకీలవాళ్ళు వస్తే తేలునాటకం ఆడుతున్నారు.

... తేలునాటకం ...

నాగ;- తానుండేది వాలిగుంటపట్టు. కలిసేది మిద్దెలూ మేడలూ అని

పర్వతం:- ఉడతకేలరా ఊళ్ళోవార్తలని.

బ్రహ్మ;- గొడ్డుపోతుకేమి తెలుస్తుందిరా బిడ్డనొప్పులన్నారు. నీవు బిడ్డలను కన్నావా? ఈనారయ్య ఒకడు తయారయ్యాడు నీకు తోడు ఓగొడ్డుబోతు. వాడికేం పిల్లాజెల్లా. దేవాలయమంత కొంపకట్టాడు. ఒక్కమొగుడు పెళ్ళాయూను. అజీర్తిరోగంతో చస్తున్నాడు. మీకు సిగ్గులేదు. మోడుల్లాగా సిద్ధపడ్డారు. ఇంతమంది పిల్లాజెల్లాతో దారిద్ర్యబాధ అనుభవిస్తూ మీవంటి కసాయివాళ్ళదగ్గర అప్పులుతెచ్చి తీర్చుకోలేక, కొంపాగోడూ లేక, ఎండల్లో వానల్లో, తడుస్తూ ఎండుతూ, తినతిండి, కట్ట గుడ్డా లేక అల్లాడిపోతుంటే హృదయం ఉండనక్కర్లా? ఈ కొంపలుతీసిన డబ్బంతా రేపు పాడిమీద వేసుకు కట్టికెళతారా మీరు? నీ డబ్బెవడికి కావాలంటాను. కొంచెం కష్టం సుఖం చూడనక్కర్లా?

(తెరలో) ఏమండోయి గుప్తగారూ! తలుపు

బ్రహ్మ;- ఆఁ ఎవరది వస్తున్నా. (పోతాడు)

(పెండ్లి పెద్దతో గుప్త ప్రవేశం)

పెండ్లి పె:- శ్రీరాములు గుప్తగారికి మీ పిల్ల నచ్చిందట. విద్యా బుద్ధులు పిల్లవాడితల్లికి నచ్చాయట. కాకపోతే కట్నం విషయంలో మీరంత పట్టుపట్టకూడదు అని చెప్పుతున్నారు.

బ్రహ్మ:-(తేలుబాధ మళ్లీ హెచ్చింది) (కుట్టినచోట పట్టుకొని) అబ్బా ఏమిబాధ నల్లతేలు, కట్లంతేలు, కాకితేలు, మూడుతేళ్ళు ఒక్కసారే కుట్టినాయి. (విసుగుతో) మీరంతా పొండి నా దగ్గర డబ్బూలేదు దస్కం లేదు. మీసంబంధం నాకక్కర లేదన్నానని మీరు వెళ్ళిచెప్పండి. పొండి.

పర్వత:- గుప్తా! మరి మనబాకీమాటేమి చెప్పావోయి

బ్రహ్మ:- ఇంకా మీబాకీ తాలూకు యాభైరూపాయలు మాత్రం నిలిచి వుంది. కసాయిగుండెతో ఇప్పటివాకా వసూలుచేశావు నీ ప్రయోజకత్వంతో నాబాకీ వసూలు చేశాననుకుంటున్నావా? నా నీతి నీకు వసూలు చేసిపెట్టింది. కైలాస్ ఇప్పటికి శెలవు తీసుకో, నీబాకీ త్వరలోనే వసూలుచేసి పంపతాలే. నడవండి. ఆచారాలు. అత్యాచారాలు, కాకుల్ని కొట్టటం గద్దలకెయ్యటం. ఇంత తేరగావచ్చిన నెయ్యి నిప్పుల్లో పొయ్యటం అగ్నిహోత్రుడు మెచ్చాడంటూ దప్పుకొట్టుకోటం, కసాయివాడికి మించిన కాఠిన్యం, హద్దులుమీరిన లోభత్వం దేవుడు దేవుడంటూ మొరగటం, ఏం బ్రాహ్మణీకం?

పర్వతం;- దేవుణ్ణి చాటేసుకొని మేము డబ్బు సంపాదిస్తుంటే మీరు మాత్రం సంఘం, సంస్కారం, దేశసౌభాగ్యం అంటూ ఇప్పటికెంత డబ్బుకాజేశారు? పెత్తనాలుకొట్టుతూ మీరు సంపాదిస్తుంటే దేవుడుపేరు చెప్పుకు మేం బ్రతుకుతున్నాం. అసలు నీవాలకం అంతా చూస్తే నాకొడుకు ఉపదేశాలన్నీ నీకు పట్టినాయిలాగ ఉందే?

బ్రహ్మ;- పామునోటిలో విషంపుట్టింది, నెత్తిమీద మణిపుట్టింది. రెంటికీ ధర్మం ఒకటేనంటారా? పొండి. మీరంతా బ్రాహ్మణీకం గలవారు.

పద్మ:- నువ్వు నాకొడుకును మెచ్చుకుంటున్నావు. వాడు కులం చెడ్డ బ్రాహ్మణత్వం వాడికి మీవాళ్ళంతా అంటగట్టుతూనే ఉన్నారట. ఆ దౌర్భాగ్యుడు గోలపెడుతూనే ఉన్నాడు, నేను మాట్లా లేదనుకున్నావా?

బ్రహ్మ:- వైదిక ధర్మాన్ని చక్కగా పాలించే మహానుభావుల్ని కూడా భేదదృష్టితో చూచేవాళ్ళంతా మీలాగానే నశింపక మానుతారా? నీ బాపతు, నీవు చెప్పే బాపతూ రెండూ రూపు మాసిననాడే భారతవర్షం పునీతం అవుతుంది. కులమత ద్వేషాలతో భారతవర్షాన్ని దగ్ధం చేసే కౌరవిదయ్యాలను రూపు మాపటానికే వాసవీ కన్యక జన్మించింది తెలుసా? ఆతల్లి మానవ హృదయంలో సంస్కారం తేవటానికే బ్రహ్మచర్యం పూనింది. మీ ఛాందసుల్లాగానే మదోన్మత్తుడైన రాజుకూడా దగ్ధం కాకపోతాడా? అబ్బ తలబాధ... తలబాధ... నేనిక బ్రతుకను.

తెరలో—నాన్నా! అమ్మ పడిపోయింది పరిగెత్తుకురా

బ్రహ్మ:- అబ్బ! ఏమి నాఖర్మ! (పోతాను)

(తెర వాలుతుంది.)

(పదకొండవ రంగము సమాప్తము)

వాసవీ కన్యక

పన్నెండవ రంగం

(విష్ణువర్ధన మహారాజు గృహము. రాజు ఆసీనుడై ఉంటాడు. పుండరీకాక్షుడు ఎదురుగా కుర్చీపై ఆసీనుడై ఉంటాడు)

విష్ణు:- ఏమోయ్! ఇంతకూ కుసుమగుప్తుడు మా శాసనాన్ని ధిక్కరించటానికి సిద్ధంగా ఉన్నాడన్నమాటేగా?

పుండ:- ఆయన ఉల్లంఘించాడనుకోండి. పోనీ మీరు మీ రాజధర్మాన్ని గుర్తించితే చాలదూ! ఇదేనా మీ రాజరికం? కన్యలకు పెండ్లిండ్లు చేయించి వారి బాధ్యతలన్నీ వహించవలసి ఉండగా ఎదుటి కన్యలను హరించే బుద్ధి మీకే వచ్చిందేమో! ఈకాలంలో, కంచే చేను మేస్తోంది లెండి.

రాజు:- ఏయ్! ముసలివాడా కొంచెం మాటలు జాగ్రత్తగా రానీ, నీవు ఎవరిముందు మాట్లాడుతున్నావో తెలుసా? ప్రతిజ్ఞాభంగం చేసినపాపి, చండాలుడు, వాణ్ణి నీవు సమర్థిస్తావా? ఇట్టి నీచుల్ని శిక్షించవలసిన బాధ్యత నాది. రాజశాసనం త్రాచుపాము. ఆ చండాలునికి చరమం ఒలిపిస్తాను. అధమవైశ్యజాతి. వాసవికి నాతో పెండ్లి చేసేవిషయంలో జాతికి జాతి ఏకమైంది. జాతిలో ప్రతిబాలుడూ నాకొక త్రాచుపామైనాడు. ఈవివాహమే జరుగకపోనీ చూస్తాను. వీరిశౌర్యం ఎందాకా ఉందో? నాతో అబద్ధమా? ఈజాతి నూటరెండు గోత్రాలవాళ్ళు గుసు గుసు గుంపుగా ఆడి తీర్మానించింది ఇదా? రాజును గాడిద చేస్తారా? వాసవి మీద ఉండే మక్కువకొద్దీ నిన్ను వదిలాను. జాగ్రత్తగా బ్రతుకు పో! ఆ భాస్కరాచార్యుడు బ్రహ్మజ్ఞాన సంపన్నుడనుకున్నాను; ఇలా వంచన చేస్తాడా? మసిపూసి

మారేడుకాయ చేస్తాడా? వాడు నన్ను తప్పించుకొని ఎక్క-డికి పోతాడూ! బ్రహ్మజ్ఞానమట బ్రహ్మజ్ఞానం...

పుండ:- బ్రహ్మజ్ఞానం అంటే... దేశంలో ఉండే కన్యలను ఎత్తుకొచ్చి రాజుకిచ్చుకోటమాండీ?......అహాఁ నాకు తెలియక అడుగుతున్నానులెండి.

రాజు:- నిన్నిప్పటికొకసారి క్షమించాను. నా రాజధర్మానికికూడా కొంత హద్దున్నది.

పుండ:- అలాగే నా సహనశక్తికికూడా కొంత హద్దుందండి రాజుగారు! మీరు వాసవిలాంటి కన్యలను ఎందరినో కన్నారు. కూతురులాగా ప్రేమించవలసిన వాసవిని కామంతో వక్రంగా చూస్తారా? ఏమండీ రాజుగారూ?

రాజు:- (భావంమార్చి) వత్సా! అదేమిటోగాని నీవు ఎన్నిచెప్పినా వాసవిలేందే నేను బ్రతుకలేను. నా హృదయరాజ్యానికి ఆమె రాణీ అయిపోయింది. మీ వైశ్యులందరికీ ఇంతపట్టు ఎందుకూ? నేనేం వివాహితురాలను బలాత్కరించటమా ఇది? నాలో ఏమైనా తప్పులుంటే క్షమించి వచ్చి నన్నాలింగనంచేసి పుణ్యం కట్టుకోమన్నానని మీ వాసవికి మరీమరీ చెప్పాదూ! మామగారికి నా వందన సహస్రాలని చెప్పు. భాస్కరాచార్యులు నిజానికి బ్రహ్మజ్ఞాన సంపన్నులు.

పుండ:- అసలీ దండకమంతా ఏమిటి? మీకేమైనా మతిపోయిందా రాజుగారూ? వాసవి మానవుణ్ణే పెండ్లాడనని చెప్తుంటే నీవేమిటో మామగారు, పెళ్ళాంగారు అంటూ పాటలు సాగించావేమిటి?

(విదూషకుడు ప్రవేశం)

విదూ:- మిత్రమా! సొగసులు ఆడవాళ్ళను వశంచేసుకునే (నస్యంపీల్చి)

మూలోపాయం తెలియలేదు. మగవాడిలో పసఉండాలిగాని అది అరుంధతిగాని దాని తలదన్నిందిగానీ...

రాజు;- అదేమిటో తెలవిద్దూ మిత్రమా!

విదూ;- అదెంతలే! ఆడవాళ్ళకు నగలంటే మహాసరదా ఆ ఉపాయం కూడా ప్రయోగించి చూస్తావా? రాజు తలచుకుంటే దెబ్బలకు కొదువా? ఊఁ కానీ...

పుండ;- ఊఁ మీ ఇష్టంవచ్చిన ఉపాయాలు పన్నండి. ఆమెను ఒప్పించండి. ఊరకే అనవసరంగా మాజాతి ఏమిటో తీర్మానించిందని మా అందరిమీద పడేస్తారెందుకు మీరంతా? వాసవి హృదయం మార్చటానికి మీ ఉపాయం కొంత అనుకూలంగానే ఉంది. అయితే కార్తీక శుద్ధ త్రయోదశి బుధవారం ఆమె ఒక గొప్పవ్రతం చేయబోతోంది. ప్రస్తుతం ఆమెచిత్తం చాలా చికాకులో ఉంది. వ్రతసమాప్తి అయితేనేగాని మీ రాణి హృదయం వశపరచుకోలేకపోతారు. అబ్బ! ఆనాడు గొప్పగొప్ప గోదానాలు, భూదానాలు, హిరణ్యదానాలు, హోమాలు, అగ్నిజ్వాలలు, ఆకాశాన్ని అంటే మంటలు మంత్రాలు, అబ్బ ఆవిడ మహా హడావుడిలో ఉంటుందిలెండి. పగలు నాలుగోజాము దాటేసరికి మీరే అక్కడికి స్వయంగా దయచేస్తే మీ కోరికమర్యాదలకు లోటుండదు. అంతా చస్తాం. పొరపాటు పొరపాటు... చూస్తాం కద్దూరా.

రాజు;- యువకుడా! నీనోటివెంట అశుభవాక్యాలు వస్తున్నాయి ఏమి హేతువో!

పుండ;- ఈశ్వరాజ్ఞ అదేమిటో నోటజారివచ్చింది. సరే.

విదూ;- అవునులే. ఈ ఆడవాళ్లకు వ్రతంపిచ్చి, నగలపిచ్చి మహాజాస్తి ఆ పిచ్చి తగితేనేగాని (నిష్క్రమం)

రాజు:- సరే! నీఉపాయం మహాసక్కగానుంది. బుధవారం సాయంత్రం వేళ మారువేషంలో పండేటిలాగావస్తా కుమారా! నిన్ని నాటినుంచి నా యాంతరంగికుల్లో కలుపుకున్నా.

విదూ:- నీటిలో మునిగేవాడికి గడ్డిపరకకూడా ఆధారంగా కనబడుతుంది మనపని అలానే ఉంది. ఎవడు ఏదిచెప్పితే అదే మనకు వేదం.

పుండ:- ఇక నే పోయివస్తా (పోతాడు)

విదూ:- ఇంత వెఱ్ఱిబాగులవాడితో ఎలా? శత్రుపక్షంవాడు నీకు అంతరంగికుడా! వానికి రహస్యమంతా చెప్పివేయుటమే? సరే కాని, ఏంజరుగుతుందో చూద్దాం.

రాజు:- పోదామా?

విదూ:- అవశ్యం (ఉభయులు పోతారు)

(తెరపడుతుంది.)

పన్నెండవ రంగం సమాప్తం.

వాసవీ కన్యక

పదమూడవ రంగము

[బ్రహ్మానందగుప్త గృహము. వాసవి, భాస్కరాచార్యులు, బ్రహ్మానందగుప్త ఉంటారు.]

భాస్కర;- మానవ జీవితం ఎంతచిన్నదో అంత పెద్దదికూడాను, అనంతమైన జీవితం హద్దుకు లోబడింది. నటుడు తన్నుమరచిగదా అభినయిస్తూ ఉంటాడు. అలాంటి తన్మయత్వంలోనేకాదూ నటన కుదురుతుంది. (గుప్తతో) నీభార్యకూడ ఈ మానవ లోకంలో నటించటం పూర్తిచేసింది. సత్యం ఇప్పుడామెకు గోచరించింది. ఆత్మజ్ఞానానికి చాలింది మరొకటుందా?

బ్రహ్మ:- ఆచార్యా! నేనందుకు విచారించటంలేదు. పుట్టినవాళ్ళంతా ఏదో ఒకనాడు చావలసిందేగా? ఏనాడో ఉండేది ఈనాడే రావటం మరీమంచిది. కాని... నా స్వధర్మం పూర్తిచేయకుండానే ఈఘోరం జరగటం నా సంతాపానికి కారణం అవుతోంది.

వాసవి;- ఏమిటా స్వధర్మం ?

బ్రహ్మ;- వాసవీ! (దుఃఖంతో) ఈడువచ్చినకన్య ఇంటపడివుంటే ఆ తండ్రికి ఎంతబాధ కలుగజేస్తుందో నీకేమి తెలుసునమ్మా!

[తెరలో] నాన్నా! నాన్నా! (దుఃఖోద్వేగముతో)

భాస్కర;- ఎవరమ్మా నీవు?

[శీలవతి ప్రవేశం]

శీల – (దుఃఖంతో తండ్రిని కౌగలించుకొని) నాన్నా! నాన్నా (తండ్రి కాళ్ళపై పడి ఏడుస్తుంది.) అమ్మతో పాటు నీవుకూడా నన్ను వదిలిపోతే నాకు దిక్కేమిటి? ఇక మనం ఎప్పుడూ కలిసికోము కదా? అమ్మతో పాటు నీవూ వెళ్తున్నావా? నీవు వీరధర్మం పాటిస్తే నాకు కలిగే నష్టమేగాని నా గతి ఏమిటి? బిడ్డలందరినీ వదలి పెద్దలందరూ మీరు అగ్నిప్రవేశం చేస్తే మా బిడ్డల గతి ఏమిటి? మమ్మల్నికూడా అగ్నిప్రవేశానికి అనుమతించు నాన్నా! ఈ పాడు ప్రపంచంలో ఎక్కడ చూసినా స్వధర్మం లేక స్వార్థంతో కుళ్ళిపోయిన ప్రపంచంలో మమ్మల్ని రక్షిస్తారా? ఈ నీచ ప్రపంచ నివాసం కంటే అగ్నిప్రవేశం ఆనందదాయకం కాదా (దుఃఖం) నాన్నా నాగతి ఏంచెప్పావు? అమ్మ పోయేటప్పటికే ఇల్లంతా బోసిపోతోంది. ఇక నీవు పోతే మా బిడ్డల హృదయాలు ఎలా ఉంటాయో కొంచెం ఊహించు నాన్నా (వాసవితో) అమ్మా వాసవీ, నాకుకూడా అగ్నిప్రవేశానికి అనుమతించు తల్లీ! మీరంతా వీరత్వంతో స్వధర్మం కోసం వీరస్వర్గానికి పోతున్నారు. నన్నుకూడా వెంట తీసుకుపొమ్మని ఆజ్ఞ వేడుకుంటున్నాను.

వాసవి:- (దుఃఖంతో) సోదరీ! నీవు కంటి చెరువుచేసుకుంటే ఎలా చెప్పు? ఒక్క క్షణమాత్రం ఇక్కడ శాశ్వతమా! మాతో పాటు మీరంతా వస్తే అదొక అధర్మం కాదా! చెప్పు తల్లీ! నీవిలా చేస్తూ స్థిరమైన హృదయవికాసాన్ని కూడా చలింపచేస్తున్నావమ్మా! ప్రపంచమే నరకం. పరమే పరమసుఖం అనేమాట నేను కాదంటానా? స్వధర్మంకోసం నీవు ఈ మహాఘోర నరకంలో ఉండటానికి, యమయాతనలు అనుభవించటానికికూడా సిద్ధపడాలి. (ఆచార్యునితో) ఆచార్యా! ఈ వాసవిజన్మ నిజంగా నిరర్థకమైనది. పాడువాసవి అసంఖ్య విప్లవాలతో పుట్టుకొచ్చింది. పాపం మాతృవియోగంతో పాటు పితృవియోగం.

కూడాను. (శీలవతిని కౌగలించుకొని) అమ్మా! ఈపాడువాసవి నీ జీవితాన్నికూడా నట్టేట ముంచుతోంది. నీకు పెండ్లయినా కాలేదు. పెండ్లికి ధనంలేదు. ఇంతకూ నా సౌందర్యమే నిన్ని స్థితికి తెచ్చింది. (బహ్మానందంతో) తండ్రీ! నీవు మాతో అగ్ని ప్రవేశంచేయటం మానివేయరాదా? మీరు సజీవులై ముందు శీలవతి పెండ్లి చేయండి. ఆమెకు నాయాశీర్వాదాలు.

బ్రహ్మ:- నేనుమాత్రం ఒక్కణ్ణే మిగిలి రాజును జయిస్తానా? ఆనీచుని చేతిలోని మరణంకంటే అగ్నిప్రవేశం అత్యుత్తమమేకాదూ! ఇందుకేగా నూటరెండు గోత్రాల వైశ్యులూ అగ్నిప్రవేశం చెయ్యటం? అమ్మా! నీ యగ్నిప్రవేశం ఎంత ఆవశ్యకమో మా యగ్నిప్రవేశంకూడా అంతే ఆవశ్యకంకాదూ? ఆవులు చస్తూ లేగలకు మేతపెట్టి పోతాయా?

(లోపలనుండి పదిమంది పిల్లలు ఏడుస్తూ వస్తారు)

శీల:- నాన్నా! ఈపిల్లలను ఏంచేసి పోతావు?

బ్రహ్మ:- వాసవి ఆదేశం వస్తుంది. ఆమె అగ్నిప్రవేశం చేసినతర్వాత ఆమె వైశ్యలోకానికి కులదేవతగా వెలుస్తుంది? ఆమెయే ప్రత్యక్ష దైవం. అంతా ఆతల్లి స్వాధీనమే చేసిపోతున్నా.

(క్రమంగా గ్రామస్తులు కొందరు వస్తారు. స్త్రీ పురుషులుంటారు.)

ఒకరైతు:- అమ్మా! నీవు భూలోకపార్వతివి. అగ్నిప్రవేశం చెయ్య బోతున్నావు అతివృష్టివల్ల, అనావృష్టివల్ల పైరులు పండక అష్టకష్టాలకు లోనౌతున్నాం. మాకు చల్లనివర్షం అనుగ్రహించు తల్లీ!

వాసవి:- నా యగ్నిప్రవేశాన్ని అతిరహస్యంగా ఉంచండి నాయన్లా మీకు జయమౌతుంది.

ఒకవిధవ:- (ముందుకువచ్చి వాసవికి నమస్కరించి) అమ్మా! నాకు చిన్నతనంలోనే భర్త మరణించాడు, కామపీడితురాలను. పునర్వివాహం చేసుకునే అనుమతి నాకు ప్రసాదించుతల్లీ!

వాసవి:- అమ్మాయీ! స్త్రీలు పునర్వివాహం చేసుకోవటం వేద విరుద్ధాచారం. ఈ వేదశాసనాలన్నీ మంటకలిసిపోయే రోజులు త్వరలోనే వస్తాయి. ఆనాడు విధవల పెండ్లిండ్లు విరివిగా సాగుతవి. పురుషులుకూడా ఏకపత్నీత్వాన్ని విసర్జించి బహు వివాహాలు చేసుకుంటారు. బ్రహ్మచర్యం సాహచర్యంగా మారిపోతుంది. విధవా వివాహాలకు నీవు మొదటిదానవు. నీ ఇష్టానుసారం వర్తించుకోవమ్మా (విధవ పోతుంది) అచిర కాలంలో భారతవర్షాన్ని ఒక మహాశక్తి పాలిస్తుంది. ఆ ప్రభుత్వంలో వర్ణభ్రష్టులు పుట్టుకువస్తారు. స్త్రీపురుష భేదం నశించుతుంది. ఆకలి మంటలతో ప్రజలు దగ్ధమౌతారు, అట్టి హూణరాజ్యాన్ని వైశ్యలోకంనుంచి ఉద్భవించిన ఒకమహాశక్తి ఎదుర్కొని తాను పరమపదం చెందుతుంది.

తే. గీ॥ విశ్వ విఖ్యాత విజ్ఞాన । వీరచరితు
ముద్భవంబంది మన సంఘ । ముద్ధరించి
జాతి చైతన్య మొసగించు । శాంతిదూత
భావిభారత నవయుగ । భాస్కరుండు.

అటుపై ధర్మరాజ్యస్థాపన అయినట్లు ప్రజానాయకులు ఘోషిస్తారు. ఆకలిమంటలతో ప్రజలూ మలమలమాడి చస్తారు, ధన దాహంతో ప్రజలున్మత్తులైపోతారు. ఇది నా భవిష్యద్వాణి.

భాస్క:- బ్రాహ్మణులే వేదవిరుద్ధంగా వర్తిస్తారు. దానికి "వైదిక ధర్మయుగం" అని పేరుపెట్టుతారు. ప్రజలు, నాయకులూ కలతలతో కొట్టుకుచస్తారు. అదొక విచిత్రయుగం.

వాసవి:- అటిపరిస్థితుల్లో నేను మళ్లీ వైశ్యకులంలోనే పురుషజన్మలో ప్రకటమవటానికి దేవుడు అనుగ్రహించుగాక. సర్వ ప్రాణాన్ని కాన్ని నేను ఉద్ధరించుదుగాక! ఇది నా అంతిమకోరిక.

ఒకస్త్రీ:- అమ్మా చిన్నతనంనుంచీ మాకళ్ల ముందే పెరిగావు (కన్నీరు) ఇవాళ నిప్పుల్లోకి దూకుతున్నావు ఎంత సాహసవంతురాలవు కాకపోతే.

వాసవి:- నావంటి వీరకన్యలు ఎందరో పుట్టుకొస్తారు. చింతింపకుతల్లీ!

(కుసుమగుప్త ప్రవేశం.)

కుసుమ:- (ఆగ్రహంతో) యాదవకులానికి ముసలంలాగ పుట్టుకొచ్చావు. వంశనాశనం చేస్తున్నావు వాసవీ! నీవంటి కూతురు గర్భశత్రువురైనా వద్దు అని మొక్కుతూ అగ్నిప్రవేశం చేస్తున్నా.

భాస్క:- కుసుమగుప్తా! ఎందుకలా ఆగ్రహిస్తావు? నీ ఉత్కృష్టత నీవే గుర్తించలేకపోతున్నావు.

కుసుమ:- సరే! నూటరెండు వైశ్యకుటుంబాల్లోనుంచి, ఆయా దంపతులు రేపు నగరేశ్వరాలయానికి చేరుకునేటట్లుగా ఏర్పాటు చేయించారుగదా?

వాసవి:- (శీలవతితో) అమ్మా! నీ వివాహానికి ఏమీ చింతింపకు భావనపరంలో నీ భర్త నీకై ఎదురుచూస్తున్నాడు. అతడే స్వయంగావచ్చి నిన్ను పరిగ్రహిస్తాడు. నీకు సకల శుభాలు చేకూరుతవి.

బ్రహ్మ:- జై వాసవీపరమేశ్వరికీ జై. (అంతా అంటారు)

(తెర పడుతుంది.)

(పదమూడవ రంగము సమాప్తము)

—o—

వాసవీ కన్యక

పదునాల్గవ రంగము

(నగరేశ్వరాలయంలో కుసుమగుప్త వాసవి, భాస్కరాచార్య, 102 గోత్రాల వైశ్యులుంటారు. ఎదురుగా అగ్నిగుండాలు వెలుగుతూంటాయి)

వాసవి;- అన్నలారా! నూటరెండు గోత్రాల వైశ్యులకు నా శుభాశీస్సులు అందజేస్తున్నాను. వైశ్యసంఘ శ్రేయోభిలాషినై నూటరెండు గోత్రాల వైశ్య సంతతి ఆయురారోగ్య ఐశ్వర్యాదుల ననుభవిస్తూ నన్ను భజించి, తరించుదురుగాక యని కోరుచున్నాను. ఇట్టి వైశ్యసంఘంలో, లోకోత్తరుడైన మహాపురుషుడు వామనమూర్తిగా జన్మించి నిఖిల భూమండలానికి ఉజ్వలమైన శుద్ధ అహింస తత్వాన్ని ప్రబోధిస్తాడు. ఇవి నా తుదికోరికలు.

(భటుడు ప్రవేశం)

భటు;- (కుసుమగుప్తునితో) (ఆతురతతో) మహారాజా! విష్ణువర్ధన మహారాజు సేనాసమేతంగా వాసవి అమ్మవారిని పట్టడానికి వచ్చాడు. దారిలో మన బాలనగరులు వారిని తీవ్రంగా ఎదుర్కొన్నారు. అంతకుముందు మన పట్టణమునకు కావలా ఉన్న రాజ సైన్యముకూడ మన బాలనగరులతో కలిసి రాజు నెదుర్కొన్నారు. మహా ఘోరయుద్ధం జరుగుతోంది. రాజు ప్రళయతాండవం చేస్తున్నాడు. బాలనగరుల సంఖ్య తక్కువైనా వారు మహిషాసుర మర్ధనను జ్ఞప్తికి తెస్తున్నారు. పగతుర తలకాయలు చేమకూరల్లాగ తరిగివేస్తున్నారు. రాజు వారిని తప్పించుకుని ఇటే రావడానికి తీవ్ర ప్రయత్నం చేస్తున్నాడు.

కుసు;- సరే నీవు పో, మావని త్వరగా పూర్తిచేస్తాము.

(భటుడు పోవును.)

వాసవి;-ఇంక నేను నా నగరేశ్వర సాన్నిధ్యానికి పోతున్నాను. నా ఆత్మ పరితపించుచుపా ఇక్కడికే పరుగునవచ్చిన విష్ణువర్ధనునికి నా దగ్ధదేహంనుండి పుట్టిన భస్మాన్ని చూపి ఇదే నీ విషయ ప్రేమకు ప్రతిఫలమని చూపండి ఈపని గుసువులు భాస్కరాచార్యుల వారు నిర్వర్తిస్తారు. (భాస్కరాచార్యునితో) ఆచార్యా! వందనసహస్రాలు. (నమస్కరిస్తుంది)

భాస్క;- అమ్మా! పరమేశ్వరీ! నీ దయావిశేషంవల్ల నాకుకూడా నిజస్వరూపం గోచరమైంది. నేనుకూడ భవిష్యత్కార్యక్రమం యోచించుకుంటాను, మంచిది ఇక నీవు పదతల్లీ!

వాసవి;- చిత్తము. (హరహరమహాదేవ, తిసార్లు అంటుంది)

అందరు;- వాసవీకన్యకకీ జై... (జయధ్వానములు) (వాసవి గుండమున ఉరుకుతుంది. తరువాత ఒకొక్కరుగా జయధ్వానాలతో గుండమున ఉరుకుతారు. భాస్కరాచార్యుడు, కొందరు గ్రామస్తులు మిగిలివుంటారు.)

(నారయ్యా మరికొందరు రాజభక్తులు ప్రవేశిస్తారు)

నార;- (ఒకరితో) ఎందుకురా ఈపాడుబతుకు? బతికేం చచ్చేం ... దేశంలో ఎక్కడచూచినా ముహాన ఉమ్మేస్తున్నారు. ఇంకా ఈ రాజుగారు ఈ నీతిశాస్త్ర తెలియనేలేదు, నాకు వాసవి వాసవి అంటూ అహర్నిశలూ ఆదొక పిచ్చిలో పడిపోయి నారు, అదుగో చూడు ఆ మంటలలు 102 గోత్రాలవాళ్లు అందులో పడిచచ్చారు. మరంకూడా చస్తే మనమీదమీద పెద్ద నాటకాలు పుట్టిస్తారు. మనలాగా అభిమానంచి కొందరు మనుషులు బ్రతుకుతారు. "పరోపకారార్థ మిదం శరీరం"

అన్నారు. నేను పడిన తర్వాత మీరుకూడా గట్టిగ పడతారా? మరి!

ఒకడు:- పడకొంటుకు వైభవబ్రతుకు. పడముందు. నువ్వనడు.

నారా:- ఒకసంగతి మరచిపోయాన్నా! నా శాలూకు ధనంఅంతా పర మేశ్వరి దేవాలయానికివ్రాసి యిద్దామనుకున్నాను. అపని జరగనే లేదు? సరే. పోనీలే. ఇదుగో పోతున్నాను. (మంటలో పడబోయి వెనక్కి వస్తాడు.) ఓరి చాలవేడిగా ఉంది. అంత వేడిగాఉంటే ఉరికేదెలా? (చప్పరిస్తాడు, చేతులు త్రిప్పుతాడు) పాపం వీళ్ళంతా ఎలాపడిచచ్చారో! ఆ బాధ ఎలాసహించారో!

శివ రాదు:- (చొక్కా చేతులు పైకితీసి ఉరకబోతాడు. వెర్రి కేకతో వెనక్కి పారిపోతాడు. తర్వాత ఒకొక్కరూ, చివరకు నారయ్య కూడా పారిపోతాడు.)

(రాజు విదూషకునితో ప్రవేశం)

రాజు:- (భాస్కరాచార్యునితో) ఏమయ్యా! ఆలయమంతా నిశ్శబ్దంగా ఉందేం? ఏవి? బ్రహ్మోత్సవా లెక్కడ? ఈ యగ్నిగుండా లేమిటి? (నలువైపులా చూచి) ఈ యగ్నిజ్వాల లేమిటి? ఈ భయంకర స్మశానంలో పిశాచంలాగా నిలబడ్డావు? నీవు ఎవరు? భాస్కరాచారివా? బ్రాహ్మణాధమా? నా వాసవిని ఎక్కడ దాచావు?

భాస్క:- (వాసవి పడిన గుండం చూపి) అక్కడ!

రాజు:- ఏమిటి? నా వాసవి భస్మమయిందా! ఆమెను హత్య చేశావా పాపీ! ఫలితానికి సిద్ధంగా ఉండు. (మెడ పట్టుకొని) బ్రాహ్మణ పిశాచమా!

భాస్క:- నేను వాసవిని హత్య చేయలేదు. నీ క్రోధాగ్నికి ఆమెయే భస్మం అయిపోయింది.

రాజు:- మరి నా క్రోధాగ్ని నుండి నీవు మాత్రం ఎలా తప్పించు కుంటావురా పాపీ! (మెడ వదులుతాడు)

భాస్క:- నీ క్రోధాగ్ని నన్నేమి చేస్తుంది రాజా! భాస్కరుణ్ణి సంహ రించే మనిషి పుట్టాడా? పుట్టుతాడా?

రాజు:- ఏమి నీ అహంకారము! వాసవీ (గుండం దగ్గర చేరి) వాసవీ! నీవీ గుండంలో ఉన్నావా? నీవు లేని రాజెందుకు? త్రికరణ శుద్ధిగా నిన్ను ప్రేమించాను. నీవు కాదన్నా, కాల తన్నినా, నాకు దిక్కెవ్వరు? నన్ను తప్పించుకొని పారిపోతావా? నా ప్రేమకు ఇదా ప్రతి ఫలం' నేనుకూడా నీ దారినే వస్తున్నాను పద

విదూ:-(గుండమున పడబోతాడు) రాజా! ఏమిటీ వెర్రితనం? (ఆపి) వాసవి నీ కింకా కనబడుతుందా; నీ వెర్రిగాని. శాశ్వతంగా వాసవి నిన్ను వదలేసింది.

రాజు:- మిత్రమా! నన్నాపకు. నేనింక జీవించను. (దుఃఖంతో - గుండె పట్టుకొని) నా వాసవి చచ్చిపోయింది. (ఏడ్పు) కామాంధత్వానికి ప్రాయశ్చిత్తం కలిగింది. బాబూ! రండి ఈ కిరాతుని ఒక తండ తేళ్ళతో కుట్టించండి, రాళ్ళతో చావమోదండి (మోదినట్లభినయించి) ఆఁ వచ్చావా! (క్షీణస్వరంతో) నన్ను కూడా రమ్మంటున్నావా? వాసవీ! కైలాస పర్వతంమీద సుఖద్దామా? భోగించుదా మంటున్నావా? (గట్టిగా) అమ్మో .... (రక్తపు వాంతి; వెంటనే మరణం),

విదూ;- (భాస్కరాచార్యునితో) అయ్యా! రాజు మరణించాడు. ఇక మన కర్తవ్యం (వక్యం.)

భాస్క:- దీనితో మనకేమి సంబంధం? నీ పని, నా పని, రెండూ పూర్తి అయినాయి. ఇక ఎవరి యిండ్లకు వారు పోవటమే. ఇక్కడ ఈ శవాన్ని చూసే వేముంటుంది? వాసవి, 102

గోత్రాలు శైర్యాలు ఇప్పటికే కైలాసం చేరుకొని సుఖిస్తున్నారు.

(బాల నగరులు, రాజభటులు ప్రవేశిస్తారు.)

భటులు:- ఆచార్యా! (విచారంతో) మా ప్రాణాలు బలిపెట్టికూడ మేము వాసవి అమ్మవారి ప్రాణాలు కాపాడలేక పోయాముగదా!

భాస్క:- నాయనా! విధిని తప్పించటం ఎవరి తరం? వాసవి నాటకం ఇలా పూర్తికావలసియుంటే ఎవరేమి చేస్తారు? నిజంగా వాసవి ప్రాణ రక్షణ కోసం మీరు చేసిన త్యాగాలు అపూర్వం. రాజకీయంగా ఈ తరుణంలో మీరు చేసిన త్యాగాలు భావి చరిత్రకారులు వేనోళ్ళ ప్రశంసింపక మానరు. మీ మీ భార్యలను, ఆస్తులను, బిడ్డలను, సర్వాన్ని కేవలం వాసవి కోసం త్యాగం చేశారు. రాజకీయమైన యుద్ధంలో అపూర్వ త్యాగం చేసినదానికి ఫలితంగా మీ మీ పేరులు భావి చరిత్రల్లో "రాజకీయ బాధితులు" అని మహోజ్జ్వలంగా లిఖింప బడతాయి. ఈ మారణ యుద్ధంలో మణగి పోయింది పాపం మీరేగా? మీ త్యాగాలకు ప్రతిఫలంగా మీమీ పిల్ల పిల్ల తరాన నిలిచి యుండేటట్లు ఈనా మాన్యాలు సంఘం తరఫున ఇప్పించటం మా ధర్మమేగాని ఆ భూములైనా గొడ్డు బోయినాయి. ఉన్న భూములైనా చవిటి పర్రలు. ఏంచేస్తాము పాపం! మీ పోషణకు కావలసిన సర్వ బాధ్యతలు ఇప్పుడు; ఇకముందు ఈ వైశ్య సంఘమే వహిస్తుంది. మీకు రాజకీయ బాధితులని నామకరణం చేయటమైంది.

భ:- అయ్యా! మేము చేసిన త్యాగాలకు మేము బహుమతులు కోరామా?

భాస్క;- మీరు కోతకపోతే మే మూరకుంటామా! అంత కృతఘ్నులమా?

భటు;- అయితే "రాజకీయబాధితుడు" అనే దరిద్రపుపేరుతీసి ఏదైనా మంచిపేరు పెట్టండి. ఎక్కడికిపోయినా 'రాజకీయబాధితు'డల్లే మొహం నువ్వూనూ అంటూ చేసే హేళనకు అంతుంటుందా? భూదానా లెవరికి కావాలి. మంచిపేరులైనా పెట్టండి.

బాల;- అసలు యీ పేరు నాకు నచ్చ లేదండి.

భాస్క;- మరి ఏపేరు నచ్చుతుంది?


బాల;- 'రాజకీయయోధులు' అనేపేరు నాకు నచ్చింది.

భటు;- సరే. ఎక్కడికి పోయినా యోధులు వస్తున్నారులే, అని వడిపించుక తినడానికా?

భాస్క;- అదంతా వదిలెయ్యండి. "వీరముష్టులు" అనే పేరుతో మీరంతా భావికాలంలో పరిగణింప బడుదురుగాక. వైశ్యసంఘం కోసం మీరు చేసిన యీ అపూర్వ త్యాగాన్ని పురస్కరించుకొని భావికాలపు వైశ్యులు మీకు అన్నివిధాల తోడ్పడుదురుగాక. (బాలనగరులతో) నాయనలారా! మీ బాలనగరులు స్వసంఘ క్షేమంకోసం, తద్వారా విశ్వశాంతి కోసం చేసిన అపూర్వ త్యాగం మరువరానిది. భావియుగాల్లో వైశ్యులు మిమ్ము స్మరించకుండా ఏకార్యం తలపెట్టరు, ఆచరించరు. ఆచంద్రార్కం మీ ఉభయుల త్యాగాలు నిఖిల ప్రపంచంచేత కొనియాడబడు గాక! "స్వధర్మే నిధనం శ్రేయః పరధర్మో భయావహః" అన్న ఆర్యోక్తి సార్థకపరచిన మీఉభయులకూ నా హృదయపూర్వక ధన్యవాదాలు! ఇంక వాసవీ నాటకం

యీ క్షణంతో పూర్తి అయింది. మీరంతా మీమీ ఇండ్లకు వెళ్ళి సుఖించండి. వాసవి అనుభవించిన కష్టపరంపరలకు దిగులు చెందక స్వధర్మ నిర్వహణానికి నడుము కట్టండి. విద్యావినయ సంపన్నులై, సకలైశ్వర్య సంశోభితులై వాసవీ కన్యకా కరుణా కటాక్షంవల్ల పౌత్రం కలిగి బ్రతకండి.

ఓమ్ శ్శాంతి శ్శాంతి శ్శాంతిః



మంగళం మహత్.

(తెర వాలుతుంది.)

[స మా ప్త ము]

పండితాభిప్రాయములు

ఆస్తికత్వమునకు మూలము ఆదిశక్తి. ఆయాకాలముల కవసరమగు రూపములలో జగన్మాతయగు ఆదిశక్తి యవతరించు చుండుననునది పురాణ ప్రసిద్ధి. అట్టి యవతారములలో నొకటి శ్రీ వాసవీకన్యకావతారము. ఈ యితిహాసమును నాటకానుకూలముగ కృష్ణా మండలమందలి గుడివాడ వాస్తవ్యులైన "సాహిత్యరత్న" దివ్వెల పిచ్చయ్యగుప్తగారు రచించిరి.

ఇయ్యది ప్రస్తుతకాల ప్రదర్శనానుకూల పద్ధతిని కూర్పబడినది రచన అభ్యుదయకారిగ నుండెను.

ఈ మానవ శరీరాన్ని ధరించినజీవి. మానవత్వాన్ని నిలబెట్టుకొనుటెట్టుల? పరోపకారానికా? పరాపకారానికా బ్రతకడం? అనేది వాసవి చిన్ననాటితలపు. ఇదే విద్యాభ్యాసమునాటి విమర్శ.

నీతికీ, ధర్మానికీ, శాంతికి డబ్బుకూ, ఎంత యెట్టి సంబంధమున్నదీ, పరోపకారచింత, బాధితులకు సేవచేయడం, ఆడంబరానికా, పదవులకా, లేక మానవధర్మమా? యనేది వాసవిద్వారా చక్కగ నిరూపింపబడెను.

వరించడ మొకరిని, పాణిగ్రహణ మింకొకరిని కూడదని ప్రతిజ్ఞ పట్టడం, ప్రతిజ్ఞ భంగపరచడానికై దుర్మార్గాంధులైన ప్రభువులు పట్టు పట్టడం, బాధించడం, తప్పుకొనుటకు దుష్టకార్యము లొనర్చు హింసాకారులైన బానిస నౌకర్లొనర్చు కఠిన కార్యములు, ప్రతిజ్ఞా పాలనకై పలుపాట్లు పడడంలో ప్రాణాల నర్పించడానికై వా సిద్ధపడడం, సత్యాగ్రహింపలే కార్యసాధనమును సిద్ధాంత సిద్ధి కగ్ని కాహుతి కావడమే యుత్తమమని యటులొనర్చుట, మొదలగు విషయములతో సులభ శైలిని రచియింపబడెను. అయితే ధీరుడు కుసుమ గుప్తుడు అగ్ని కాహుతియగు కాలమున కూతురు వాసవిని "యాదవ కులానికి ముసలంలాగ పుట్టుకొచ్చావు" అనడం [illegible] [illegible]ముగనుండెను.

ఆత్మప్రబోధము



సంకలకర్త:

శ్రీ సారపురాజు వేంకటసుబ్బరాజు



వెల : **1-50** న.పై.

ఓం

తత్సత్.

ఆత్మప్రబోధము



ప్రథమ పుష్పము

గ్రంథకర్త:

వైద్యశాస్త్రి:

భావకవి:

శ్రీ సూరపురాజు వేంకటసుబ్బరాజు



అగస్త్యాశ్రమము
16—3—1960.

అనంతరాజుపేట మజరా,
రాజంపేట తాలూకా,
కడప జిల్లా.



యస్. వెంకటసుబ్బరాజు

క॥ సర్వజనప్రియుఁడని
సర్వోత్కృష్టయశుఁడగు సముఁడనితలపన్
సర్వమువెలియగ తత్వము
సర్వము జయలనియనంతు సాటిలదెప్పెన్.

★ భూమిక ★

ఆత్మ స్వరూపులారా :

ఇది యొక భావావేశముతో వ్రాసిన మాటలన్నియు. కప్పుట పరిహరించవలెను. ఛందోవ్యాకరణాదులందు ది క్కు గ్ర ము గా నై నం బ్రవర్తించుటలేదు. కావున మీరు, భావమునందే యిందలి విషయము నెఱసిన సంస్కృతాదిశబ్దములందు దోషములున్న వెంచరాదు. ఆధ్యాత్మికరీతిని ఇది చెందును నిజము. అట్టి సందర్భములో కాలజ్ఞుండగు కాలికిగద్దెకట్టి, పరమాత్ముని స్వరూపమునెఱిగినవారు పొంగి పొరలిన భావోద్రేకము నెన్నలకు నట్టింట్లు నిర్వహించినట్లు నిర్మించు టలోం గవితావైపుణ్యము నెరపించునని. అట్టి ప్రకృతము ప్రకా శింపంజేసినవ్యక్తి యీ ఆత్మ ప్రబోధకర్త. ఈతండు చిన్ననాటి నుండియు సామాన్యమానవునివలెనే వ్యవహరించుచుండెడివాడు. కాని గర్భమునందే మహామహిమ దాగియున్నదో సుస్పష్టమనటవలెనె సంత ర్భాహినిగా ప్రవహించుచున్నదో? ఎవ్వరెఱుంగరు. తానుతాను తత్వ వేత్తగా మారినాడు మారినాడననేల? నేటికిని - నాటికిని అజ గజాంతర సాదృశ్యమగపడుచున్నది. జగత్తంతయు రసమయమని సత్యద్రష్టలవ్వారి. అట్టి రసపిపాసవీరికిని యాదృచ్ఛికముగా లభించి నది. అయినా వీరిదృష్టి జడజగత్తునుండి పరతత్వమును అన్వేషించుట యందు తన్మయులై తామువ్రాయునది కావ్యమనియు, అవ్యాదిలక్షణ శిక్షితముగాను, కవితానిబంధన దక్షముగాను, సారస్వత సిద్ధాంతపక్షము గాను ఉండవలయుననెడి విషయమునుగూడా మఱచి తనహృదయ కుహ రాంతరమునుండి ప్రతిధ్వనించు అపార పారమార్థికముల నుద్ఘోషించుట యందే లక్ష్యముంచి - అజ్ఞాన నిద్రాముద్రిత జగంబును మేల్కొలుపం

ప్రపంచమంతయు చీకటిమయమైనను బాటింపక జగజ్జాగృతియే భావ సించు ప్రాచీనముని మహోదయుని సరాఘాట పాటీపాటవమున ఊహా గానమునకు యోగమునకు విస్తృతమైనస్థానమై రాను మున్ముందు ధన్యత్వ ము నొందగలదని విశ్వసించెదము. చింతయునుగాదు. ఇట్టివి కవి ప్రపంచము వితానిప్రాంత ప్రతాపకరమునని సంభావించినను భారతీయుల దృష్టి ప్రాపంచికమై విశ్వవిహారమునగాన సముల్లంఘనీయ బోధనావశ్య కములని చెప్పవలెను. పవిత్రహృదయమునుండి బయల్వెడలు భావనాస్ఫోటకములు భౌతికలోకము నుత్తేజపఱుచుననుట నిస్సంశయము. అట్టివైన నాటికప్పటికి యథార్థము లత్యల్పప్రాయములు. కేవలము ప్రబోధవాక్యమునకుఁ జేయని యిట్టి రచనలు ప్రజ్ఞాహన్యజగత్తున కావశ్య కములనియే నెమ్మది నమ్మెద.

"చెంచు లక్ష్మదేవు నారాయణా - చెంచు కాళ్ళలేవు నారాయణా" అను అంత్యప్రాసల దీనాలాపములలో నేపథ్యము బంధింపఁబడియున్నది? "వెంగళ్రాయుని పేరేవించెద - పసిపిల్లలు పాలుత్రాగరండీ." అని పీఠ రసోద్బోధకముగావించు బొబ్బిలికథలో నేవ్యాకారణమిమిడియున్నది?– ఏతావతా చెప్పవచ్చినదేమిటంటే - గ్రంథములో భావపరంపర లఖ్యాత బాగించినచో పద్ధతుల రయుద్ధతికి పాలువడనివారు కొందఱుండుట లోక ములో సహజము. అందుకొఱకే, కాబోలు? "భావనాబలమున్నది ప్రకృతియున్న - దిష్టముండిన పదములకేమికొఱత" అనియొక భావు కుఁడు దివ్యదృష్టితో నొకచటఁ జఱచినాఁడు. కావున పాఠకలోకము మునకీ పద్యసంపుటి. తత్త్వరహస్య విస్పష్ట ప్రదర్శనిగాఁ జూపించు నపుడు ప్రాంతవాసనలతో మడుగుఁగట్టుకొను చెందులకు? అలలదోగి నచో స్నానమాడదలంచుట లసహజవాచికముగదా? ఇట్టి విశిష్టభావములు

ఆధ్యాత్మిక ప్రభావమేమో, ఏనిర్ణయము పొర్లినది. వసుంధర గర్భమున ప్రవహించు అంతర్వాహినులను గమనించువారెవరు? ఎవరిలో ఏ మహత్తర శక్తియున్నదో ఎవా? కవి యెరుగుదురు. సమాధినిష్ఠయందు తాను అనుభవించిన అనుభూతుల ప్రపంచమునకు నెలయగుచు. బహుశా యీ గ్రంథకర్తకు ధ్యాననిష్ఠలో కలుగు వ్యాఖ్యానరూపమైన విషయముల ఆత్మప్రబోధించి, యీశాస్త్రమును రచింపజేసినవేమో!

గ్రంథకర్త పరమధార్మికుడు, త్యాగి, నిరాడంబరజీవితము గడుపు సత్యాన్వేషణాపరుడు. ఉన్నత, గౌరవపదవినిపొందెను. కీర్తియందు. శాంతి, సహనములుగల జీవితాశయములుగలవాడు. ఈయన రచించిన గ్రంథమే "యదార్థవాది" అనిచెప్పుటయే చెప్పుచున్నది. ఈయన గుణగణముల నిప్పుడు ప్రశంసించబూనిన ముఖస్తుతియగునని శంకించుచున్నాను. సర్వజనప్రియుండు. సర్వమానవులయందు సానుభూతి గలవాడగుటచే ఈయనకు "సర్వోత్తము"డను నామము తగియున్నది.

ఈగ్రంథమును అందరు సమగ్రముగచదివి, అందలి నేరములను గణింపక, హంసము నీరమునుండి క్షీరమును గొనువిధంబున, మంచి విషయములను గ్రహించి, గ్రంథకర్తగారి శ్రమను ఫలింపజేయుదురని సహృదయులను వేడుచున్నాను.

శారదానికేతనం,
పట్టుగుంట్లకోట,
14–3–1960.

ఇట్లు,
సుజనవిధేయుడు,
అంకేపు రామయ్యశెట్టి, బి. ఓ. యల్.

- ప రి చ యం -

ఈ గ్రంథకర్తగారికిని నాకును దాదాపు పదివత్సరములనుండి పరిచయమున్నది. ఆయుర్వేద, జ్యోతిషశాస్త్రాది శాస్త్రవిషయ సంగ్రహణా భిలాషికిని మానసోద్రేకముఁ గలిగించెడి నాటికాలములో నా పరిచయముఁ గావించుకొని అప్పటినుండి స్వీయానుభవ సంప్రాప్తమైన గ్రంథరచనతోపాటు ప్రచారముఁ జేయుచు, ఈనాటికి మాతృభాషా పరిచయమొకింత యుండుటచేత జగత్కల్యాణార్థమై, చిరకాల యోగ విద్యాభ్యాస కృషిఫలితమున మనోవీథి విహరించుచున్న, సత్యజగద్విషయముల సర్వమానవసేవా సిద్ధికొఱకు కవనములవడిన కారణమున నీప్రథమ పుష్పమును సుజనకరపుటముల సమర్పించుకోఁగలిగినారు.

వీరికిది ప్రథమ ప్రయత్నమగుట, భావమాత్రమై, గ్రంథరచనా వశ్యకములగు పరిపదంబో, వ్యాకరణాదు లింగనుకరించని యీ కావ్యము కవిసాంప్రదాయమునకు కట్టుపడకుండెనను; నూతన మాతృ (తెనుఁగు) భాషాభిలాషులకు రుచికరమైయొప్పుఁ. భావము విశుద్ధమై సత్యసంకల్ప నిలయమై పఠనాయోగ్యత నొప్పియున్నయది.

ఇందలి సత్యమార్గముల సరియుతో వీరికిమంచి పౌరాణిక పరిచయమున్నదని చాటుచున్నది. వీరి పురాణపరిచయ కృషిఫలితము ఈనాటికి విజ్ఞాన ప్రజానీకమునకు నూతనలోకముఁజూపుచున్నదనుట సత్యదూరముకాదు. ఇట్టి సద్గ్రంథములద్వారా మునుముందు మఱికొంత

ప్రజాసేవతోఁబాటు భాషాసేవయుఁ జేయుటకు వారికి భగవానుఁడు నను
గ్రహించుఁగాక!

వేపమానుపల్లె, 17–3–1960.	ఇట్లు, భాషాప్రియుఁడు, తిరువాయిపాటి; తిరువెంగళయ్య, టీచరు, జిల్లాపరిషత్తు తెలుఁగు పాఠశాల, వేపమానుపల్లె.

-: మనవి :-

మహాశయులారా!

నా స్వవిషయమునంతయు "అర్పణము" అను శీర్షికలో తెలిపి యున్నాను. మఱి యీ నా రచనకు కారణమేమన; శ్రీ వికారినామ సంవత్సర కార్తీకశుద్ధ పౌర్ణమికి సరియగు హూణశక 1959 సం॥ నవంబరునెల 15 వ. తేది రాత్రి సుమారు 2.30 గం॥లకు మెలకువగన తలవని తలంపుగా నాలో యేవో కొన్నిభావనలుకలిగి నా మానసమును పరిపరి విధముల యుద్రేకపఱచసాగినవి. వాటియుద్రేకత నడ్డగింప మనసుగొనక, వెంటనే కలమంది యొకచిత్తుపొత్తముపై నా భావపరం పరలయథాతథముగ వ్రాయబూని సూర్యుఁడు దయాద్రినలంకరించువరకు నిరాటంకముగ వ్రాయఁగలిగితి. తదుపరి నా రచన నామూలాగ్రము సింహావలోకనముఁగావింప నాబాల్యమాది సేసలిపిన, నాగురుసేవామృత ధారాప్రవాహ ఫలితమంతయు నాయనుభవకీతి నిసుమంతయు భేదపడక

యుండె. ఇప్పటి నాయనుంగు సోదరులగు మీసద్హృదయముల రంజించి మీకు లోకోపకారమగునని సత్యమును వెల్లడించి లోకసేవ చేయుటకు మిక్కిలి అనుకూలమగునని తలంచి కావ్యరూపమున మీకందించుచున్నాను గనుక యందలి లక్షణాలంపాటించక సారము గ్రహింతురని మనవిచేయుచున్నాను.

ఇట్లు,

గ్రంథకర్త.

★ అంకితము ★



(పంచరత్నములు)

సీసమాలిక॥

శ్రీమించు నగరమై వెలవాడుచున్నట్టి
కడపమండలమున కమనమొప్పు
పంగంగకోడూరు పట్టణమిదె నగ
స్త్రాగ్రమమును పేరు నదికయుల్ల
గంగానదినిబోలు గంగనది వెలయును
పాషాణములమీద పారుచుండు
నిత్యజీవనముతో నిర్మలాంతర్వాహి
నేహాపముఘటించి నిష్ఠవెల్లి
స్నానపానములకు జపతపంబులకును
సౌకర్యములనిచ్చు సాధువులకు
నది చెంతగుడిలోన నవ్వుగానెలకొన్న
రంగైన యంగన రాములమ్మ
వరమును గనుటకు వదపడికొన్నాళ్ళు
ఆశ్రమవాసినై అందునిచ్చి
అనిశంబు పీనులకానందమైనట్టి
బ్రహ్మతత్త్వంబును బరగ గంటి।
నిత్యకృత్యంబులు నిరతంబు జరగంగ
భక్తిసంపత్తి జేపట్టినాడ

ఆ త్మ ప్ర బో ధ ము.

గీ॥ అష్టదిక్కులని ఆశ్రమమందునేను
పావనంబైన వాహిని ప్రక్కనుంత
వివిధ తీర్థంబులనునేను వెదకినేల
అవని గుండాలనవిదోలు నదియుగలదె ।

ద్వి॥ శ్రీరామ శ్రీరామ శ్రీరామ యనుచు
తారకమంత్రము తప్పకనేను
ధ్యానంబుజేసితి తరియింపగోరి
గానరక్షించినన్ కరుణించుదేవ. ।

గీ॥ భక్తితో రామమంత్రము పఠనసేయ
నందు మోక్షము తప్పక అమరునపుడు
రాత్రిదివలు దలచితి రామునందు
కలుష సంసారతాపముల్ కరగిపోవ ।

సీ॥ ఆత్మప్రబోధంబు నానందమలరంగ
వినిపింతు భాగ్యంబు వెలసినేను
నూతనగ్రంథ విఖ్యాతిమో పరిస్ఫూర్తి
మనికితీర్థములనెల్ల గలిగినావు
అష్టాంగ సాన్నిధ్యములను గ్రహించిన
అతిమహాత్మ్యమైనట్టి ఆత్మబోధ
వివిధస్మృతులలోన నేను పరీక్షించి
యుత్పత్తి సాంప్రదాయ లింపుమీర

తత్త్వప్రబోధము.

గీ॥ [illegible]
[illegible]
[illegible]
[illegible] ।

సీ॥ [illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]

గీ॥ అంకితమొనర్చుచుంటి నేనభిరక్తి
ఈకృతిని నీసఁజదివి యస్తోకమహిమ
అందుదురుగాక మోక్షులైన వార
తెలివి పరమాత్మతత్త్వంబు తెలియఁగలిగి ।

ఆ శీ స్సు.

ఉ॥ వెంగమరాజుపోడనవసింపుసిటన్ వహియించియప్పురిన్
యుంగలి పంచెటిసుబ్బరాజ్ యంగన సుశీల సీతమ్మవగన్
వెంగయరామభద్రుమను వెల్వుగపుత్ర రత్నములరయన్
పొంగియు వారికిపిద్దయు పవిత్రసంపదలబ్బియుండెడిన్

సీ॥ శ్రీకరమ్మునదైన చెలువారగామించి
పెనసిల కోనమైతనరుచుండు
నడికొండలోయలో నమరంగబుట్టియు
ప్రఖ్యాగమునదద్ది పారుచుండు
నటదక్షిణదిక్కు నలరారుచున్నట్టి
పుణ్యభూమియచట బొల్పుమీఱె
నందు సుక్షేత్రియులమరంగ. యుండగ
నందునకొన్నాళ్ళు నమరియుండి
ఆత్మప్రబోధము నప్పుడు రచియించి
యందరిమెప్పులు నందినాడ

గీ॥ వచ్చువార్తింది కావ్యంబు విలువదలచి
పంగవిచ్చిరి పురప్రజ పదియునైదు
ఖ్యాతిదిచ్చిరిరాజులు ప్రఖ్యాతిగాను
నాదుభాగ్యమ్ము నేమనుసంగవలయు.

[illegible]

[illegible]

[illegible]

సీ॥ కవనమందిరంబున - [illegible]
[illegible] - [illegible]
కుంజరనదిఁ బెంచి - [illegible]
రేపుపల్లెనివాసి - ప్రేమమయుఁడు
వలనొప్ప[illegible] - వంశసంభవుఁడైన
వేంకటరాజుకు - [illegible]
నరసమాంబకు పుత్ర - లరయనా[illegible]
నేఁద్వితీయుఁడ ప్రేమ - నెంతొ నన్ను

గీ॥ జననిజనకులు సంసార - జతనమర్పు
తలఁపుగొన, నిచ్చగించక - తప్పుకొనుచు
దేశదిమ్మరినై కొంత - తెలియు పిదప
నిరువదవయేట వైరాగ్య - భరితునై తిఁ

గీ॥ తిరుగువేళల తిరుపతి - నరుగ నచట
కర్మ పరిపాపమగునట్టి - కాలమేమొ,

గుహని “శ్రీరాముఁ”గనుఁగొంటి - కరుణతోడ
తారకముఁబోధ సల్పినా - ధీరవరుఁడు!

గీ॥ నాఁటి “శ్రీపతిమంత్రమే” - నాఁటినామె
మానసము దివ్యజ్యోతితో - మసకవీడి
డాకవారాకతెను యిట్టి స - ద్గ్రంథమేను
వరగనందిచ్చ సుజన వ - శ్యాకర్షణముగ!

క॥ శ్రీపార్వతీ సుతోత్తమ
నాపాలిటఁగల్గు విఘ్న - నాయక కరుణా
లోపాల కవితఁదొల్గిన
కాపాడుము లక్ష్యసిద్ధి - కై, కైమోడ్తుఁగా.

ఆ॥ సకలవిద్యలెల్ల - వకలంకముగనిచ్చి
సుకవివరులఁ జేయు - చున్న యట్టి
ఆదితల్లి విద్య - లాదరించిన మేటి
బ్రహ్మసతినిభక్తిఁ - బ్రణుతిఁగొల్తు.

సు క వి స్తు తి.

ఆ॥ ఆది కవులను యీనాటి - యాంధ్రకవుల
మున్నుగాఁగొల్చి, కవిజన - మునకు మిగుల
పదిలముగ ప్రోత్సహవారను - భక్తితోడ
వెలుఁగులెన్నఁ ప్రస్తుతింప - వీఁడుదయను.

గ్రంథ ప్రారంభము.

క॥ పరిపూర్ణ భావమునకా
సరిరావెట్టియును లోక - సంగతులెంచగా
పరమాత్మ; యుపలబ్ధము,
పరమాత్మస్వరూపమున - భావముగొల్పన్. ॥

గీ॥ శ్రీ వికారిసంవత్సర - శ్రేష్ఠమైన
కార్తికపు శుక్లప - క్షాన పుష్య
మ దినపు శుభసమయమున - మదినలర్ప
భావమమరెను రచన సం - ప్రాప్తినొంద.

గీ॥ లక్షణము వ్యాకరణమున - శిక్షనెఱుఁగ
గ్రంథశోధనచేసి యే - స్వర హాసక్కి
నెట్టికొను భావములకేను - గట్టిపంప
వలనుగాకిట్టి పొత్తమ్ము - వ్రాయవలసెఁ.

క॥ వ్రాసితి నాత్మప్రబోధము
గాసిలి, దీక్షాప్రవృత్తి గొకొని నటుపై
రోసితి నిహసంపద బహు
వాసిగ నీకీతిమనఁగ - వచ్చును మోక్షమ్,

క॥ వేగమె భ్రాంతినివిడువుము
రాగము క్రోధమ్మువీడు - రంజిలమదిలోఁ

దోఁగంపుమా యదాటి సు
మోగుల చనినట్టిగతికి - మోసువిధేయా!

క॥ నీలోన సర్వమున్నది
నీలోన లోక లోక - విషయము నొప్పంగ
నీలోనెనాత్మ నెఱుఁగుము
నీలోఁపను వానవెల్ప - నెఱుకనుగనుమీ.

క॥ కాపమున జనని జనకుల
పాపపమునఁ బెనుఁగులాడి - పడసినవాఁడా!
నీమది వారల నిరతము
ప్రేమనుగొల్చితి వసుగతి - వేగమెకలుగుఁగా.

క॥ కోఁతనుపట్టిన తనువిది
కోఁతను విడనాడుమెంతో - రూఢాత్ముఁడవై
కోఁతనుపీడిన సుఖమిదు
కోఁత తనువుపేల భ్రాంతి - కోయఁగలేకఁగా!

క॥ చీఁకటిసాగము చెరియుము
చీఁకటిలోఁగనుము వెలుఁగు - చెలువముఱఁగనా
చీఁకటి కవ్వలనేఁడు
చీఁకటి దాటినమనంతుఁ - జేరఁగవచ్చుఁగా.

క॥ నాతిని నమ్ముచుమెప్పుడు
కీతగవినుఁజూడవెప్పుడు - ప్రేమాస్పదివై

చేతిబలముమునిప్రాప్తిమె
గోఁతిలోఁబడిపడుచుఁగనవ - గోప మేలా.

కలలోఁజూచినదంతయుఁ
గలఁగాసిన లేదపోవు - కానపడినదా
కలకీటిమంచుప్రైహిక
మలవడుటకి వాసిచెందు - మామహాత్ముఁడా.

అంతయుఁ దానని చూచిన
నంతయునుఁగా దనకుఁదానె - నవగతమగుఁదా
నంతయుఁదలఁపఁగ మిథ్యమె
అంతయుఁబుదఁమొదలుకొక్కె - నటుబయలగనగా.

మనసునుగట్టకయున్నచొ
ననువుగలేదనిరి ముక్తి - నందరు. వింటే
మనమునువెవ్విధినల్పిరొ
మనమునునిల్పంగ వశమె - మహినెవ్వరికేఁగా.

నీవు నన్నడుగుట - నీకునేఁజెప్పుట
నీవునేననిలయు - నిఖిలమెల్లఁ
లేనిదంచు నీవుఁ - గానినపిమ్మట
నేమిలేదు తలఁప - నింగితప్ప.

క॥ తేలుకవుడువిషయప్రపంచ
ములనదు నిలువెల్లఁ విషము - కలుగుట తథ్యమ్
బలిసెఁగవుఁమీనాతుల
దలఁపఁగ యువతుల విషమ్ము - స్తనములయందుఁగ.

క॥ పనులేటికి మాటలెప్పుడు
కనుపుటముగనమ్మరాదు, - కానటుమీఁదఁగ
దరిచిరము, కనియును, వినియును
సరియఁగ నిజమెఱుఁగవలయు - నందరు తలఁపఁగ.

క॥ రాత్రుల నిద్దురలేకయు
నేత్రములంగన్నులుంచి - నేర్పుగనుండఁగ
నేత్రమునడుమను జ్యోతియు
రాత్రిఁవిఁగనవచ్చు సతంబు - ధారాళముగాఁగ,

క॥ మురువిర బాల్యావస్థను
గురుబోధచేతారకమ్ము - గొనియప్పసినై
మరువక జపియించుచునేఁ
దిరముగ నిటఁగాంచితినంత - స్థిరచిత్తుఁడనై.

క॥ ఇలగురుపుంగవు ప్రేమకెక్కెద
కలనైనను బాయకుంట - గా బహుభక్తిఁగ
దలఁచెదగురువును సతతము
కలయఁగ గురువులయవంత - గా రాజముతోఁగ.

క॥ [illegible]
[illegible]
[illegible]
[illegible]

ద్వి॥ [illegible]
[illegible]
[illegible]
[illegible]

ద్వి॥ చూచినదంతయుఁ - జూపకయుండు
దోషముసీమది - దొలఁగానిదైన
కనఁబడునంతయుఁ - గనమొప్పురాయు
కనరానిదేదైన - కనుము నీవింక.

ద్వి॥ నెరుకతోనీవును - నెమకియు మివుల
నెరుకనువిడనాడు - నేర్పుతోనీవు
విడచిన యదినీవు - విశదమేగాన
తడయకవిడువుము - ధన్యాత్ముఁడగుము.

ద్వి॥ నరయంగ పూర్ణము - నంతయుఁదెలియ
మరలయోగముసల్ప - మరలంగనేల?
ముద్రభావము నీవు - ముందుగాగనుము
భద్రమైబయలుండ - భయమేలనీకు.

ద్వి॥ దిశలన్ని నిండియు - తేటగానుండు
నిర్లేప పవనము - నిజముగాఁ లేదు
నంతరిక్షములోన - నణఁగియైయుండు
నంతయుఁ బానుగా - నలరుచున్నదియె.

ద్వి॥ కోనట నడుమను - కోనలోనుండు
దానిని తెలిసిన - దా వీడుమాయ
నందులో నాకసోఁతి - నమలంగనుండు
నందుకోదానిని - నతిదీక్షతోడ.

ద్వి॥ పరిశుద్ధజలమైన - పాఁచితాబట్టు
వరియంగమాయము - నట్లనేకలగె
పరగంగమాయయు - పరికించిచూడ
మఱువకపీయందె - మాయకన్పడును.

ద్వి॥ జడచేతనలమధ్య - జనుచుండుగాలి
పుతమిలో మనసయ్యె - పూర్వోత్తివినుము.
దానివిల్పవశెమె - ధరయందుపీకు
వనిఁబవితిబయలందు - పరగంగలేదు.

ద్వి॥ భ్రమవిషాతఫలంబు - నమలినయట్లు
కమనీయమగు మాయ - కలిగియుటలందు,
తెంకిలోనాహార - మంకిలమౌనె?
పంకజలోచనుఁ - బరికించిచూడ.

ఆత్మ ప్రబోధము.

ద్వి॥ కాంతయు కాంచన - కష్టమైయుండు
అంటిటి హేత్వము - అనువుగాఁగాంచు,
పరిశ్రాక్షభావనము - పరికించలేవు
పరికించిచూచిన - పరమందునీకు.

ద్వి॥ మాటలువినినను - మాయయు పోదు
నాటకధారుని - నమ్మంగనెఱుఁగు;
త్రికుటికోనలో - తింగ్రిజేమష్టి
లేనివఁ వెఱలేక - దేవుఁడుండంగ.

ద్వి॥ నదిగానలేకను - నటిగెందరాను
అదియు నిదియుఁగాక - నంతయునుండ
పరికించిచూచుము - పరమదేనీకు
మరుగున్నచోటును - మదిఁజూడనగును.

ద్వి॥ నిద్రకునాదియు - నిజముగాఁదెలియ
భద్రమైయుండును - భయమేలనీకు;
వెలుఁగులేకున్నచో - వెదకుట గడుసు,
వెలుఁగున్న నిజముగా - వెదకంగఁగలవు.

ద్వి॥ కూడువినకున్నను - కుదురునానీకు?
నాడులుబికఁబట్టు - నందునానీకు?
బాధలుపడుటయే - పరమమరఁబోదు
బాధలుపడనేల - పరముండగాను.

ద్వి॥ నేతినిదిన్నదో - నీకబ్బుబలము
ఘాతిలోవేయఁగ - బోయెదవేల?
పోషిననీకది - పుణ్యమెట్లయ్యెఁ
గాసిఁగాకిలనీకు - ఘనతరాదకట!

ద్వి॥ ఆలిని విడనాడ - యమరునాఖ్యాతి
తల్లిపిల్లలపైఁత - దయ బాయనగునె;
పాలింప యుడినీకు - పాడిగాదయ్య,
కావంగవలెవారి - కరుణించిచాల.

ద్వి॥ నేదేశమువనున్న - నెదిసల్పుచున్న
నాది నీవనియెడు - వదిపీఁడవలయు,
అందున మోక్షము - యమపను నీకు
పొందెడుమార్గము - బుద్ధితోవినుము.

ద్వి॥ దేవుఁడు తనువున - స్థిరముగానుండుఁ
గావున గుళ్లలో - కలజూతనేల?
గుళ్ళగబ్బిలములు - కూడియుండుటెగ
కళ్ళార సత్యము - గమనించుచాల.

ద్వి॥ నీవు విల్చినబొమ్మ - నీకేమిమొసఁగు
అవినీతితో భ్రాంతి - యందెదువేల?
కొయ్యబొమ్మనునమ్మి - కొల్చినవాఁడు
అయ్యయో మోక్షాని - కర్హుఁడెట్లగును!

ద్వి॥ మనసుఁబాటకమున - మరలింతువేనిఁ
దనరఁగనిల్చును - తప్పకనదియు,
చింతసునదిలేక - చెలఁగుచునుండు
పంతముతోనది - పరుగిడకుండ

ద్వి॥ తెలుఁగుము నీలోని - నిధి తత్త్వగరిమ
తరుగక యదినీకు - కలపనీయుండు
మఱవకయుండుము - మంచిదీవారి
కరమరుదుగఁజేసి - కనిబయలగుము.

ద్వి॥ మలమూత్రములబ్రుగ్గి - మరిపచ్చితీవు
వలనొప్పబయటను - వలదశంబములు,
నీపట్టుకలోనుండు - నిజమును గనుము
యేవునకనుఁగొందు - నిదిమాయయనుచు.

ద్వి॥ ప్రకృతిని బాగుగా - పరికించిచూడు
వికృతిని విడనాడు - విశదమౌనీకు.
నాఁడునేఁడును నీవు - నమరియున్నావు
నేఁడుమాచిననీవు - నిజమరయవలయుఁ.

ద్వి॥ కాలమునెఱుగుట - కష్టమేనీకు
కాలమువిషమింప - కష్టాలెదొరలుఁ,
యన్నింటయోర్పె నీ - కమరియుండినచోఁ
ధన్యాత్ముఁడవునీవు - తప్పకవినుము.

ద్వి॥ సాహసమున నీవు - సాధింతువేని
ఇహసౌఖ్యములనెల్లఁ - మెఱిగెదవారః
పరలోకసౌఖ్యము - దాయదునీకు
నిరతమునీరోన - విరచిమేయుండు.

ద్వి॥ ధాత్రసువిధనాకి - పరిపొందుమంటి
యూప్యులమెప్పుడి - న్యాయమేగాకః
జాతిసంపర్కము - జనులకుకీడు
వేషభాషముపైఁతి - వినుమిదియంత.

ద్వి॥ తనుపుకుమూలము - తెలియఁగలేదు
కనిసచో నదిమెల్ల - కల్లగాఁదోచు,
మాయయుఁదొలఁగిన - మఱిమిపజయతె
జయమందుగాంచిన - పరముగన్పతును.

ద్వి॥ నియతిగాఁదాటించ - స్తిమంచెదయుల
దయమొప్పునిశ్చక్షి - ప్రేమమైమెప్పు,
సమ్మనమునమదిఁ - సర్వామ్మవిరిపి
నిమ్మగాఁజూచిన - నిజముసిద్ధుడు

ద్వి॥ పాలనుతరదిన - పరిగమెన్నియగు
నీకృను పాలను - నిజమునాఁగలియు,
నరయంగడలఁచిన - యంతటనీవె,
పరమాత్మయనుటీవె - జయమునీవె

ఆ త్మ ప్ర బో ధ ము.

ద్వి॥ బయటఁజూచిన యవల - పశువులేవియు
నయనముగఁజూచిన - సంచెమివయు,
భయమునఁజూచిన - పట్టుము నీవు
నియమితమునఁదాల - నీవు నీవు కనుము.

ద్వి॥ పక్షిజీవితమీవు - పరికించుమయ్య
దక్షులులేకనే - తమ దాము బ్రతుకుట,
అడవిమృగములెట్లు - ఆహారమబ్బి
యెదలేకయుండుట - కనఁగఁ యూహించు.

ద్వి॥ భూనాగి కాహార - ముండు మంటిలోన
ఈనాటికి నిక్రిమి - కిలలద్వైతభక్తి.
పశుసంతతికి గడ్డి - పసనొందుభక్తి
కృశియింపఁబోవుగా - రూఢిగానెవియుఁ.

ద్వి॥ ప్రజకెల్లక్షుద్బీర - పట్టెవన్నంబె
నిజముగా వేషాలు - ప్రజల దంబాలు
పొందుఁబాయుము వీటి - బుద్ధితోఁగాంచి
నందిపాల్జాలు నీ - కాహారమగును.

ద్వి॥ భ్రమగాని పసిపాప - పాల్ద్రావుచుండు
నెమకి కాముఁడు స్వహ - నెంతొ చేఁబట్టి
ఇదియెంత వింతయో - మదినెంచునీవు
పదఁపడి మాయలో - మహిమెంతొ కలదు.

ద్వి॥ నిమిషసుఖపు రోత - నెంచంగనేల
గమనించి మాయను - గట్టునకుఁ ద్రోలు,
వాదభేదము లెంచ - వైరమ్ము తప్ప
ఉపయుక్తి నీకు రే - దోయి మున్ముందు.

ద్వి॥ మితభాషణము నీకు - ప్రియమలవడెనేని
సతము సద్గుణమున - సంఘములోన
ఘనత నౌన్నత్య కీర్తిఁ - గాంచి సుఖించి
మనుటయేఁగా కిహ - పరము నీకబ్బు.

ద్వి॥ మాటలకాప్పుతో - మరి లోకమెవ్వ-
నీటుగా పడిలేక - నిలువదు ఖ్యాతి
మంచి పల్కాలికిన - మర్యాదగాంచి
సంచిత జయకీర్తి - జనుచుండువెంట.

ద్వి॥ కాచుమధర్మము - కానలోనైన
దాచక ధర్మముఁ - దాల్చి చరించు
పరుసొత్తు కెపుడీవు - పరుగిడఁబోకు,
కరుణతో పేదవారిఁ - గాంచి సుఖించు.

ద్వి॥ పరమరహస్యము - బయలందునందు
మరువక చూడుము - మానకు మెపుడు.
భ్రమలుడిగియు దానిఁ - బరికించినెడల
ఏమిటియున్నది దాన - నీవెఱుఁగుమయ్య.

ద్వి॥ మనమున దాచకు - మాధ్యాత్మబోధ
ననువుగాఁ జెప్పితి - నందఱికేను
చదివినకొలఁదిగా - చవులూరుచుండు
ఆధ్యాత్మబోధిది - యాలకించండి.

ద్వి॥ వానలుకురియవు - వరుసగా మనకు,
గాన కష్టాలె పో - కరువచ్చు జగతిఁ
చిత్రములెన్నియో - క్షితిఁగల్గుచుండు
సత్రములన్న వ - సన్నదిచేదు.

ద్వి॥ కడకు రానున్నది - కష్టమే మనకు
తడయక చెడెదరు - ధైర్యములేక.
నెన్నియోఁ జిత్రము - లెన్న యీభువిని
యున్నవి చిత్ర జ - గోన్నతమయ్యె.

ద్వి॥ సస్యములకు శక్తి - సమసితాఁబోవు
నిస్సత్వమున నుంద్రు - నిజముగా ప్రజలు,
శీలమింతయులేక - చెడెదరు స్త్రీలు
మలిన భూయిష్టమై - మాటలుండున్నగ.

ద్వి॥ క్రయ విక్రయములలో - కపటమే జరుగు
న్యాయమింతయులేక - యన్యాయమమకుఁ
బడరాని యిడుమలు - పడెదరు జనులు
కడదారిఁ గనలేక - కడుఁగుందుచుంద్రు.

ద్వి॥ పరగ పల్లెలలోన - పట్నాలలోన
పరియంగసత్యము - న్యాయవిరోధి,
కరమొప్పఁగాఁజూడు - కర్మమేయుండు
నిరత మితీరిది - నిహధర్మమమరెఁ.

ద్వి॥ ఆశను గుంతలో - నందఱుఁబడిరి
నాశనమైనారు - నటుగానలేక,
అన్ని దేశములందు - ననుపుగాయున్న
అన్ని దేశాల వా - రిమరంగమెచ్చఁ.

ద్వి॥ వ్రాసితి కావ్యము - వైనముగాను
నా సహజగతుల - నయమొప్పఁదెలియ
నయమారని జగతి - నంతఁ దెల్పితిని
దయయుంచి వినుడింక - తడయక మీరు.

ద్వి॥ పరగమత్యాతముల్ - బహుపుట్టు వేగ
దొరకాని కష్టము - ల్దొలగంగఁబోవు
చూడని చిత్రము - ల్జాతురు నరుల
చూడంగఁ జూడంగ - చూతురు భ్రమతో.

ద్వి॥ కొలది దినములలోనె - కొంత మార్పుమరు
కలకీతి భ్రమలెన్నొ - కలిగి చరింప
ప్రజలందఱును జూతు - రరుదుగానింక
సుజనులు కనుడిది - సుంత యోచించి.

ద్వి॥ మొఱటపుట్టినవాడు - ముప్పుగనుండు
కులుకు పట్టినవాడు - కుపథగామనుండుఁ
చపక పట్టినవాడు - చయ్యాలరోయు
ఆడవనఁగరోఁత - అంత్యమందిటుల.

ద్వి॥ వాదించి తిట్టును - వదసనంచటను
వద్దనక తెచ్చును - వదలకచేటు
గడుసుపానితనము - కడువాడిగొలుపు
కడు చక్కనిదియైన - కాంత నమ్మకుము.

ద్వి॥ యువిద ధనమునీయ - యుబ్బితానుండు
అవమానమునఁజూచు - నదిలేనినాడు
అట్టివానిని నమ్మ - నలవిగాదయ్యో
గట్టిగా ప్రీపొందు - గట్టిపెట్టుమిక.

ద్వి॥ పురుషులపాలిటి - ఘాతము కాంత
నరులను చేఁబట్టి - నాట్యమాడించు
చూచినవారలఁ - దోచకపోదు
దోచుటయేఁగాక - త్రోయురోగముల.

ద్వి॥ మగవారినమ్మదు - మగువ యెన్నటికి
వగలాఁడి నమ్మించు - వగలు చూపుచును
పగవానినైనను - మదిఁబ్రేమఁగూర్చు
నగుమొగమ్మునజేరి - దిగనీడ్చు డబ్బు

ద్వి॥ భూమి నాదియనిన - భువినప్పు వేగ
ధామనాదియన్న - ధాము(డునప్పు
కదనధీతునిజూచి - కాలు(డునప్పు
మదిని నీకనుగాని - కనుమయ్య నీవు.

ద్వి॥ నీది నాదనినను - నీకసలు తనువు
నేదియు(గాక యు - న్నేసగెనుగాంచు,
ఐహికేచ్ఛయుబాల - సహపంచునెడి
అహితభ్రాంతిని నీవు - సమరుపరమ్ము.

ద్వి॥ నిను(బోలువారలు - నిను పీటినారు
నినుపెట్టనావేరు - వెంటరాలేరు
వట్టి భ్రమలనుగాని - మట్టిపాలేల ?
దిట్టమౌవానికి - తెలుపు నీవరయు.

ద్వి॥ ఇహముతో(గూడిమే - నీనియన్నియుండు
విహముచేతున్నదో - నేనెచెప్పుచూడ
వదలుము అహమును - వలదు నీకదియు
కదలకయుండిన - కనపడునదియు.

ద్వి॥ చూచినామనెదవు - చూడలేదెవరు
చూపుటయన బహా - చుల్కనాయేమి ?
చావు పుట్టుకలెప్పుడు - చాలనాలేవు
తపించి తరికించ(- బోవు బోమాయ.

ద్వి॥ దేవుడనేవాడు - లేడు పుట్టుకలు
కావుకాపడి పట్టి - ఘనమాయగాని
వరములిచ్చినమాట - వట్టిదేనయ్య
నిర్వికారము వరం - బెట్లిచ్చెఁగనుము.

ద్వి॥ పొట్టిశ్రీరామునకు - పొసగవరమిచ్చె
నెట్టన నెప్రాయా - నేర్పుగమనించు
నాకీతి పూర్ప్రము - నరయవరమీయ
కోరిదేవతలనిరి - గుణమింతలేక.

ద్వి॥ వారివారికిఁ దోచు - వైఖరిఁదోఁచ
కోరి గ్రంథాలెల్ల - కొమరొప్ప వ్రాయ
తాటాకుగీఁతలు - తప్పొప్పుఁజేసి
చీటాంరగోతిలో - నే ద్రోసె ప్రజల.

ద్వి॥ ఆంధ్రరాష్ట్రము నేడు - అమరియున్నట్లు
కొందరు రాజులు - కొన్నారుమున్ను.
పనుపడి యభిమాన - మున జ్యోతిఁగాంచి
తనువిది నిజమను - తలపెల్లవిడుము.

ద్వి॥ దైవములేడను - దారినే నడవఁ
దైవమున్నచో నెవరు - ధరఁజూచినారు ?
దేవుఁడే బయలన, - తెలియక వేరె
దేవుఁడనఁగ నవ్వు - దేనికిరాదు ?

ద్వి॥ నిజమిదె తెలిసికో - నీవు జ్ఞానమున
నిజమంచితివయుండు - నీయందె తాను
తికమకపడితివా - స్థిరమందలేవు
తెలివతోఁ జ్ఞాన - దీపికఁ గనుము.

ద్వి॥ వేము పుట్టుకలోన - వివిధవేదమరు
క్రమమున మూర్తికి - గతి మోక్షమమరు
శవము మూటలమోసి - గాసిలిచప్పు
నాకీతిజాడుఁడు - మారితాఁజప్పుఁ.

ద్వి॥ అన్నిఁట మనపూర్తి - మెన్ను ఫలముండె
సన్నిపరిత్యాగ - సౌఖ్యమబ్బుటచె
యన్నియు సమకూరి - ఆనందమమరు
పన్నుగా పరమాత్మ - భ్రాంతి కల్గుటచె.

ద్వి॥ పరపదదిద్దలు - వచ్చునా నీకు ?
పరివిగా నొసఁగెను - ప్రియుఁడుండగాను,
అగినకామము - ఆరయ శాంతించు
సాగిలపడితివా - శ్రమతప్పు. రేమ.

ద్వి॥ తీర్థయాత్రలుసేయ - త్రిప్పలుకాక
అర్థమ్ము శాకిరి - మంత స్వార్థమ్ము
గృహమున సౌఖ్యమ్ము - గుమఁగూడియుంచ
మహినేలయాత్రలు - మరిజేయ నీకు.

ద్వి॥ పతులకు పరమౌట - పాడియా స్త్రీకి
పసపకు మిది యాంధ్ర - మహిళకు లోటు.
ద్రౌపది కేవురు - తగుపత్తు లన్న
నుపమంపకది స్వల్ప - నుతిగాగ వేరె ?

ద్వి॥ జాడలబొందీవు - జనకుమోతల్లి !
వాడలనమ్మువో - వదలదుపేటు,
మానమమ్ముట ధర్మ - మార్గ మెట్లగును
యానందమేనీకు - ఆత్మాభిజ్యోతి !

ద్వి॥ లోకపు శోకదక్ - లోటుతేఁ జెప్పు
ప్రాకటముగ దుఃఖ - పడవద్దు మాత !
పసిపాపలతో భర్త - ప్రాప్తున్నవాలు
పసఁగూర్చు సౌఖ్యాలు - పాయకయుందు.

ద్వి॥ బోటినీవనయమ్మ - పూజించుధవుని
కోటితీర్థాలు నీ - కున్నట్లెయగును,
ఇంటిదీపమువీడి - యిరుగింటి దివిటి
మంటగోరినయట్లు - మడియంగనేల ?

ద్వి॥ మురికిలోనఁ బుట్టి - మురికిన పెరిగి
మరిమూటమమరని - భ్రాంతేల నీకు,
కుళ్ళులోన క్రిములు - కొన్నిపుట్టినవి
తెలిసియుఁ మీదట - తెలివేలరాదు.

ద్వి॥ అండమండమనఁ గొన్ని - నఖమునఁ గొన్ని
నిండుగా గర్భాన - నిలిచియుఁబుట్టె
మాపుతోకొన్ని - సూత్రాలకొన్ని
చేష్టగా నిటుపుట్టి - నెటులొప్పెననిరి.

ద్వి॥ ఇది యంత్రమాయగా - నెఱుఁగుము నీవు
పదఁపడి భ్రమగాక - మరి వేరెకలదె ?
నావు ప్రయుక్తి తెలుపు - నాంగామాయ
నీవు పుట్టితివింక - నిలిచియుండెదవ ?

ద్వి॥ మన తల్లిదండ్రులు - మరమందినారు
మనము చేసినతిరిగి - మరలి రాలేరు,
వచ్చినవారలు - పనిరి, రారయ్య
వచ్చి యిచ్చినదంత - వట్టిదేనయ్య.

ద్వి॥ అది తెలియకెందరో - మదిఁగుందినారు
మదిలము లేకయు - మరుగిడినారు
నరయంగ నివియన్ని - నమ్మరాదయ్య
వెదవక చూడుము - తెలిసి నీయందు.

ద్వి॥ భ్రమపడి పరికిపై - పారకుమెపుడు
నమరంగ తలచఁగ - నది తేలిపోవు
నావు బ్రతుకులు రెంటి - సారముఁదెలియ
నీవు సన్నియుఁజాల - నేర్పంగవచ్చు.

ద్వి॥ జోకమై మేకల - నేకములున్న
చక్కఁగా తల్లితోఁ - జరచేయ బిడ్డ,
తల్లి పిల్లకు పాలఁ - దనివారఁ గుడుపుఁ
యుల్లసించుటలనే - యూహింపు మిగుల.

ద్వి॥ అగ్నికి చెదలంటునా - యూషరంబు
నగ్నమైయుండును - వటుగఁ జూచినచో
మరిరాదు మాయయు - మానిఁ జెప్పెనని
దరిదాపుఁ జేరదు - తనుఁ దాను తెలియ.

ద్వి॥ ముఖమున బాపల - నుదయించె నంఘ్రి
పదఁబడి శూద్రులు - పాదజులైరి,
పుట్టుకకై యోని - పుట్టియుండంగ
ని, ట్లయోనితొ పిఁ - జెప్పొచ్చినారు.

ద్వి॥ కర్ణమునఁ బుట్టుట - కలదె లోకమున
కర్ణుండు దివికెట్లు - కలిగినాడనిరి
సంపర్కమెచటనో - జననమాచోట,
దాంపత్యమిటులయ్యె - ధరనెట్టులొప్పు.

ద్వి॥ ఖరమున గాంగేయు - కలిగినాడనిరి
కరి మొప్ప చిలుక తా - గనె శుకునయఁ
ఎలుఁగు జాంబవంతు - నెట్లని కనియెఁ
పలికినఁ జాలునే - పండంటినోట?

ద్వి॥ చెంచుబాలికఁ గని - చేపట్టఁదలఁచి
పొంచి పెంచలస్వామి - భువిగిరులెంట
తిప్పలు పడినట్టి - స్థితులెల్లఁ గాంచి
తప్పుగా దేవుఁడని - తలఁచబడ్డాన ?

ద్వి॥ అత్తతోఁ భోగించె - నాదివిష్ణుండు
హితమని బ్రహ్మయుఁ - గూతురుఁ బొందె
మతిమంతులయ్యును - మర్యాదవిడువ
గతిలేక దేవులని - గణుతింపఁదగున ?

ద్వి॥ వ్యాసుండు మునివరి - వదినను బొందె
దాసులకానేల ? - తరుణులయెడల,
గురు కోమలినిఁ బొందె - కుముదబాంధవుఁడు
వరుసకులోనైన - వనిఁ బూననేల ?

ద్వి॥ కోడలిఁ బ్రేమించె - కోరి రావణుఁడు
మాతఁగా న్యాయమే - చెప్ప మునినాకా
తమ్మునిసతిఁ వాలి - తనవారఁగలిసెఁ
సమ్మతిగా వీరి - సరినెంచఁదగునె ?

ద్వి॥ దేవతలకు పెద్ద - దేవేంద్రుఁడయ్యు
అవమానమును వీడి - హల్యనుపొంది
అట్లె " జట్లఫిరంగి " యంటి బాధింప
దిట్టమౌ వదిసూరు - దివ్యాత్ములనిరి.

ద్వి॥ అప్రతిష్ఠలు వీరి - నవలఁ బోసిక
సుప్రతీతపు దేవ - సూక్తి మెరిపెట్టి
దేవతలీని - దేవగుడినిల్పఁ
అవమానమేగాదె - యట్లు మ్రొక్కఁ మనకు.

ద్వి॥ ఇటువంటి కథలను - నెన్నియోయల్లి
తాటియాకులనింపి - తాఁజెప్పుట, మరి
లోకానికొక గొప్ప - లోటు చేకూర్చి
సాకారమెటు దేవ - సంబంధమునకు.

ద్వి॥ పరనారిఁగోరుట - పాపమనిపలుకు
దొంగలే యారీతిగా - దుడుకులుచేసి
గుడిమారి దేవులని - కూర్చొనియుండ
వెదలి వారికిమ్రొక్కుట - కేలపెట్టెదరు !

ద్వి॥ నాఁటివారలకంటె - నయమందిరిపుడు
పాటిగాఁ బరికించ - పదిరెట్లు నయము,
మరియేల వారికి - మర్యాదనొసఁగ
మీరి వారికి మ్రొక్కఁ - మీదెగా తప్పు.

ద్వి॥ పొట్టకూఁటికి యింత - బుద్ధిఁబోనాడి
నెట్టన ప్రజకు మే - లెట్టిదికేని
మోసఁప్రయుక్తుల - మునుకొనికూర్చు
దోషకారులమాట - దోషమేసుంది !

ద్వి॥ కాని బోధింపంగ - గలిగినారనియుఁ
మనమున, స్వేచ్ఛతో - జనియించిరనిరి
నోఁటికొచ్చినకూఁత - నోర్చుట తగునె
కూటికి వచ్చిన - కూళవల్కులివి.

ద్వి॥ కుమ్మరిమను చెప్పి - కుమరుగాఁ బెట్టి
నమ్మి గంగమ్మని - నదివీథినుంచి
వంగ పొక్కించ్లను - బలిపెట్టనేల ?
వరికింప యిటుచేయ . పాడియేమిక.

ద్వి॥ గంగమ్మ సేయంచె - కరమొప్పనుంత
సంగతి తెలియక - సందిగ్ధమేల,
నేను నీవనుదాని - నింక బలిఁబెట్టి
మానిన, సౌఖ్యము - బాయకయుండు.

ద్వి॥ మనకిన్ని దేవతలు - మఱిమెట్టుకొచ్చెఁ
దనరఁ జచ్చినవారి - దైవమనిచెప్ప
నోరెట్టులాడెను - మనువనుమీకు
మఱి మాయవాదులు - మాటలుఁగాక.

ద్వి॥ చచ్చినవారిని - సాకుతోఁగొల్చ
వచ్చునే మోక్షము - వదితప్పు, నింక
చెట్టుపుట్టను బట్టఁ - జెడుజోగికిలను
మట్టుమర్యాదలు - మఱికెగ్గబోవు.

ద్వి॥ పుట్టుకదారము - పొలుపార(జుట్టి
అట్టె పాల్పోసిన - యమరునె సుఖము,
యింత వెఱ్ఱితనము - యేలనోయమ్మ
అంతయు నీయందె - అమరియేయుండ.

ద్వి॥ అదిసుంత నెఱుగవు - యట నీవువాల
పద(పడి దారాలు - పచలుసుచుట్ట(
గుడుదుకున్నచో నింక - గోడుండ(బోదు
మదమును(జేయక - మానుమోయమ్మ.

ద్వి॥ జనవన్ని వృషభాలు - బ్రద్దలుకొట్టి
మసలకయుందును - మసుతలుపీకి
అహామునస్నైజంప - సన్నియునమరు
నిహాపరసంపద - నిలచియేయుండు.

ద్వి॥ నక్క్రబిగువు నీవు - నయబొప్ప(బట్టి
చిక్కెక యదినిమ్ము(- జీరాకుపరచు
ఘనయోగము(- దలంప కష్టమేనీకు
నిను నీవు కనుగొన్న - నీదెపో ఘనత.

ద్వి॥ కనగ నీటిలోపెన్న - కరియకయుండు
విను చింతపండుకు - పేరుండుదెరు(
మన్నుకప్పుసగన - కుందునే బుధవ
నమ్ముము యదిమాయ - యంటదు నిన్ను.

ద్వి॥ కోతికి టెంకాయ - కుదరదు తినను
నాతిని షండుఁడు - నటుపొందలేఁడు
సత్యము వినవాడ - జనునె నీకయ్యా
తత్వము నీయందె - తప్పకయుండ.

ద్వి॥ మనసునిల్పి సుబుద్ధి - మన్నింపవమ్మ
వనమున చరియింప - వట్టిదేనమ్మ
నీలోని దానిని - నిజముగాఁ దెలియ
నేలోకముననున్న - నెటనున్న నొకటె.

ద్వి॥ కూటికింతయు లేక - కుములుచునుండ
మేటికో తినకను - మెచ్చుచునుండ
లోకచిత్రము చూడ - లోభమేనమ్మ
ప్రాకటమున నీవు - పరికించిచూడు.

ద్వి॥ ప్రాపంచికాకృతి - పరగఁ జూచినచో
లోపంబులే, యెందు - లో లేదునిజము
యీలోకమేమిదో - యెఱుగంగలేము
లోలోనఁ దెలిసిన - లోకమేమాయ.

ద్వి॥ అన్యోన్య కలహాల - యార్భాటములను
సన్యాసివేషాల - జతజూసినారు
గృహకృత్యమునలేక - కదురదు మమత
ఇహసౌఖ్యమమరక - యెటులుండుమనసు.

ద్వి॥ కడనుండచిక్కులు. - కష్టమేలేదు
నడతమంచిదియున్న - నన్నియునందు
నిజపాదములనుగాంచి - నిజభక్తినెఱప
సుజనత్వమమరును - సుఖముబ్బునయ్య.

ద్వి॥ కాకియొక్కటి కూయ - క్రమమన్నియుఁడు
నొకఁడేదివాగిన - నౌనరనందఱలె
నిజా నిజములెంచ - నేరరు ప్రజలు
మఱమలెంచుదు రెంతొ - సున్నితవారి.

ద్వి॥ నాగురుగృపచేత - నరసితి నిజము
బాగుగ దబ్బరల్ - బాఱద్రోలితిని
అటులుండ కష్టము - లమరంగరావు
మటుమాయమై యన్ని - పాఱిచరించు.

ద్వి॥ భ్రమలన్ని తొలఁగును - బయలనుగన్న
నీమము నిష్ఠయు - నీటిలోఁగలిసె
నాగురుమహిమమ్ము - నరయంగఁగంటి
దాగిన దానిని - తప్పకకంటి.

ద్వి॥ తత్వముకానిది - తక్షణమె విడి
తత్వరహస్యము - తప్పకనెఱుఁగు
ఆత్మస్వరూపము - నంతయుఁజూడ
నాత్మను నేవేళ - నానందపడుచు.

ద్వి॥ సుఖ దుఃఖములు నీకు - చూడంగలేవు
అఖిలము తానయ్యె - నందక యుంత
కష్టము నొందకు - కినఁబడకుండు
కష్ట సుఖమ్ములు - కర్మమువశమ్ము.

ద్వి॥ పరమాత్మరూపము - పరగదెలిసిన
మరిమరి యమనస్క - భావంబునయ్యెఁ
దారకముమనసు - ధారిణీముద్ర
లారయనైదును - నైయుండు నిజము.

ద్వి॥ భూచరిమధ్యమ - భూతేశవిమల
ఖేచరిగా షణ్ము - ఖియు నొప్పియుండ
శాంభవి యనియెడు - పరమొప్పియుండ
గాంభీరమగు నీని - గమనించిచూడు.

ద్వి॥ పరిశుద్ధిఁజేయుము - భావంబునెపుడు
మరిజాడ యమనస్క - మదిభావముంచి
పరముగనెద నీవు - బ్రహ్మాదాత్మవాడు
నెఱవిధిగాకింక - వేరె లేదయ్య.

ద్వి॥ తూర్యావస్థ నెపుడు - తొలఁగి పోనీక
మరి బ్రహ్మరంధ్రాన - మనువక చూడు
పరిపూర్ణదీప్తియుఁ - దాపకయుంటు
కరమొప్పు నీలాట - క్రమమెఱికమను.

ద్వి॥. పరిశుద్ధమైనది - పరిపూర్ణమెంచు
మతి యదిసత్యము - మదినిశ్చయించు
నెందమాత్రులయందు - నెటులుండునటులు
నందయునాప్ప ని - న్నుంచిచేయుందు.

ద్వి॥ దేవకీ సుతునెంచ - దేహమరాదు
దేవుఁడటంచును - తెలుపంగనేల
రూపు నామక్రియలు - రూఢిగాఁ లేక
ప్రాపైనవాఁడెపో - పరమాత్ముఁడనన.

ద్వి॥ తమమును సత్త్వంబు - త్రైత్వమౌనంగ
నీమదిఁ గోర్కెలు - నీవు సిద్ధించు
వెరవక నియమంబు - విస్తరించినదాక
నిరతమై సేవలు - నిలచియున్నదిగ.

ద్వి॥ పైమించెట్టి యుంటఁ - బలిపమాంటిపేని
కరుణించి దేవుఁడు - కాపాడునెసా ?
పరగకష్టముచేయు - ఫలితమొసంగి
నిరతము దేవుఁడు - వినుఁగాచియుండు.

ద్వి॥ జన్మమొసఁగినవాఁడు - జనకుండుగాని
వినుమొకదేవుఁడు - నేరెంచరేమ
అది యస్నియదనను - అనుభవించియును
మది దేవుఁడను నను - మాటలవేల ?

కడకు వేదములన్ని - క్రమమొప్పచూడ
కడఁగికర్తయెలేక - కర్మబోధించె
జ్ఞానమజ్ఞానసం - గతి యెరఁగ గర్త
మానుగా నిడిచాల - మర్మబోధనము.

మూలములేనిదే - మురికిదేహమ్ము
వేలకో, తెలియుచో - నేమియులేదు
తనకుఁదాస్వతంత్రమై - తలఁపడియుండ
మనమున గట్టిగా - మఱి నమ్మియుండు.

ఇది మహా అద్వైత - మిది తత్వమయ్య
వదిలముగ నిడిచాల - పాటింతువేని
తలఁప శరీరము - తర్కింపలేదు
విలమన్నదంతయు - నిజముగాదయ్య.

అచలముండగ భ్రాంతి - వందెదువేల?
సుచరిత్ర మజ్ఞాన - సూత్రమువరయు
పరిపూర్ణమున్నది - పరమదిగాను
పదులిదిగావక - వశియించివారు.

చిత్తు వేనామవది - నిజముగాపీడ
ఆవపలోపంత - బట్టబయలగు
రాజబోకలులేక - రాజిల్లుచుండు
...కమై యంతట - యిమిడియేయుండు.

ద్వి॥ నెఱుకలేనిదిగాన - నిశ్శ్రమమయ్యె
పరులకుఁబోధను - పరమందుచూడ
దానియంతట యది - దాఁగియున్నదియు
గానకయున్నది - కనఁబడుచుండు.

ద్వి॥ బయలనుచూచుట - బహుకష్టమయ్యె
నయమునఁ దిలకింప - సందేహపడు
సాధనలేకనే - సమముగానుండు
వేదనపడనేల - వేగమెఱుకనుము.

ద్వి॥ సర్వమునంతట - సమముగానుండు
మర్త్యయంతయునది - యుండును నిజమును.
విడువదు పట్టదు - విహరింపఁబోదు
ఆడదు పాడదు - అన్నిటనుండు.

ద్వి॥ చూడదు వినదది - చూపింపలేదు
పాడదు పెరుగదు - వైఖరిలేదు
నిజముగా చైతన్య - నిశ్చలమ్మగును
నిజపదమదిగాదు - నేర్చిజపింప.

ద్వి॥ మాయవీడిన లోక - మనుటదిలేదు
మాయలో బంధాల్కు - మరికట్టియుండు
భక్తివైరాగ్యము - బహుచెప్పలేదు
ముక్తి శక్తులు రెంటి - మూలమేలేదు.

ద్వి॥ స్వప్నసుషుప్తుల - సౌఖ్యమేసున్న
గొప్పగాదది వైలు - గుర్తించిమనుము
సగుణ నిర్గుణములు - సమముగానుండు
పగులదు విరుగదు - పట్టినరాదు.

ద్వి॥ నేనవికారుండ - నిష్ప్రంచమరయ
మనమునఁ దలఁచుము - మరివీడమమత
నిర్వికారుండను - నిరామయుండు
నిర్మమయుండగు - సర్వసముండు.

ద్వి॥ స్వీయసచ్చిదానంద - వ్యక్తముగాక
నయముగఁ జూచిన - నందెదు ముక్తి
పరిపూర్ణ నిర్గుణ - ప్రబలమైయుండ
మరువకఁచూడు నీ - మది మమతవిడి

ద్వి॥ పరమాత్మయంచును - పదఁపడిచూడ
మరల యీజన్మము - మరిరాదుముందు
సతతమ్ము తనుగాంచు - సజ్జనులకును
మతములేటికి తంత్ర - మంత్రములేల ?

ద్వి॥ వంచనలేకనే - వలనుచెప్పితిని
నంచితముగఁజేయు - నదియుమేలౌను
వంచన నినుబాల - ముంచివేయునుగ
మంచిచేసిన నీకు - మరి సుఖమబ్బు.

ద్వి॥ పుట్టని చావని - మూలముఁదెలియ
నెట్టిన మాయవి - నెఱఁగెదవునీవు
భ్రాంతిదావీడదు - భావ్యమువీడ
కార్యము గ్రహియించె - గడచి సాధించు.

ద్వి॥ ప్రకృతి పురుషుండు - పరగంగనేనె
ఆకృతిలేకనే - వంతటనుండి
సకలమునావరించి - చయ్యనమందు
ప్రకటితమనువట్టి - భావనగమము.

ద్వి॥ జలము తామరయాంద్ల - పసఁగాంచబడేమి
నిక హంసయున్నన్ - నెఱిఁగినవాఁడు
జయములఁగాంచగలేడు - మరి మూర్ఖుఁడరయ
నియమములతోఁగూడి - నేర్పునర్పిమ్ము.

ద్వి॥ ప్రకృతిద్వయమును - బంధమోక్షంబు
ప్రకృతియే మరి - పరికింపమాయ
మాయ తలఁగుటఁదొట - మదినెంచవలయు
హాయిగానుండుట - కనువైనచోటు.

ద్వి॥ పవిత్రమగుదాని - పరికింపుమెప్పుడు
తవిలిసౌఖ్యము నీకు - దానియెసంగు
అపవిత్రమగునది - యంటకుమెప్పుడు
యుపకరింపదెమనెట్టి - యూహనుండకుము.

ద్వి॥ క్షేత్రములేకుండ - క్షేత్రజ్ఞుఁడేది
క్షేత్ర క్షేత్రజ్ఞులు - కలియుండకున్న
సుఖ దుఃఖ సహితము - నానేర్పుతోడ
అఖిలము నీలోనె - యమరియుండు.

ద్వి॥ కేవలాత్మకు మనః - క్లేశంబుతోడి
భావన మరణంబు - పరికింపలేము
దేహముతో నన్ను - తెంచుకపోనె
మోహ నిర్గుణములు - మొనసిరహించె.

ద్వి॥ నేను నీవనినదె - నిజమాపదరయ
పనుపడినెఱుఁగదు - తృప్తమో, లయము,
పుట్టియు పెరుగుట - పుట్టఁబోయెడిది.
నెట్టిన నెఱుఁగదు - నేదియుఁగనక.

ద్వి॥ చిత్తమాయావిద్య - స్థిరముగా లేదు
సత్తు చిత్తులు రెండు - సమసిపోవంగ
నంతయుఁదానయె - నలరుచున్నదియు
నింతకు మరివేరె - నికనేమిచెప్పఁ.

ద్వి॥ సచ్చిదానందము - సరగునుచూడు
విచ్చిన హృదయమ్ము - వివరించు నీకు
నెరుకమరుపు రెంటి - నెరుగంగలేవు
మరుపుచో పెరుఁగుము - మదిచూడుమింక.

ద్వి॥ నిజగురుదగ్గర - నెఱుఁగుటవలన
సుజనకీర్తులు నీకు - సూటిగాఁ గలుగు
వ్యవహారకాలము - వ్యర్థపరచక
వివరించి కనినచో - నెఱుఁగుబ్రహ్మమ్ము.

ద్వి॥ ధర్మ మధర్మము - తప్పక మరుగ
నిర్మలత్వము తాను - నీయందు మునుగ
వెలుపల లోపల - వెలితిలేకుండ
కలుగుదే పరిపూర్ణ - క్రమముంచుఁదెలియు.

ద్వి॥ నాలోవిభావము - నంత దెల్పితిని
వేరేటు లేకయు - నిలలోని ప్రజకు
పరమబ్బు జనులకు - పదిలముగాను
పరమార్థము దీని - పాటింపఁదగును.

ద్వి॥ ధరరహస్యములెల్ల - దగఁజెప్పినాఁడ
పరమరహస్యపు - భావమూహింప
తుది మొదలిక లేక - త్రోవగాన్పించు
మదినెంచువారికే - మచ్చుమంత్రమ్ము.

ద్వి॥ పొత్తిగాలేనిదే - భువినంతమేందు
హత్తిమాయగ సర్వ - మనుచిపేయుంతు
సేదియుఁగాకుండ - నిలపితానుండ
అదియచలము పూర్ణ - మనుచొప్పువాగ.

ద్వి॥ నొకయధట్మని మోయ - నొక్కక ధరణి
ప్రకటితముగఁజెప్పెఁ - బ్రహ్మతో మున్ను
సర్వుల ధర్మాన - సాఁగిన నేను
యార్వదే భూదేవి - యాకసగుబాటు ?

ద్వి॥ గడ్డాలు మీసాలు - కడుపెంచినాన
పెద్ద పేల్చడిగిరి - చెడుఁగాకిపేర
ఫలిత మిసుమంత - ప్రాప్తమే జగతి ?
వలనొప్ప వేషాలు - వద్దు వద్దంటి.

ద్వి॥ గురుశిష్యధర్మము - కుంభినిలోన
మరువరానిది కీని - మరినిందఁగనక
గురుఁడే చేప్పుండని - గురినిల్పుమయ్య
గురుడన బయలని - గురుతేడుమయ్య.

ద్వి॥ పరులఁజూచిన రీతి - వరయకుమయ్య
పరుడఁని గురునింద - పడఁబోకుమరయ
గురుఁడు చెప్పకున్న - కోపింపకిబోకు
గురుసేవలోముక్తి - కూడియున్నదిగ.

ద్వి॥ నాగురుండిటుచెప్ప - వయమూరగాను
జోగిమాటలుకావు - జోడించిచూడ
పరులతో కలహము - పరి చెడనేల
పరులు విన్నేమన్న పరకాకోపమ్ము.

ద్వి॥ పోరానిచోట్లకు - పోయెదవేల
రారానిమాటలు - రాలేకపోవు
జారుల చోరుల - జతనుండకెపుడు
కూరిమితో నింద - కును జంకుమెపుడు.

ద్వి॥ ఆధ్యాత్మమే నీకు - ఆధ్యాత్మబోధ
ఆధ్యాత్మమే బ్రహ్మ - మరయనీయందు
లోకుల భ్రమలకు - లోఁబడఁబోకు
నీకు మించినపని - నీవు చేయకుము.

ద్వి॥ కర్మనుదాటుట - కష్టతరమ్ము
నిర్మలముగనుండ - నిన్నంటదెపుడు
సోహసోహంబంచు - సోపానమెఱిఁగి
నూహతో నావటిపై - నావరంగఁజూడు.

ద్వి॥ తాఁజేయు బొమ్మలు - తమకు దేవతల ?
జేజేలు యవరయ్యా - చెప్పఁమనమేగ ?
నిజముగా దైవంబు - నీలోనఁ గలదు
తేజముఁ గాంచుము - తెలివొంది నీవు.

ద్వి॥ త్రోవఁగానక నీవు - తొందరపడకు
త్రోవ నీకుండగ - తొలఁగెదవేల ?
కామము లేకున్న - కాదు కార్యమ్ము
కామమనగ కోర్కె - కడతేరలేవు.

ద్వి॥ కష్టమైనది మరి - కామమే మనకు
నిష్ఠతో నీవును - నిలచి కనంగ
చిత్తముత్తది యంచు - చెలఁగుము నీవు
హత్తుగా వదియుము - వఱఁగిమేయుండు.

ద్వి॥ మనసు లేనిదంచు - మరినమ్మవలయు
మనయూసమార్గము - చూపెద గనుము
నాపల్కు నీమది - నమ్మితివేని
చూపు కందనిదంత - చూపెదువింక.

ద్వి॥ పున్నమవెన్నెల - పూర్వభాగమున
వున్నది నీయందు - నూహింప జ్యోతి
చిత్కళల్ జూడంగ - చెందు చోద్యమ్ము
సత్కళల్ గాంచిన - సరిపడు పరము.

ద్వి॥ భక్తికిమించిన - బలమికలేదు
భక్తుల పోషదే - ముక్తికి దారి
చెప్పెద నొకమాట - చెవియొగ్గివినుము
తప్పక నీకింక - దారియొసంగు.

ద్వి॥ తారకమెప్పుడు - తలచంగవలయు
తలచిన నీలోనె - తన్మయమౌను
తారకమున జ్యోతిఁ - దర్శించు, టరయ
నేరిచితివ నీవు - నిలచును ముక్తి.

ద్వి॥ ముక్తి కాంతనుచూడ - ముదమొప్పఁగాను
భక్తి ప్రాధాన్యము - ప్రజలందరకును
శక్తితో సాధింప - సమకూడఁగలదు
యుక్తులుసాగవు - యూహాకురాదు.

ద్వి॥ నీవు యెందుండిన - నిను నీవు కనుము
భవుఁడు నీలోనుండు - బాటగుర్తించు
మానవసేవయే - మాధవసేవ
మానక యొనరించ - మార్గముకలుగు.

ద్వి॥ భవుఁడు, మాధవుఁడన - పరిపూర్ణమౌను
దేవునకేనాడు - స్థిరనామముండె ?
ఇతర దైవమ్ములు - యేలకో నీకు
సతతము పరిపూర్ణ - మతికల్గనేని.

ద్వి॥ కొయ్యలు రాళ్ళను - కోరి మ్రొక్కఁ దివ
యియ్యవు నీకేమి - యెచటనుగాని
అయ్యయో యీవెఱ్ఱి - యన్యాయమేల ?
వెయ్యి దండాల్దొంగ - వేషాలుకాని.

ద్వి॥ నిద్రనాదియు నేర - నిర్మలుఁడీవు
భద్రమైయుండెదు - భయమేలనోయి
కలసుషుప్తియు రెండు - కలియకయుండు
సులభమున దికన - సూత్రమెఱిఁగిన.

ద్వి॥ చీఁకటి వెలుతురుఁ - జేరఁగరాదు
నీకుజెప్పెద విను - నేర్పుతోఁదాని .
లేక యున్నది యది - లేకనేయుండు
యేకమైయొప్పను - యేచోఁటనుండు.

ద్వి॥ పంచభూతములెన్న - పంచేంద్రియములు
వెంచంగ భూతము - లిరువదియైదు
నిరువదియైదింట - నిఱుపజేష్టుండు
నిరువదారవదాత్మ - నికనేలచెప్ప. -

ద్వి॥ నిరువదేడవదేగ - నిలకేవలాత్మ
పరువక మీతీరు - మహాత్మ నీవు
కేవలాత్మకు నంత - క్రిందమౌతుఁదప
ద్రోషఁగాంచుము దీని - తొలఁగిపోనీక.

ద్వి॥ త్రిగుణములును నీకు - స్వతంత్రమగయ
త్రిగుణము లేనిచో - స్వతంత్రమేది ?
తంత్రము లేకున్న - తనువికలేదు
జంత్రరీతినిగన్న - చావులేదయ.

ద్వి॥ ఆత్మను నెఱుఁగక - అల్లాడనేల
ఆత్మ పరమాత్మ - అంతయుఁ మాయ
నీ తనువందున - నిరతమునుండు
ఆతతముగచూడ - నంతయునుండు.

ద్వి॥ రూపునామక్రియ - బ్రాంతిగాదేవు
దాపుల కావల - దాట్చుటే వెఱుఁగు
ఇది యతారకమని - యెఱిఁగితివేని
పరఁపడివేగమే - పరమందఁగలవు.

ద్వి॥ నాదబిందుబు రెండు - నయమొప్పఁజూడ
పాదుకొని కళయంత - పదిలమైయుండు
తనుఁ దాను కనుగొన్న - తనుపదియేల
తమఁ దాను కాంచుటే - తత్త్వచింతనము.

ద్వి॥ నిఖిల భూతములందు - నిండుగానుండి
అఖిలమ్ము తానయై - యలరుచునుండు
దొంగత్రోవలు నీవు - తొలఁగి చరింపు
సాంగముగా నీవు - సాధించు మనసి.

ద్వి॥ భ్రాంతిచే నన్నియుఁ - బ్రబలమైయుండు
భ్రాంతిని విడనాడ - బ్రహ్మమే నీవు
పరమాత్మయని నీవు - పరుగిడఁబోకు
పరమాత్మ యనమాయ - పరికించిచూడ.

ద్వి॥ ఇంద్రజాలము నీవు - వివరముదెలియ
యింద్రియ మనసులు - నిజముగాలేవు
అమనస్క భావంబు - అందగా నీకు
అమనస్క మనగను - అంతయుఁ బూతు.

ద్వి॥ శాస్త్రవాసన నీవు - చపలము గూర్చు
శాస్త్రములో లేదు - చదువంగలేదు
ఆత్మతత్వము నీకు - నరయంగఁదెలియ
ఆత్మ తన్మయతను - అందిసుఖించు.

ద్వి॥ ఇక నీకుఁజెప్పెద - వినుమపలమ్మ
యకలంకమైనట్టి - యచలముఁగన్న
పరిపూర్ణమేయగు - పదిలముగాను
నరయ ముద్రభావ - నైపుణిలేదు.

ద్వి॥ భక్తియుఁ గాదది - పరికించితేని
ముక్తియుఁ గాదది - మునికొనిచూడ
రూపముగాదు వి - రూపించగాను
పాపమనఁగరాదు - పరిపూర్ణ మదియే.

ద్వి॥ సద్గుణిమూచన - బాలగా వలయు
సద్గుణేకయునది - సమముగామందు
అన్నిటికపతం - అమరియేయుంచు
అన్ని మూర్తులుగాదు - అమరులు, గాదు.

ద్వి॥ పుట్టువది గాదు - పుట్టను బోదు
పుట్టు గిట్టుకలు యే - పూర్వములేవు
మాయయగు నాత్మ - మాయమేఁగాక
నే యుపాయము విను - విక చూడలేవు.

ద్వి॥ ఆత్మ కల్పించెను - అన్ని జీవులను
ఆత్మ లేకున్నచో - అన్నియుళక్కి
లేనివి లేకున్న - లేక నీవుండి
కానినయంతట - కనఁబడుజ్యోతి.

ద్వి॥ నేరుఁదాటిన మఱి - యేల సాధనము
మరి మాయఁదాటిన - మాటలవేల ?
సంచితజ్ఞానము - సమకూడవలయు
అంచితముగ మాట - లాలించరయ్యా !

ద్వి॥ పూనదు మానదు - పూనింపఁబోదు
హాని వృద్ధులులేవు - హాస్యమ్ముకాదు
అండాండముకాదు - హరియునుకాదు
పిండాండమును కాదు - పిత్రులనకాదు.

ద్వి॥ సూర్య చంద్రులుకాదు - సురలునుకాదు
ఆర్యులా ? కానది - యుతవియుకాదు
తారలుకొండు గం - ఘమ్ములా ? కాదు
చరముగాదదియు, య - చలముతాకాన.

ద్వి॥ చులకనగా దాని - చూడలేవయ్యా
చలనము లేకను - చరియించుచుండు
క్రిందను మీదను - ప్రియమారనుండు
అందున యిందున - అమరి తానుండు.

ద్వి॥ వనములనుండిన - వట్టిదేనయ్యా
అనయమ్ము మునిగిన - యగు పనిచేటు
అరయస్నానముచేయ ఆరోగ్యమమరు
సిరు చేతితోగొట్ట - పికేటి ముక్తి.

ద్వి॥ ఏకాంతమున నుండ - నేమి నీకమరు
ఆకారమేలేని - యది కాంచుమయ్య
యెఱుఁగలేవిదంచు - నెఱిఁగి వర్తించు
యెఱిఁగిన వావల - నేమియులేదు.

ద్వి॥ మాయయున్నది యన - మరి చెప్పరాదు
మాయ యెన్నఁడులేదు - మరి బయలందు
పరిపూర్ణ మెఱిఁగిన - భ్రాంతియేలేదు
నెఱుక మాయమైన - నేమున్నది కను.

ద్వి॥ తాను బ్రహ్మముగాంచి - తంచునుపల్కు
తానవఁగాలేఁడు - తానెట్లు కాంచెఁ
రవిబింబమే శూన్య - ప్రదమైయొప్ప
రవిజాడఁజెప్పెద - రనఁజీకటేడ ?

ద్వి॥ చూచితిమనెదవు - చూచినదేది ?
దోఁచిన దోఁచదు - దోఁచినదేది ?
కానగానలేకను - గోచర శూన్య
మనదాను యింకెట్లు - మఱలఁ జూచెనొకొ.

ద్వి॥ దైవమొక్కఁడటంచు - ధారుణిఁ బ్రజలు
భావనతోపల్కు - మాటలేగాని
యెందు యేరీతుగా - యేర్పడకలఁడో ?
సంధిగ్ధమై ప్రజల్ - సతమతించారు.

ద్వి॥ భావన శుద్ధిని - బ్రకించెవనిరి
యేపున తినతండ్రి - యేల జప్పెనొకొ ?
అట్టి రాముని దేవుఁ - డని భ్రాంతితోడ
వెట్టనఁ గొల్చుట - కేపాటిబుద్ధి ?

ద్వి॥ హస్తినాపురి "ఢిల్లి" - యని నేడు యనిరి
సుస్థిరమ్ముగ కొన్ని - సూచనలుండ,
యమలోకమనునది - యాఁటనుదేశ ?
క్రమమెప్పుఁ గ్రోధమే - గమనించె నెమ్ముఁదు

ద్వి॥ ఈకీతినేఁ జెప్ప - వింగితమెల్ల
మీరెట్లు యూహించి - మెలఁగెదరోకా
న్యాయరీతిని మీరు - నయముగ గాంచి
రయమార మన్నింప - రావు క్రోధములు.

ద్వి॥ ఆంధ్రదేశాభ్యుద - యమ్మునే నెంచి
సాక్ష్యమైనంతవి - జాటి చెప్పితిని.
సావధానముగాను - సాధనతోడ
అవగాహనముచేయుఁ - డిదియె సౌఖ్యాళి.

ద్వి॥ పౌరాణికములందు - పరగ శాస్త్రములఁ
కేకీతి జడియక - నేనిట్లు తెలిపి
పరిపూర్ణభావంబు - బట్టబయలిడి
నరిమూడి మీముందు - దాటిచెప్పితిని.

ద్వి॥ ఆంధ్రుఁడనయ్యు నే - నాంధ్రశాస్త్రముల
సాంధ్రతగాఁ జీల్చి - చవిఁజూచి పల్కె
సత్యము మీముందు - సరిబాపినాను
నిత్యమౌ పరిపూర్ణ - నేర్పుగ నుడిక.

ఆత్మ ప్రబోధము.

సీ॥ నిండారు యంతట నిండియున్నదిగను
 రూపింతుమన్నను రూపులేదు.
కనుగొన మాయయు తప్పకలేమంత
 కల కీర్తిసుంచును కనగలేదు.
దనయుక నాత్మలో చిరముగా నిల్చియు
 న్నాది శాక్షరినంత దలపవలయు
పరమాత్మయను మాయ పరికించిచూచిన
 శోధశాక్షరినెమ్మి జేరి తలప.

గీ॥ నసుపు - మన్నవాని నిజము గందువేని
పటుల సంసారమంతయు సణగిపోవు
జయలునందువు పిప్పను వ్యాఘలబాసి
నట్టివారలు - యశకీపులనగవలయు.

సీ॥ వినుపేద యొకచోట నిద్రపోవుచునుండ
 నందునగాంచిన నంత వినుము
గనప కాశితీర్థంబు గోదావరంమున
 నరిగి వాసంబు నందుజేసి.
బాగీర నదిలోన బ్రహ్మ క్షేత్రంబున
 నాహూక నదియందు నరగ నరిపి
కావేరి నదిలోన గోగర్భమందున
 రామేశమందున రత్నగిరిన.

గీ॥ సేవ సీతాచలముచూచి సంతసింప
సకల తీర్థాల స్నానంబు సత్యమనుచు
దలచి కలగాంచి మేల్కాంచనటుపోవు
గల్లయయ్యెను తీర్థంబు కొల్లబోవు.

సీ॥ అనిశంబు భ్రాంతిచే యల్లాడగానేల
పరముగ వచలము పరగియుండి
తనుమించు మరిలేమ ద్వైతంబునెందున
నంతయు వాసుగ నలరియుండ
భ్రమతోడ నన్నియు బంధంబులై యొప్పు
భ్రాంతియు వదలిన బరము నది
భ్రాంతిలేనిదోష బరగుచునంతట
పరిపూర్ణమై యొప్పు పదిలముగను

గీ॥ నదియు నే భ్రాంతి లేకయు నంతయుండ
తలచి మదినిల్పి మనమున తప్పకుండ
నిమర వచ్చిన పరకును నీవు జెప్పవలెను
దలప వలయు నీమది తప్పకుండ.

సీ॥ ఇంతకన్న రహస్య మింకలేదు చెప్పను
నిత్య సత్యంబిది యిహమునందు

పర రహస్యంబును పరికించ బయలునై
ధాత్రియంతంతట దనరుచుండు
నటులది గానక నగుబాటుసేటుగ
రాళ్లకు చెట్లకు మ్రొక్కులిడగ
వింటార దైవము నందరిలోనుండ
తెలియక మీరేల దేబరించ.

గీ॥ యస్నితామగ నింతియు యలపపంత
దీని మించిన మార్గంబు లేదు తలప
పరలి నంతయు జెప్పితి సత్యముగను
పరము గనుటకు మరిలేదు పదిలముగను ॥



ద్వితీయా పుష్పము



యస్. వెంకటసుబ్బరాజు

గీ॥ భావకవనము నాలోన బయలుపడగ
అద్భుతత్వంబు చెప్పితి నవనిలోన
శక్తి ప్రాపున సద్భక్తి దనరుచున్న
నవల పరిపూర్ణ భావము నరయవల్పు.

అంకితము

ఆ॥ తల్లిగనన్నుఁ గాని - తండ్రియుఁ హితుఁడయ్యు
నిత్య సన్నిహితము - నిచ్చి ప్రోచు
ప్రేమ రూపమయుఁడు - శ్రీరామమూర్తికి
అంకితమొనర్తు - నచలభక్తిఁ.

ఆశీస్సు

సీ॥ అన్న కొమరులు నామీఁద - యున్న ప్రీతి
తలఁప రెండవ కావ్యము - నిలను వ్రాసి
వంశ ఖ్యాతిని నిల్పు మీ - పనియనుచు
సుబ్బరామయ్య సత్యంధ్యు - మరలి తెల్ప
పరగఁ జెప్పితి ద్వితీయ - భాగమిప్డు.

గీ॥ పరగ గద్దలరేవను పల్లెయందు
ముందు వారలు సత్కీర్తి నందగలిగి
చిన్నతండ్రి కొమరులు - ప్రీతితోడ
పుస్తకము నచ్చుకొనఁగోరి - పొల్పుమీర
మాటపదహారు రూప్యముల్ - నుడివినారు
సుబ్బరామయ్య చిన్నయ్య - సుజనవరులు.

గీ॥ ఆశ్రమముఁ గట్టదలఁచి నే - నడుగువేళ
పసిడి చేఁదోడు వాదోడు - ధనముతోడ
నిచ్చి సహాయమును జేయు - నిష్టపరుఁడు
పొల్లా అనంతరాయు కు - సమముఁ గలరె ?

సీ॥ శ్రీమించు నెల్లూరు - సీమను నెలకొన్న
కొంతరాచ పాళె - మెంతొ యొప్ప
నందున ముఖ్యులై - నమరిన వంశంబు
రామరాజునటి - రత్నమొకఁడు
పెంచలరాజను - ప్రియభక్తితోఁగూడి
వేంకట సుబ్బాంబ - వెలయుచుండ
నరయంగ రాగయ్య - నామీద భక్తిచే
పరగంగ నడిగిన - పదముదెల్ప.

గీ॥ వరయ వారికిఁదెల్పితి - నంత నిజము
వదలకుండఁగ మంత్రము - వైపుతెలిపి
తలఁప తత్వంబు తెలిపితి - తప్పకేను
దవర శిష్యులై యొప్పిరి - ధాత్రిలోన.

గీ॥ వేంకట సుబ్బరాజను - విబుధవరుఁడు
నరియు వల్లమ యనునట్టి - సత్యశీల
నన్ను మన్నన జేసియు - ననుదినంబు
సత్కరించిరి నను మది - సంతసింప.

గీ॥ చిన్నమరాజా షోడన - చెల్వమీర
కొండు రోటిల రాజను - గుణయశుండు
రామరాజాను కలడందు - రమణుఁడొకఁడు
ప్రేమయుతమైన శిష్యులై - స్వామికరుణ.

గీ॥ వేంకట సుబ్బారెడ్డి వా - వెలయుచుండు
వరయ యీనాది ఈశ్వరు - లమరియుండ
తారకముచేత వెలుగొందు - ధన్యవరులు
తలఁప శిష్యులై యొప్పిరి - ధాత్రిలోన
ఆయురారోగ్య భాగ్యము - లమరుగాత !

స్తుతి

గీ॥ తల్లి సుతుమీఁద ప్రేమయు - దలఁచియుండు
అట్టి ప్రేమయు నామీఁద - నరుగనిమ్మ
కవిత దొర్లించి పోషించు - కాంతవనుచు
దోసిలొగ్గితి మీదయ - దొరలనిండు.

గీ॥ చిరుత తనమాది వినుమమ్మ - సేవఁజేయ
సరగ ముప్పదిమూడేండ్ల - ప్రాయమునకు
ధరను ప్రేమదలిర్పఁగ - ధైర్యమిచ్చి
కలిగితి వినాదువాక్కున - కవనమాత !

అచల వంశ పరంపర

గీ॥ యాజ్ఞవల్క్యుఁడు జనకుఁడు - యటుకుకుంతు
సాందిపుఁడు, కృష్ణ, రుక్మిణి, - స్వామి శ్రీధ
రుండు, శివరామ దీక్షితు - లుండు, రామ
నందుఁడును, సదానందు - డుండుఁ, బిదప
శ్రీ రఘూత్తముఁ డాతని - శిష్యుఁడేను
నిటుల చలస్వరూపు లీ - యిలఁ బ్రసిద్ధి !

గ్రంథ ప్రారంభము

గీ॥ రామ శ్రీరామ యనుచును - రాత్రింబవ
ళ్ళంసలోఁదీప్తు మంత్రమ్ము - యమరెనేని
విఘ్నకాత్మక రామమం - త్రైక్యత మగును
జీవ బ్రహ్మైక్య ధ్యానమ్ము - చేరియుండు.

గీ॥ వరగ నసుస్థాన సూత్రము - ప్రబలెనేని
రాజయోగంబు నిర్గుణ - రామమదియు
జనన మరణముదాటఁగ - జగతియందు
దీని మించిన యోగంబు - లెవ్వలేదు.

గీ॥ ఆత్మసంధానమునుచేయు - మనుదినమ్ము
బ్రహ్మ తత్వముతెలియు ను - పాయమునను
జీవ, ఈశ్వరరూపము - చెలఁగియొకటె
ఆత్మ నీయందె లీనమై - యలరియుండు.

గీ॥ దెసవఁగల వారలను చేరి - తెంపుఁజేసి
వేద పరమార్థ మెఱుఁగుచు - విమలుఁడగుచు
జ్ఞానయుతుఁడౌచు పథమును - కాంచవలయు
జీవభ్రాంతియుఁ దెగిపోవు - చేరకుండ.

గీ॥ వరగ నంత విలక్ష్యమై - పరముయుండ
వెలసినమ్మహా తత్వము - వెట్కమీర
సహస్రారము నందున - నరవితోడ
చేరియున్నాడు నీలోన - చెదరకుండ.

గీ॥ బ్రహ్మతత్వము నేలోన - బరగెనేని
నదియు నీయందెయుండును - ననుదినంబు
అన్నిశక్తులు నీయందె - యణగియుండు
నీకు మించిన దెద్దియు - నిలనులేదు.

గీ॥ చూచినాపుడుఁ బల్కుచే - చూడలేదు,
చూపు నామక్రియలు నెందు - రూఢిలేవి
దానిఁ జూచినవారలు - ధరనులేరు
లేదు లేదయ్యా చూడను - లేనిదెందు,

గీ॥ దైవమొక్కండు కలఁడని - ధాత్రిలోన
నమ్మియున్నాను నేఁటికి - నాత్మయందు
పరగ సన్నిధియాధార - మమరెఁ బరము
భయము లేమిగ సత్కీర్తి - భంగపడును ?

గీ॥ భానుఁడీ యంధకారముఁ - బాపినట్టి
నీదు బ్రహ్మాండముఁ గనుఁగొన్న - లేదు మాయ
స్వప్నమనుగని మేల్కొన్న - స్వప్నమేది ?
తెలిసి చూడఁగాను కనుఁగొన్న - తనువులేదు.

గీ॥ హృత్కమలపదము యందున - నాత్మయున్న
దనరి త్రికాలబాధలియును - ఖండనొప్ప
నవల సచ్చిదానందము - నమరియుండు
కామ సంకల్పములు లేక - కదలకుండ.

గీ॥ వివిధ మతములు సహాయము - విడచిపెట్టి
కోపతాపంబు మదముల - గూలఁద్రోసి
సత్య సద్గుణ సంకల్ప - సముఁడవగుచు
బ్రహ్మ బిలవాసియైయుండ - వరము నదియె.

గీ॥ స్థిర సుచిత్తాన నిజమును - చేర్చవలయు
నంత గగనమ్మున మనమ్ము - నమరఁజేసి
నేమి లేవను దానిని - నెఱుఁగవలయు
నిర్గుణ ధ్యానమును దాని - నియమజూపి.

గీ॥ కర్మచేయుట తప్పని - కనలవలదు
ఆశపోనాడి చేసిన - నంటవెదియు
పరగ సంసారమందుండి - పరముఁ గనుము
అన్ని నీయందె యుండెఁబో - యాశలెల ?

గీ॥ లోననే పాపములు లేక - యుండవలయు
బయట పాపంబు కలిసీదు - ప్రజలయందు
సేమియంటదు పరమమె - నిహమునందు
కర్మచేయుచు నుందుము - కడకు నీవు.

గీ॥ పూర్ణ పరిపూర్ణ మనునది - పుట్టలేదు
పుట్టినాఁడని పల్కుట - బుద్ధిలేమి
పుడమిఁ దేవళ్లఁ దేవుడు - పుట్టలేదు
ఇది నిజమ ? కల్లగా - నెంచుమీవు.

గీ॥ ద్వైత మద్వైత రహితమై - పరముయుండ
వదియుఁగానక నెందఱో - నాశమైరి
దానిఁ దెలియంగవశమె యీ - ధరను నేడు
మూర్ఖులెప్పుడు కానరు - ముదముతోఁడ.

గీ॥ పరగ పరిపూర్ణ భావమే - పరమునయ్యె
నట్టిదెన్నఁడు పుట్టదీ - యవనియందు
మాయవాదుల కూతలీ - మాదిరియందు
పుట్టు గిట్టుకలెన్నఁడీ - భువినినున్న.

గీ॥ పుట్టినదికాదు పుడమిలోఁ - బుట్టఁబోదు
దరికి నెవ్వరు రారుగ - తలఁప దీని.
చావు పుట్టుక లేనిదే - జగతిమంత
చచ్చి పుట్టిన దేవుఁడం - చనఁగ తగునె ?

గీ॥ మనసు కలిగిన బుద్ధియు - మఱియు చింత
విడువకుండగ నున్నవి - వెతలఁబెట్టు,
నుంచు నవియన్ని దేహమ్ము - యుండుదనుక
చచ్చినప్పుడు నివియన్ని - సమసిపోవు,

గీ॥ వినుము యొక మాటఁజెప్పెద - విశదముగను
కామమృగము తాఁవెంటాడు - జ్ఞానమృగముఁ
దానిఁ దెలిసిన ధరయందు - ధన్యుఁడీవె
నందు నీ పాపమంతయు - నమరఁ దెలియు.

గీ॥ నరయ నింద్రియ మనసును - నష్టఁబోవు
మర్మమెఱిఁగిన నవియన్ని - మంచివగును
ధరను పులిఁగాంచి జింక తాఁ - బెదరినట్లు
కామమృగమది చచ్చును - నవలయంత.

గీ॥ విశ్వమట్టిదే ద్వైతంబుఁ - దలఁచినయెడ
సర్వకాలంబు మనమున - సత్యమెంత
సచ్చిదానంద మయుఁడవై - చనుచునుండ
నదియ పరమని తెలియుము - నరుఁడ నీవు.

గీ॥ కష్టముల కోర్వకున్నచో - కలదె సుఖము
సుఖము కష్టము రెండును - చూడలేవు
యిలలో నీవుండువఱకవి - నిలచియుండు
పూర్ణ తత్వంబుఁ గనుఁగొన్న - పోవు నవియు.

గీ॥ భ్రాంతి వీడిన బ్రహ్మంబు - పట్టబడును
నరయ తత్వంబుఁ గనుఁగొన్న - నంతెచాలు
పరగ సంసారమంతయుఁ - బదిలముగను
తరచి చేయంగనదియును - తరలకుండు.

క॥ చూచితిమనెడదు కొందఱు
జూచిన దేదియును లేదు - శూన్యముగాకన్
దాచినఁ దాగదు నెందున
యోచింపుము యెంత నిజమొ - యుచితజ్ఞుఁడవై.

క॥ ఉన్నది యంతయును వింటుగ
వన్నెగ పరమాత్మ బయలు - పదరక యుండన్
ఎన్నగను నెఱుఁగని వారికి
యున్నది యున్నట్లు తెలుప నొప్పదియుర్విన్.

క॥ [illegible] మెఱుకను
[illegible] - [illegible]వనంగన్
[illegible] తెలియఁగలేకను
[illegible] - కలికాలములోన్.

క॥ చేసెది లేకనెయుండగ
మన్నది విలయందు నడఁగి - యుండును బయలై
కన్నది విన్నది యున్నది
పన్నుగ పరమాత్మయందు - పదఁపడి యుండున్.

క॥ నేమను నీవను యనునది
తానను నదియును తొలంగ - తాతలతరమా
కానది అరుదుగ వచ్చును
జ్ఞానముతో వరసిచూడ - జను భువి మాయల్.

క॥ ప్రేమయు చూపుచునుండును
నే మఱచియు నుండనంత - నినుఁ దగులకొనున్
పామర పరపతి పొత్తును
నీమది విడనాడితేని - నీవే సుఖుఁడౌ!

క॥ వలపు నరమ్మని సైగలు
కలుషముఁ దాఁజేయుచుండి - గృహ కృత్యములన్
తల యొగ్గిచేయుచెనె యా
చెలికానితో మనసుఁదగులు - చెనఁటికి కీడౌ.

క॥ నమ్మకు చెదెదవు పరసతిఁ
సమ్మితివా వళ్లగుల్ల - ఘైవంతకునీ
సమ్మత మదిగాని కలిగిన
సొమ్మంతయునూడ్చు దాని - సోఁకకు నిఁకశోఁకా.

క॥ పొడుపగు మాటల వలపున
వడిగల చూపులతో మాట - వైఖరి మార్పుల
నడకల హొయలందముగను
కడకతొ సొమ్ములకు సిట్టి - గడుసరి బుద్ధుల్.

గీ॥ ఘోరము సాహసించియు - తెంపుతోడ
చూడ నీయందె యుండెను - చోద్యముల
మాయ వీడినవెంటనే - మెరిసి తెలియు
చూడ నగపడు కనకంబు - జ్యోతియవఁగ.

గీ॥ నీవు నేననునదిగాక - నిలచియుండు
నిండియున్నది రూపంపలేనిదదియు
కనిన నిజముగఁ జూచిన - కల్లకాదు
నేను నీవనునది వీడ - నిర్భయదియు.

గీ॥ సుతులు లేకున్న మరి వెరెగతులు లేవ
టనెడి పల్కులు నిక్కమా - బాధకాక
పరము గనుటకు నివియన్ని - పరగరావు
భీష్ముడటు స్వర్గమునుగాంచె - బ్రీతిగాదె :

గీ॥ ఏమిలేనిదె నిలయుండె - నిండియుండ
అవాఙ్మానస గోచరుఁ - డగుచువేరె
చెప్పఁబని దిక్కుఁదెలియక - చిక్కినాఁడ
నదియు గనలేక యెందరో - నాశమైరి.

గీ॥ ప్రకృతి ప్రపంచమ్ముతో సృష్టి - బయలుదేరి
నామరూపము లేనిదే - నంతయుండె
బ్రహ్మమొక్కఁడె నానాయె - బయలునిండి
ఆత్మగల్పించె నన్నిఁటి - నవనియందు.

గీ॥ పలుగ పదములఁ దెల్పఁగ - పతితుఁడైతి
నందుఁదెలిపెను నిజముగ - నచలబోధ
నరయ ద్వైతము నంతట - ద్వై వెలుంగ
బయలు ప్రత్యక్షద్వైతంబు - పరము నదియె.

గీ॥ దొంగలున్నారు జాగ్రత - దొంతిపోలె
చెప్పి తప్పెడివారలు - చెనటులుండ
అట్టివారల నెప్పుడు - ఆత్మలోన
నమ్మి చెడకుము వారల - ననిశమెందు.

గీ॥ అందఱు మనుజులేనను - నాత్మనంటి
నంటి గోముఖవ్యాఘ్రముల - నరయఁగంటి
లోభివారల నడుగుట - లాభమేమి
మాటనష్టమె లోభికి - ముక్తి సున్న.

గీ॥ విద్యతెలిసిన వినయంబు - వెలుఁగఁగాంచు
ప్రబలమైయొప్పు విద్యయె - బ్రహ్మవిద్య
తెలిసినవి యెల్ల కూటికే - ధరణిఁజూడ
బ్రహ్మవిద్యనుగాంచిన - బ్రతుకె బ్రతుకు.

కం॥ నేనను తానను తలంపుల
మానంగ వలయును మనంబు - మదమణచి మరిన్
తానను తలంపును వేసిన
తానెపో బ్రహ్మనగందగును - ధరయందు దగన్.

కం॥ తరమా పూర్ణమునందంగ
దరలంగామంతు నదియు - ధరలోవవెనన్
తరమా ముమ్మూర్తులకును
పరమాత్ముని బయలులోన పదంపడి కాంచన్.

సీ॥ సావిత్రిదేవియు - సత్యవంతుడును
నడవికి కట్టెల - కరగి యచట
స్మృతిదప్పి పడిపోవ - చూడనెవ్వరులేక
సావిత్రి భీతిమై - సరసమంత
సత్యవంతుని ప్రాణ - సముదాయమును గొంచ
యమధర్మరాజు - తానెమువచ్చి
పాశంబుఁ జేఁబట్టి - ప్రాణమ్ముఁ దీయంగ
సావిత్రిపంతము - చయ్యనడుగ

గీ॥ మగని బ్రతికించి ప్రాణంబు - మరియునిచ్చె
చచ్చి బ్రతుకుటయన్నది - సాధ్య వృత్తి
యముఁడు ప్రాణంగ నెవ్వరు - యద్దపడిరి?
వంతముచే బ్రతుకుటకల్గె - వార్తరిలను.

సీ॥ నమ్మి కష్టములెల్ల - నరకమున బ్రోవంగ
పండరినాథుండు - పయనమంది
త్రాటిచేఁ స్తంభాన - పాటిగాఁ బంధించ
వగమాన్పఁ దలఁచి యా - వానవుండు

తాను కట్టువడియు - దయించి సత్కృతను
పందరికంబెదు - పరమప్రీతి,
సత్కృత పంక్తిలోనఁ - జూపంగ తనభర్త
పరిపక్వలనయమ్ము - పరగఁజేసి

గీ॥ అన్నిటను శాస్త్ర రీతిగా - నెన్న మెలఁగి
పతిశుఁడిష్టిన రీతుల - మతిగొనంగ
దేప్పనదు పటలకు నెట్టి - భావమమరె ?
రాష్ట్రగామిని దేవతా - ప్రహృష్టలైరి !

సీ॥ వేదాంతసారముల్ - విరివిగా భువనిపై
బీజముల్ మొలకెత్త - చిలచినాఁడ
ఆత్మప్రబోధము - అవనిపైనందిచ్చి
యార్తుల వగముల - నాపునాఁడ
అలజడిరేపుంద - నవనిపై నరులకు
భవరోగములనెల్ల - బాపినాఁడ
మాయాంధకారులై - మనుజులందరునెగడ
మహిత విజ్ఞానము - మరపినాఁడ

గీ॥ క్షితిని ప్రజకెల్ల హితఁడనై - మెలఁగినాఁడ
మతములాలిట నమ్మత - మతిదలిర్ప
రచనఁజేసితి నీకీతి - ప్రవిమలమతి
దలఁచి యానందమందుదో - ధన్యులార !

గీ॥ ఆత్మలో నన్ని జీవులు - నణఁగియుండు
ఆత్మ పరమాత్మ బ్రహ్మమై - యమరియుండు
తెలిసి వర్తించువారలు - తేటగాను
మోక్షమార్గంబునందురు - ముదముతోఁడ.

సీ॥ జ్ఞాతి విభాగముల్ - ఘనముగా నెఱుఁగుట
భావనగా గల్గె - భారతంబు
తల్లి దండ్రి భార్య - తమ్ముల ధర్మంబు
రయమొప్ప దెల్పంగ - రామయణము.
భక్తి ప్రాధాన్యంబు - వరగంగ దెలుపుచు
పరమునుగనుటకా - భాగవతము ?
సకల పురాణముల్ - సమముగాఁ బ్రైదెను
ప్రాపంచికము నీతి - మనకు తెలుప

గీ॥ ఎన్ని నీతులు తెలిపిన - నేమిఫలము
నీతిఁదప్పని వారలీ - యిలను కలరె ?
ప్రజలకన్నను నీతికి - పరువు మేలు
కాన విద్రోహులకు నీతిఁ - గరపనేల ?

సీ॥ తలపడినొంటిగ - తల్లిపిల్లడునాడు
నేమిగానుంటివో - యెఱుఁగనయ్య
బిడ్డ తెలియక నేను - దిగులుతో నుండంగ
దలఁచగ నేబిడ్డ - దాఁగినావా
నొరులచే బాధల - నొందుచుండెడువేళ
తలపనెక్కడ నీవు - దాఁగినావా
మోహపాశంబుల - మునఁగుచుండెడువేళ
నేయూరనుంటివో - యెరుఁగనయ్య

గీ॥ కష్టములకోర్చి చూచితి - కంటినిండ
రూపునామంబు లేనిది - రూఢి తెలిసె
కంటికింపుగ చూడంగ - కలిగనేడు
బయలు నిరూపమవియును - పరిగ తెలియు.

సీ॥ బ్రహ్మ దైవంబని - పలుమారుఁదలఁచుట
పుట్టి గిట్టనవాని - బొల్చనేల ?

విష్ణుని యూపైని - వివరింపుమిగాని
పంచభూతములలో - బరగెనతఁడు
తిప్పుఁడు దేవుండను - చిందేంటో యిల
పుట్టికెనొప్పె తాఁ - బూనినాఁడు
ఇంద్రుఁడు దేవుఁడని - నిజముగా దలఁచిన
నాకఁడు మరణమే - యుండినాఁడు

గీ॥ వృథ పుట్టినవారలు - మృతిమికోన
దైవముగాను నిజముగా - తలఁచిచూడ
పుట్టి గిట్టిన దేవుండు మనఁగ తగదు
బాధ పుట్టువులేనిది - నీవు గనుము.

సీ॥ వైకుంఠ నగరమ్ము - వనధి త్రికూటమ్ము
కపిల బృందావనా - సాగ్రమందు
వసించు నయనమ్ము . దనరు పావకపురి
కుడికర్ణ యముఁబ్రోలు - కొమరు మిమ్మ
దనర నైఋతమదియు - దశరథాత్మజపురమ్ము
పడమటపట్నము కుడి - వైష్ణవుండు
ముక్కు త్రిశరకర్ణంబు - వాష్పుఘనపురి
వదన బావిచెంత - వాయుపురము

గీ॥ మనసు ముఖమ్ము యనఁగ - మందరాద్రి
గగనము పింగళీదలంప గైలసమ్ము
తలఁచకింతగ నుండును - లేనుపునందు
దనరు దేహాంబునందున - దలఁచిచూడ.

సీ॥ పదుపదార్థిన - వాలాభిమంవంద్రు
మాటయడిగిన మూగ - మనుజవంద్రు

నాకీషణులచేత - నగుబు మాట్లాడిన
వారు(వబందరు - జగమునందు
పలుపు పక్కదనము - వైష్ణవానుంచిన
నీటుకాంతనియంత్రు - విలనుచూడ
చవిపల్లవాల్పుచో - చక్రము(వంటుచు
గుద్దమాసినవాని - మద్దెయంత్రు

గీ॥ నిటుల కలిఫల్మ వ్యాతిగుంచి - నొగడుచుంత
కల్ల నిజమయ్యె నిజమెల్ల - కల్లయయ్యె
నబ్బిమానిన సంఘమ్ము - నవుకమతిని
నడుపలేదైరి యిది కలి - వైష్ణవమ్ము.

సీ॥ నిత్య సత్యము చాల - నెప్పుగ నాటింప
వాదె నత్యము(వని - వాగవగునె ?
[illegible] - [illegible]
[illegible] - [illegible]
[illegible]
[illegible] - [illegible]
[illegible] - [illegible]
[illegible] - [illegible].

గీ॥ నెప్పు[illegible] - [illegible]
[illegible] - [illegible]
[illegible] - [illegible]
[illegible] - [illegible].

సీ॥ శ్రీ [illegible] - [illegible]
[illegible]

చెప్పఁదవగనేమి - తెలియంగఁజెప్పెద
నందున తెలియుము - నంతనిజము
నాబ్రహ్మ విష్ణువు - నరయంగ రుద్రుండు
వరుణ దేవతలెల్ల - వరుసగాదు
సూర్య చంద్రాదులు - సూటిగా కారయ్య
వానర కిన్నర - వరులుగారు

గీ॥ ఇంచుకైన చెప్పఁబడదట - ఇంకేమియుండు
అది అంత్యములేకము - నంతరముండు
జన్మగల దైవమునెప్పు - జనులబుద్ధి
జనన మరణాలు లేనిది - జగతినంత.

సీ॥ ఇల నేమిచేసిన - నింపుతో వెదకిన
నరులకు దొరకిన - యదియులేదు.
నరులచే నిర్మించె - నరలోకమందున
రైలుబండ్లు, బస్సు, రాకెటులను
సర్వ నదీజలము - స్తంభీకృతమొనర్చి
జీవకోట్లకు దారి - చేర్చి చూపి
గుళ్ల గోపురములు - కుదురుగా నిర్మించి
నరులచే మ్రొక్కించ - నరయఁజేసి
పరిగంగపట్నాలు - పల్లెలు నిర్మించి
యందున నివసించు - నరులుగారె
కాళ్లతోఁ ద్రొక్కియు - కఠిన రాళ్లనుమల్చి
నక్క దేవుళ్లని మ్రొక్కినారు
సృష్టికిమూలంబు - మాత్రాలు కనిపెట్టి
నరులకానందమ్ము - నందఁజేసి

గీ॥ ఆకసమునందు విమాన - మాడఁజేసి
జలధిపై బండ్లనడపంగ - జగతియందు
నిటుల నెన్నియొ కృత్యముల్ - నేర్పుతోడ
చేయు నరులకు మించిన - స్థితి మరేది.

గీ॥ నేర్పుగాఁగాంచ నిలపైని - నేమిఫలము
నెచట దిరిగిన చూచిన - నేమిలేదు
యున్నదంతయు తనయందె - యెన్నబడగ
బయట జూచిన ఫలమేమి - పరగనీవు.

క॥ వినయముచూపి నటించును
వనరుగ నమ్మించి పెలఁగు - వైనముతోడన్
సమముగ మాటలఁజెప్పియు
కనగాఁ జేదబ్బునూడ్చు - కాంతలఁజేరన్.

క॥ పిలచిన బిగువును చూపును
కిలికించిత పకుంథలట్లు - కినఁబను నీతిన్
గలి గల లాడెడి పబ్బను
తిలకింపఁగ నీతివీడి - తెలపేదియనున్.

క॥ గజి బిజి మాటలనొలుకుచు
సుజనగతిన్ జూప, మనసు - శోధించిన యా
రజనీకాంతుఁడెయైనను
రజకునిచే వల్వరీతి - రహినేటువడున్.

క॥ పదఁపడిచూడక కాంతల
మదినిడి వినయమున పైట - మానుమప్రన్నా
ల దిగనిమైకముఁగప్పెడు
వదలుమ నీపావు వచ్చు - పలుకని గనుమీ.

క॥ స్నేహముఁగల దినములలో
సహమేలేకుండ మెలఁగు - సందిరిలోనఁ
స్నేహము విరసంబైనను
సహమని విడనాడదెందు - నాతికి యెందుఁ.

క॥ అంగము లింగము రెండును
సంగమమునఁ జెనఁగులాడ - సరసతతోడఁ
లింగమున మురికికారియు
సంగమ సద్భంబువొడుగ - నది పిండమగుఁ.

గీ॥ మోము మోమునఁజేర్చియు - ముద్దుపెట్టి
సొంపు వికసించు యౌవన - మతిశయింప
ప్రేమ సతితోడ రతికేళి - గోముఁజూప
నందు పుట్టినవారె యీ - యవనిజనులు.

సీ॥ భక్తుడవైయుండ - వరగ గడ్డములేదె
కాషాయవస్త్రముల్ - గట్టలేదె
గోచియు మొలత్రాడు - కూడ వీడగలేదె
జుట్టు మీసములున్న - మట్టుగలదె
సద్వ్రతతోపాటు - నరయ నీవుండిన
కూడును నీళ్లను - కుడుచుచుండ
నిక్క మాహారమ్ము - విన్నంటియుండఁగ
భక్తుడవీవని - బరగుటెట్లు

గీ॥ తెలిసి తెలియని వారిట్లు - కలిసియడుగ
భక్తి ముక్తిని రెండింటి - యుక్తమనవె
పరగ వేషాల ముక్తిని - బడయలేవు
భ్రాంతియనిచెప్పు: మతి నైని - పరమునకిక్క.

సీ॥ ఒంటిగా యడవుల - నొనరంగ తిరుగుచో
నొకఁడైన పిదిస్కు - నున్నవారె ?
వేళకన్నములేక - వేసారిపడియుండ
నోపికఁగలిగించి - నాపినారె ?
ధర చీకటినిచేరి - తారాడి నడుపంగ
వెలుతురిచ్చినవాడు - కలరెచూడ ?
పరమును కనుటకు - పదఁపడి తిరుగంగ
నొక్కఁడైన పరము - నొసఁగినారె ?

గీ॥ అన్నదమ్ముల వితనాడి - యరిగినపుడు
బంధువులనెల్ల వీడియు - బయలుదేరి
యొంటినై తిరుగవేర - నుండినపుడు
బయలుగాంచితి మనసార - భ్రాంతుబడిగి.

సీ॥ మాయవేషధారి - మరియు మాయపుగురు
డానమెప్పునటంచు - ధాలనడుగ
తప్పకయొసఁగెను - లిపయుకనాకీతి
కోరినమెదట - కోర్కెదీర్చి
కాయముతోవచ్చి - కరకతో నడుగగ
కాయమెట్లుపెంచ - గలిగె చెపుమ
గురుశాపబద్ధుఁడై - కుంభిని యొసఁగెను
శాపంబు వెరువక - చనియెవతఁడు,

గీ॥ నామహాపంబులేవిది - యడుగుబెట్లు
అంత తానుగనుండియు - యడుగుచేం
అడిగెహో, నీయద్రొక్కయ - న్యాయముగద
నేమిలేనిది బలివి తాఁ - వెట్లు ద్రొక్కె.

ద్వి॥ మదిఁ మాయవాదుల - మాటలేగాని
పశుపతి నిజమని పాటింపరాదు
అన్యాయమీమాట - యనవినిజాన
సన్యాసికెందుకు - చాలగాథలు.

సీ॥ మహిని భస్మాసురు - మరిపాటి తపసుచే
శివుడేగి వరమిచ్చి - సిద్ధపరచె
వర రహస్యముఁగన - వైష్ణవా శివునెత్తి
మీఁద తాచేయిపెట్టి - మెటుపవగని
గుమఢవడుగులలోన - కూడనే తరుమంగ
శివునితో పెంటాడి - చేయివేయ
దలంచ, కొండలనెక్కి - పడబడివెళ్ళంగ
చెమటలు పెనగ్రక్క - చేరితరిమె

గీ॥ మొదట వరమిచ్చినప్పుడేం - మూర్ఖుఁడయ్యె
అకట శివునకు మతిగున్న - యభిరుచేమొ
వరములిడునాడు భవితవ్య - వైవమెఱుఁగు
చిక్కిరాదము వరమీయ - బిలనబడ్డి.

సీ॥ పదపడి మానవుల్ - వరమునుగనుటకు
వేదసంగతులెల్ల - వెలితిపడియె
సురదైత్యులును గూడి - సోమపానముచేయ
పాలసముద్రమ్ము - పరగదరచ
నందున నమృతము - నయమొప్పబుట్టిన
పాల్పంపకమునకు - భ్రమలుచెంద
విష్ణుమహా విష్ణువు - నాడ రూపుధరించి
వంతలదీర్చియు - దైవమాన

గీ॥ బంతిలో రాహుకేతువుల్ - బరగియుండ
చక్రమునుపంపి వారల - చంపగానె
శిరములేతేరి గ్రహముల - చెలఁగిపట్టె
నన యబద్ధాలనమ్మంగ - ననువుపడునె ?

ద్వి॥ ఎల్లవేళల సత్యమే మారకుండ
నిలుపుము కీరితి - నిలయందు నీవు
నల్వురమంచియు - నంది నీవుండు
తలపులులేకుండ - తరలంగవలయు.

ద్వి॥ లచ్చి పిచ్చిని గొన్న - నరులందఱోకు
విచ్చలమమనది - నిజముగాలేక
లజ్జయు మానంబు - లడుగంటఁద్రోలి
ముజ్జగమున నరుల్ - మునిగిచచ్చిరిగ.

ద్వి॥ లచ్చి పిచ్చికి మందు - లమరియేయుండ
నెచ్చైనై తారకం - బే పారియుండ
మచ్చికతోఁ దాని - మరిగి సేవింప
పిచ్చివి తొలగించి - ప్రేమయొసంగు.

ద్వి॥ తనవారు యనువట్టి - తలఁపులు వీడి
వినయము ప్రీతియు - విడనాడిరవని.
మనసులో నొక్కటి - మాట మరొకటి
వనర లచ్చి పిచ్చి - వైపుండువారి.

ద్వి॥ ధనమిచ్చి చెప్పుతో - తగినంతవరకు
వనరంగ తలమీద - వాయించుకొంద్రు
గుట్టుగా నోటదెబ్బ - కొట్టెదవన్న
యెట్టెట్టులని వాద - మేర్పడునపుడె.

ద్వి॥ చేరి కొందఱుకేగి - తలబోడివేసి
అందముంగ చినవచ్చి - యాబు మంటపమున
పిప్పిప్పి తలబ్రాల్చి - ధంకాపిఢాన
చచ్చుజ్జు పనినట్లు - తలమిడివాలి.

ద్వి॥ మాటాడ చెప్పుతో - నోగి దాచినయు
కొందాని కోపము - కూడనేవచ్చు
యుదిమేమి యింతయో - యెరిగియుహింపు
పదపడి యాలోక - ప్రకంపిత్రంబు.

ద్వి॥ కుండికి దుర్మాయు - కోతి వడపింపు
నందటి కొడుకుంతు - నది మెట్లుగలిగె
సంపర్కమేలేక - జననమెట్లయ్యె ?
దాంపత్యమేలేక - ధర జన్మగలదె ?

ద్వి॥ తలదోకిచేయుట - తగునె నీకయ్య
తల సొంపు దోషైన - తనువుకుమేలు
నిలుపుము పీఠిని - నిజముగ కనుము
తలపులన్ని బ్రోలి - తడయకనుందు.

ద్వి॥ పగతునిచూచిన - పడకు కోపమ్ము
నగుమొగంబుతోడ - నటుమాటలాడు
పగువాట్లుపడెదవు - నణముకోపమ్ము
తగవానిబోధము - దరనెవ్వరితోను.

ద్వి॥ మదినిట్లు తెలియుంగ - మనుసు నందఱలో
పదిపంచిననకతో - పాటిగానుండు
నిజమింపసూత్ర మీ - యిలవేరులేదు
పదిమంది నీమీద - భ్రాంతిగల్గంగ.

సీ॥ తల్లిమారుగ నిన్ను - దలచియుంటిగదమ్మ
నెందుకు నాపైద - నెరసులమ్మ
పలుకుమాటలువిని - పదపడి దూషింప
పీకేటి సత్కీర్తి నిలచెనమ్మ
మహివిని నిందించి - మాటలాడిన సీత
నేమయ్యెనో నీవు - నెఱుఁగవమ్మ
నిత్య సత్య వ్రతు - నిందింపనేర్చిన
నిలను గాధేయుడే - మేలెనమ్మ

గీ॥ గాన సత్యము విడనాడ - బూనకమ్మ
కరుణలేకేమి మాట్లాడ - గంటివమ్మ
కష్టములకు భయపడ - గలదటమ్మ
కీర్తిఁబోనివ్వ యపకీర్తి - కేఁగవలదు.

గీ॥ మీకు వ్రాసుకర్తై సత్కీర్తి - మేలుపడఁగ
నిలచి ఖ్యాతికావ్యము - నీలికొలుపు
ఫాలనేత్రుడు శ్రీరాము - కరుణకలిగ
నాదుభాగ్యమ్ము నేమని - యనఁగవలయు.

గీ॥ నారదుని ప్రేరణముచేత - ననుపుతెంది
విష్ణుఁ డీశ్వర బ్రహ్మయుఁ - వేడ్కవెడలి
దేవియనసూయ చెంతకే - తేరి యామె
మానభంగముచేయంగ - మనసుగల్గి
అతిథి భిక్షపెట్టుమఁ - చనగ నామె.

గీ॥ విసుగుఁజెందక భోజన - మొసఁగఁజూడ
వల్వమొల విప్పినముగాని - వలనుపడద
నంగ, భక్తిమాటసుగాని - యంగమొలతో
భోజనముపెట్టె వారిని - పురిటిబిడ్డ
లనుగ మునుజేసి, యపిగని - వినయమతిని.

గీ॥ అచ్చి పార్వతి విద్దెల - హెచ్చుపడఁతి
భీతి యనసూయచెంతకు - ఓడియమొంది
చే పతిభిక్షఁగోరగా - చెంతనున్న
బిడ్డలనుతెచ్చి, కొనుడు మీ - ప్రియులటన్న
కించపడిఁబెట్టి భర్తల - కానరైరి.

తే॥ అంత యనసూయ తనపాతి - వ్రత్యమునను
వారి త్రిమూర్తులుగఁజేయ - పైనమెరిగి
సిగ్గుఁజెందిరి, వారిని - జేర్చి గుడుల
దేవులనిమ్రొక్క మనకెంత - తెలివి లేదు ;

తే॥ రుద్రువీర్యమ్ము వాయువు - భద్రపరచి
అంజనాదేవి చేదోయి - సమరఁజేయ
మ్రింగ జీర్ణాశయమునందు - వెలయునట్టి
వీర్యమెట్లుల గర్భమై - వెడలె శిశువు.

తే॥ వాయుపుత్రుఁడు రవిఁజేరి - వ్యాయరీతి
వ్యాకరణమును చెవియొగ్గి - వలసినట్లు
నేర్చెననివారు అగ్నికి - నేర్చనగునె ?
గోళమగుఁగాక తనకెట్లు - కుదిరెఁవిద్య.

తే॥ దృష్టద్యుమ్నుఁడు ద్రౌపది - తొలుత నగ్ని
గుండమున బుట్టెననివారు - కూళలకట ;
అగ్నిలో శిశువేరీతి - నవతరింత్రు
వెట్టిమాతలనమ్ముట - మేమకెమొ.

తే॥ శునకగర్భాన పుట్టిన - శౌనకులకు
దైవమహిమెట్టులలవడె - తరమె తెలియ
చెఱకుతీపెట్లు కనుఁగొను - చెప్పుఁదినెడి
కుక్కలకు మఱి, వారికె - గుణములబ్బె
విజయ జయులకు శాపాల - వేడ్కనిచ్చె
ననిరి కుక్కలువరమీయ - నఘముఁగలదె?

గీ॥ సచ్చిదానందపరమాత్మ - సముఖమొప్ప
నేలరాళ్లకు చెట్లకు - నీళ్లిమ్రొక్క
నరయమ్రొక్కంగ విచ్చుటే - ధరణిలేదు
అట్టిచర్యలుమాని నీ - వవనిఁమనుము.

గీ॥ జీవబ్రహ్మైక్యజ్ఞానముఁ - చేరితలఁప
నిర్వికారమునంతటి - నిండియుండ
నిరివిగానల్లకొని యంత - వెలసియుండ
సః సమతిఁదానిఁ గొనుసట్టి - జాడఁగనుము.

గీ॥ అట్టివానిని పోనాడి - యునవియుండు
లేనిపోనివికల్పించి - నెప్పులోన
గుళ్లగట్టించి మ్రొక్కంగ - వళ్లుచేసె
ప్రజలనట్టేటఁ ద్రోయంగఁ - బాలుపడకు.

గీ॥ విశ్వమంతయుఁదానుగ - వెలసియుండు
కొండపైనేమిపనిమీఁద - కూలఁబడియె?
అంతఁ దానగనున్నదీ - యవనినిండి
మాయవాదులమాటలు - మనసుచెడుచె.

గీ॥ సర్వఘాతములందున - సమముతాగ
హెచ్చు తగ్గులులేకుండ - వెలసి మెలసి

సర్వభూతాత్మకుండౌచు - సరసమతిని
జీవకోట్లను పోషింపఁ - జేసినాఁడు.

గీ॥ [illegible] - వెలయువాఁడు
[illegible] - మొప్పువాఁడు
[illegible] - పరగువాఁడు
[illegible] తానుగ - నెగడునతఁడు.

గీ॥ [illegible] - వెలఁగియుండ,
[illegible] - నెగడుచుండ,
[illegible] - నొప్పుచుండ,
కొండపైనేల తానుండు - గుణముచేత ?

గీ॥ సర్వ కర్మ విలక్షణమై - [illegible]చుండి,
సర్వ కర్మలనంటక - నియమమునుండి,
పీఠ ముందును వెనుకను - నిలిచియుండి,
అన్నిదిశలను తానుగ - నలరియుండు.

గీ॥ భారతీయుల ధర్మమే - దలఁచియుండు
[illegible] - సరణినెపుడు
బోధి తనబుద్ధి [illegible] - [illegible]మందు
[illegible] - పాపమట్లు.

గీ॥ [illegible] - వైనమెఱిఁగి
ఆత్మనాదముచేయక - నంటివెదలు.
[illegible] నమ్మిన - మూఢులకై
[illegible] - [illegible].

గీ॥ [illegible] - కూడఁదగులు
[illegible] విశ్వాసపాత్రులు - నమ్మియుంద్రు.

పరినినమ్మిన నిన్నది - పొంచిచంపు
పెద్దవారలచెంతకు - చేరబోకు.

గీ॥ అన్నిజీవులు మాయను - నంటియుండు
పుట్టినప్పుడె తోడొచ్చె - పుడమియందు.
తెలివితోడనుగాంచుము - తెంపుఁగలిగి
నంటకను నెప్పుడది నిన్ను - నంటియుండు.

గీ॥ తాను దినకను పిల్లలఁ - దలఁచిపెంచు
పెరిగి పెద్దలుకాగానె - మరచి తరుము.
మోహపాశంబు లన్నింట - ముంచియుండు
నిలను జీవులకిది వృత్తి - నేర్పదేమొ ?

గీ॥ నిత్యముండెడు దానిని - సత్యమెఱుఁగు
తార సంఖ్యాదులందున - తరచినీవు
నిజముఁ గనుఁగొనియుండుము - సుజనగతిని
వెఱ్ఱిపోకడలనుగణింప - వెతలె నీకు.

సీ॥ పరము కావలెనన్న - సంపదఁ బరిమార్చు
కోర్కెలు నెరవేరఁ - గుక్కఁజంపు.
ఘనసృగాలముబట్టి - గంగలోఁద్రోయుము
నటభావస్వేచ్ఛయు - నందునీకు.
బుసపాములరెంటి - భ్రూమధ్యవీథిలో
నాడించిజపమ్ము నటననీవు
పరగ కోఁతినిబట్టి - బంధించి నాడించు
కదలనీయకదానిఁ - గట్టియుంచు

గీ॥ పరగ నివియన్ని గెల్చిన - పరమునందు
సుఖము చేకూరు, దుఃఖపు - శుద్ధి తొలఁగు

నిహపరంబుల రెంటింట - నిందుఖ్యాతి
భావమున దీనిఁగనువాఁడె - భక్తవరుడు.

గీ॥ నీవు సంకల్పములుతీర - నేమిలేదు
పరములెల్లను నచలము - భావమమర
నీవు నిన్నుఁగన్నవానిని - నెఱిఁగితేని
నేమిచేసిన యంతట - నెగడుచుండు.

క॥ పులిఁజూచి నక్క వాతలు
మొఱవింతుగవేసుకొన్న - మొనఁగల పులిగా ?
కలపరపతగను మూర్ఖుఁడు
తలఁపగ గుణికాఁడు నతఁడు - ధరమీఁద తగణా.

గీ॥ నదినిదాటంగ సాధన - మమరవలయుఁ
సాధనములేక దాటుట - సాధ్యపడదు,
ముక్తినొందుటకై భక్తి - శక్తివలయు
యుక్తులచె పొందనేరరీ - యుక్తిఁజనులు.

గీ॥ నింకనే సంశయములేక - నిలమ మనుము
పరగ పూర్ణమునసుదాని - పదిలపరచి
ఆత్మలో దానిజాగునా - ననుపుపరచి
యహారహమ్మును మరువకు - అహముదొలఁగి.

గీ॥ వినుము నందుండు సత్యము. - వింటివేని
కల్లమాటలన్నిట - కడకుత్రోలి
దైవకృతముతోవచ్చిన - ధారతోడ
విజయుబల్కితినంతయు - వింటుమువిని.

గీ॥ జీవులన్నియు భూమిలో - వెలగిపుట్టి
పంచభూతాత్మకము దీవి - భావమెఱుఁగ

పుట్టి పెరిగినచోటనే - గిట్టుమరల
చావు పుట్టుకలీరీతి - జగమునందు.

సీ॥ గుండాలనదిలోన - కుదురుగస్నానమ్ము
జేసినపాపంబు - చేరఁరాదు,
స్నాన పాన జపంబు - సంధ్యా తపంబును
సంతోషమైయొప్పు - సంతసింప
వరపుణ్యక్షేత్రము - వైపుగానుండఁగ
యితరక్షేత్రములేల - మతిదలంప ?
నందు స్నానముచేయ - నమరును భక్తియు
పావనంబైనట్టి - పరముఁగనఁగ.

గీ॥ నిత్యభక్తికి నిలయమై - నెగడుచున్న
అట్టి గుండాలనదిస్నాన - మమరినమ్ము
జేయ మదినిర్మి మోక్షంబుఁ - జేరనమ్ము
పావనంబైన నదియున్న - పరమునిమ్ము.

గీ॥ కల్మిరము పేరుఁజెప్పినయుఁ - గంగయొకటి
స్నానజలమెందు నొక్కటీ - సరిగఁగనుము
జగతినిండిన పరమాత్మ - జాడనెఱుఁగు
మోక్షసాధనమిది నీదు - ముందుగతికి.

సీ॥ విత్తులోఁబుట్టుక - వివిధిగానుండంగ
సదిగానలేకయు - నరగినావు
అన్నిజీవులకును - నాధారమావిత్తు
సదిలేక పుట్టదీ - యవనియందు
మృగములబీజాన - మృగములుగాఁబుట్టె
పక్షులవిత్తున - పక్షిపుట్టె

మానవవిత్తున - మనుజులు పుట్టిరి
గోవులవిత్తున - గోవులయ్యె

గీ॥ అన్నిజీవులకిటు విత్త - లమరియుండ
శుక్లశోణితములు రెండు - జోడుకూడె
వేరె పరమాత్మలేడుగ - వెదకిచూడ
నిండి పరమాత్మయంతట - నిండియుండు.

గీ॥ మీను చరియించి జలధిని - కానలేదు
జలధినేరదు తనలోని - మీలయునికి
యటులె పరమాత్మ మనయందె - యమరియున్న
గాంచనేరరు మూర్ఖులే - కలిజగాన.

సీ॥ ఆశ్రమావరణ మం - దానంద మొలకించు
పుష్పగుచ్ఛములు సం - పూర్ణమొప్పఁ
వరుసలుదీరిన - వనరుహములతతి
చూడ మెచ్చుటగొల్పు - నీడనొసఁగి
అందున ఫలజాతు - లవిశమ్ము పాంథుల
క్షుద్బాధలకొకింత - సుఖముగూర్చు
ప్రాక్భాగమున కను - పండువు నొనగూర్చు
పాషాణజాలమ్ము - బరగుచుండు,

గీ॥ అట్టి యావరణాంతర్భాగ - మందునొక్క
యాశ్రమమునందు భక్తిన - ఖ్యాపినొచు
వేంకటసుబ్బయాఖ్యనే - వినయమతిని
అచలవిష్ఠను నివసించు - వనవతరము.

సీ॥ పాషాణములనుండి - వరగ బయలుగాంచ
రామేశ్వరపుబుగ్గ - రాఁదలంచె

పొసగ బుగ్గక్రింద - పొలుపారుచున్నట్టి
కొలను యొక్కటిచెంత - కూడియుండు
నందుండు తీర్థము - నతి రుచ్యమైయొప్పు
పావమ్ముచేసిన - పాపమెడలు
తజ్జలాంతర్గతి - తనరు పూర్వమునుండి
రీతినివిడక హ - రించిధరణి

గీ॥ సకలతీర్థాలు దీనికి - సమమురావు
నిత్యజీవనముతో నవి - నెగడుచుండు
చూడ రమ్యముగానుండు - సొంపుతోడ
దానిమించిన తీర్థమీ - ధరణిలేదు.

సీ॥ బాహాటముగనేను - పలుపాట్లచదివితి
చింతామణికి వ్యాల - సేవనిడితి
చరక సంహితమున - శారీరభాగమ్ము
ఔషధీయమ్మును - నమువుగొంటి
ధన్వంత్రినిఘంటు - తనివారచదివితి
శార్ఙ్గధర మిపుల - సాధనగొని
మాధవని దానమంతయు నరసితి
శుశ్రుతమునొకింత - చూచినాను

గీ॥ పరగ నీరీతిశాస్త్రాల - భావమరసి
నాడి నిధానమంతయు - నరయపిదప
వంటమందులవండెదు - వైపుఁదెలిసి
లోపములఁదీర్చుకొనఁగోరి - ప్రాప్తమతిని.

గీ॥ శాస్త్రముల భావమీరీతి - సాగిపోవ
" వైద్యశాస్త్ర "న్న బిరుదు సం - భవమునొంది

బీదలకు వైద్యసాధన - మోదమలర
చేసి మన్ననలనుగొంటి - చేయుచుంటిఁ.

గీ॥ తత్త్వశాస్త్రముఁ దెలియంగ - తరలినాను
వైద్య శాస్త్రము చదివితి - వైనముగను
పరగ రెండును నాకును - పరిచయమ్ము
కలుగ సిరిరెండు విద్యలు - నరయుచుంటి.

గీ॥ ప్రజలసేవతో సిరిని - పడగయుంటి
పేద సాధులకున్నను - ప్రీతినారఁ
దయను పరచితి నాలోని - దాతృతంత
అనుభవించుచు యానంద - మనుచు మీకు.

గీ॥ ధీరతవహించి పరీక్ష - తేరినాను
ప్రజల కారోగ్యమునుగూర్ప - పాటుపడితి
వారిచే మెప్పులనుగాంచి - ధారిశక్తి
సేవజేయుచు నున్నాను - శివవిధాన.

సీ॥ శాస్త్రంబులన్నియు - చవిజూచి చదివితి
నందున సత్యంబు - నందలేదు
రామాయణమ్మును - రంజిల్లఁజదివితి
అందుననే దేవి - యనువుపడదు
మాఘపురాణమ్ము - మార్కండేయమ్మును
బ్రంహాండ పురాణ - మరపినాను
గరుడ పురాణంబు - గంధమాధమ్మును
సత్యపురాణమ్ము - చదివినాడ

గీ॥ నందు నేమియుఁగానంగ - నరయఁలేదు
పౌండరీకమందు నేవియుఁ - బయలుపడదు

నెంతచదివిన సత్యంబు - సుంతలేదు
ఆత్మ తత్వంబుఁదెలిసిన - నన్నియుండు. 124

ఉ॥ నోపికతోడనే పరము - నొందఁగ కంటిని, సేవఁజేసియుఞ్
మాపును రేపుఁ బాదలఁప మాటలుమాని యనిష్టనుండినఞ్
దాపుగ నంతయుఞ్ బరఁగు - దైక్యము వీకకు మున్నుదంతయుఞ్
చూపుము నోపికఞ్ గలిగి - శుద్ధవినిర్మల తారకాకృతిఞ్.

-: ఫ లి త ము :-

గీ॥ బయలు బ్రహ్మమనిచెప్ప - వలనుపడదు
అయ్యాద వాఙ్మన సగోచ - రమ్ము నగుట
ద్వాదశాక్షరిఁ దింకింప - దారినొసఁగు
వేరెలేదొండు చింతతో - వెదకుచున్నఁ. 126

గీ॥ స్వాప్న సుషుప్తి కేయెడ - వదుపలేదు
కనినచంచయుఁ గనలేము - కలనువాని
రూపు నామక్రియాఖ్యాన, - మీప్రపమని
పంచదశాక్షరీమాత - బయలుపడును. 127

గీ॥ మూలములేని తనువుతో - ముక్తిలేమ
కార్యకారణ తనువుల - గనినపుట్టి
ఎఱుకయునులేదు శోకషా - కలిగినము
నేమిలేదను భావమే - నిలచు కడకు. 128



శు భం భూ యా త్

మ ం గ ళ మ్.

స్వరాజ్ ప్రెస్ - నెల్లూరు.

ప్రధమ పుష్పము

పేజి :	పం_క్తి :	తప్పు :	ఒప్పు :
4	1	యప్పరిణా	యప్పరిణా
,,	8	నద్ది	నది
5	2	సర్వోత్మద	సర్వోత్త్మద
,,	9	సూరుపు	సూరపు
,,	11	పుత్మల	పుత్రుల
,,	13	పాప	పాక్
6	3	పొమె	పోమె
7	14	గాకాని	గైకొని
8	14	బ్రాంటి	భ్రాంతి
12	10	మాదము	మాయము
12	15	వశెమె	వశమై
13	1	కష్టమై	కష్టమై
,,	14	చికటట్టి	చిగుఱట్టి
14	20	కడ్షదెట్లగును	కష్టదెట్లగును
15	17	కష్టమే	కష్టమె
18	17	నందు	నుండు
28	4	తిలచ	తలచ
28	5	బోగించె	భోగించె
,,	20	పదిసూతు	పదిసూత్లు
32	17	యార్భ్యముంకు	యార్యాటముంలకు
,,	19	కదుటదు	కదుటిమి
35	18	నేరెందు	వేరెందు

పేజి :	పంక్తి :	తప్పు :	ఒప్పు :
37	12	పాడుదు	పాడదు
,,	21	సుషప్తిల	సుషప్తిల
41	1	చాత్రి	దాత్రి
,,	19	కోపింపకిబోకు	కోపింపబోకు
44	4	మతికర్లసేని	మతికగ్లసేని
,,	12	మొప్పుసు	మొప్పును
48	21	కట్టని	కజ్జను
,,	,,	బ్రకించె	బ్రతికించె
49	3	యారయ	యారయ
50	8	శోడశా	షోడశా
51	1	సీతాపలము	సీతాచలము

ద్వితీయా పుష్పము

1	4	ఓ్య	యో
,,	15	అనంతరాయు	అనంతరాజు
4	1	రాత్రింబవ	రాత్రింబవలు
,,	4	బ్రంహైక్య	బ్రంహ్మైక్య
,,	5	నముస్తాన	నముస్థాన
,,	18	వేట్క	వేడ్క
,,	21	సేలోన	నీలోన
5	20	బ్రాహ	బ్రాహ్మ
6	4	[illegible]	వేల
7	23	సంసార	సంసార



సూరపురాజు వేంకటసుబ్బరాజు

అగస్త్యాశ్రమము

అనంతరాజుపేట, ఆర్. యం. యస్. పోష్టు

రాజంపేట తాలూకా

కడపజిల్లా



స్వరాజ్ ప్రెస్, మసీదారుపేట, నెల్లూరు.